# భారత శక్తి®
తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:49 హైదరాబాద్, ఆదివారం, 3 ఆగస్టు 2025 పేజీలు: 12 వెల: 1.00


## కార్పొరేట్ స్థాయిలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్: తెలంగాణలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాలు నిర్మించనున్నట్టు చెప్పారు. త్వరలో గచ్చిబౌలిలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ.. ప్రజలకు మరింత సమర్థంగా సేవలందించేందుకే మరో అడుగు ముందుకు వేస్తున్నట్లు వెల్లడించారు.

## నేటి భారతం...

రాజకీయాలకు, రాజకీయ నాయకులకు
విశిష్టమైన అధికారాలను, అద్వితీయమైన
కొన్ని ప్రత్యేకతలను కల్పించింది భారత రాజ్యాంగం..
ప్రజలను ఉద్ధరించడానికి, మంచి సొసైటీని
రూపకల్పన చేయడానికి వీటిని ఉపయోగించాలి..
కానీ దురదృష్టం ఏమిటంటే ఈ ప్రత్యేక అధికారాలను,
కుహనా రాజకీయ నాయకులు స్వలాభం కోసం..
స్వార్థ చింతన కోసం.. అక్రమ సంపాదన కోసం..
అధికారం కోసం ఉపయోగిస్తున్నారు..
ఇది కాదు కదా మహనీయులు కోరుకున్నది..
ఇది కాదు కదా అమాయకమైన ప్రజలు ఆశిస్తున్నది..
ఇది కాదు కదా భరతమాత కలలు కన్నది..
కుహనా రాజకీయాన్ని కూకటి వేళ్ళతో సహా కూల్చివేసి..
అవినీతి రాజకీయ రక్కసులను అంతం చేసి..
స్వేచ్ఛా వాయువులు వీచే సమాజాన్ని స్థాపించేది ఎవరు..
దీనికోసం ప్రజలే చైతన్యవంతులు కావాలి..
స్వల్ప ప్రయోజనాలకోసం లొంగిపోవడం మానుకోవాలి..
కులం, మతం అంటూ జరిగే మారణహోమానికి బలి కాకూడదు..
జనం తలుచుకుంటే ఏదైనా సాధ్యం అవుతుంది..
ఒక్కసారి ఆలోచించండి..

**- బోయినపల్లి రమణా రావు..**
**సీనియర్ జర్నలిస్ట్..**



# కల్తీతో కృంగిపోతున్న సమ సమాజం..

## ( ఆహార ఉత్పత్తుల కల్తీతో ప్రమాదంలో పడుతున్న సామాన్యుల ప్రాణాలు.. )

- స్వలాభాల కోసం కల్తీ ఉత్పత్తుల సరఫరా..
- కల్తీ నివారణకు చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేదు..
- అసలు రాజకీయమే కల్తీ అయిపోయింది..
- కల్తీ ప్రభుత్వాలు రాజ్యమేలుతున్నాయి..
- అవినీతితో ప్రభుత్వ ఉద్యోగులు కల్తీ అయి-పోతున్నారు..
- అక్రమార్జన కోసం వ్యాపారస్తులు కల్తీ బాట పడుతున్నారు..
- చివరికి తాగే నీరు, పీల్చే గాలిని కూడా కల్తీ చేస్తున్నారు..
- స్వచ్ఛమైన ఆక్సిజన్ కూడా కల్తీగా మారిపోతోంది..
- రోగాలు తగ్గించే ఔషధాల్లో కల్తీ..
- వాహనాలకు జీవం పోసే పెట్రోల్ ఉత్పత్తుల్లో కల్తీ..
- ఎక్కడ చూసినా కల్తీ, కల్తీ, కల్తీ..
- ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ పరిశోధనలో వెల్లడైన భయంకర వాస్తవాలు..



12లో

మనిషి జీవనోపాధికి ఆహారం చాలా అవసరం. కానీ దురదృష్టం ఏమిటంటే మనమందరం ఆహారం తప్పని సరిగా తీసుకుంటాం.. దీనితో వివిధ జీవక్రియ కార్యకలాపాలకు శక్తిని పొందుతాము. అన్ని జీవులకు కూడా పెరుగుదల, పని, మరమ్మత్తు, జీవిత ప్రక్రియలను సక్రమంగా నిర్వహించడానికి ఆహారం ఎంతో అవసరం అవుతుంది.. కానీ కొందరు దూర్తులు ఆ ఆహారాన్ని విషతుల్యం చేస్తున్నారు.. కల్తీ చేసి సరఫరా చేస్తున్నారు.. దీంతో సామాన్యుల జీవితాలు రోగాల బారిన పడుతూ మరణశయ్యను చేరుతున్నాయి..



## ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు చేయొద్దు: డిప్యూటీ సీఎం భట్టి

కొల్లాపూర్:ఆగస్టు 2 గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్ర సమితి ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు."కృష్ణా నదిపై భారత రాష్ట్ర సమితి ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడదు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితి. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగింది. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకోవచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరపున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నాం." అని అన్నారు.



12లో

## వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు 150 సీట్లు దాటకుండా చూస్తాం: సీఎం

# ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు



12లో




## అరుణ్ జైట్లీపై రాహుల్ వ్యాఖ్యలు.. కస్సుమన్న రోహన్ జైట్లీ

న్యూఢిల్లీ: :ఆగస్టు 2కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి, బీజేపీ దివంగత నేత అరుణ్ జైట్లీ తనయుడు రోహన్ జైట్లీకి మధ్య వాగ్యుద్ధం నెలకొంది. తొలుత అరుణ్ జైట్లీపై రాహుల్ వ్యాఖ్యలు చేయగా, రాహుల్ మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని రోహన్ సమధానమిచ్చారు. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ సైతం తప్పుపట్టింది.

లీగల్ కాంక్లేవ్ 2025లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిరసలు చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అరుణ్ జైట్లీ తనను బెదిరించినట్టు రాహుల్ తెలిపారు. 'వ్యవసాయ చట్టాల గురించి నేను పోరాడుతున్నప్పుడు జరిగిన విషయం ఒకటి నాకు గుర్తుంది. మీ-రు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవసాయ చట్టాలపై పోరాడితే మీపై మేము చర్యలు తీసుకుంటాం అని అరుణ్ జైట్లీ నన్ను బెదిరించారు. అందుకు నేను.. మీరు ఎవరితో మాట్లాడుతున్నారో మీకు తెలియదని అనుకోవడం లేదని సమధానమిచ్చాను' అని రాహుల్ తెలిపారు.

రాహుల్ వాఖ్యలను రోహన్ జైట్లీ వెంటనే ఖండించారు. తన తండ్రి మరణం, వ్యవసాయ చట్టాల వివాదానికి సంబంధించిన టైమ్‌లైన్‌ను ఆయన ప్రస్తావించారు. విపక్షాలను బెదిరించడం తన తండ్రికి అలవాటు లేదని, బహిరంగ చర్చలకే ఆయన ఎల్లపుడూ ప్రాధాన్యమిచ్చేవారని అన్నారు. 'మా తండ్రి దివంగత అరుణ్ జైట్లీ వ్యవసాయ చట్టాలపై నన్ను బెదిరించారని రాహుల్ చెబుతున్నారు. మా తండ్రి 2019లో కన్నుమూశారు. వ్యవసాయ చట్టాలు 2020లో ప్రవేశపెట్టారు. అంతకంటే కీలక విషయం ఏమిటంటే మా తండ్రి దృఢమైన ప్రజాస్వామ్యవాది. ఏకాభిప్రాయసాధనకే ఆయన కృషి చేసేవారు. రాజకీయాల్లో అడపాదడపా సంక్లిష్ట

12లో

భారత శక్తి®

# బయటపడుతున్న అమెరికా అసలు రూపం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోకతప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు. ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్? ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్?. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయబోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్?తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్?లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్?తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్?తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్?కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్?ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది. ప్రస్తుతం పాక్?కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్?లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. యూఎస్- పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్?లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్?ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శ మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్- పాక్ ట్రేడ్ డీల్?కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్?తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం ఆ దేశ ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రాంతీయ, భౌగోళిక రాజకీయాల్లో అనేక లక్ష్యాలను చేధించే వ్యూహం అని చెబుతున్నారు. యూఎస్- పాకిస్థాన్ కలిసి పాక్ లోని విస్తారమైన చమురు నిల్వలను బయటకు తీస్తాయని ట్రంప్ ప్రకటించారు. పాక్?తో వాణిజ్యం ద్వారా ఆ దేశ చమురును కొల్లగొట్టేందుకు ఆయన ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. చమురును వెలికితీసే ప్రాజెక్ట్ అమెరికన్ కంపెనీని అప్పగించనున్నారు. పాకిస్థాన్ పరిమిత సాంకేతిక, ఆర్థిక సామర్థ్యం కారణంగా చమురును వెలికితీయలేకపోతోంది. అటువంటి పరిస్థితిలో పాక్?కు సహాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. ప్రస్తుతం పాక్ 85 చమురు, 29 శాతం గ్యాస్?ను తమ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటోంది. అందుకే అమెరికా సాయంలో తమ దేశంలోని చమురు నిల్వలను వెలికితీయాలని యోచిస్తోంది. పాకిస్థాన్?లోని విస్తారమైన వనరులను (6-8 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైనవిగా అమెరికా అంచనా వేసింది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అమెరికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఉక్రెయిన్?లోని ఖనిజాలను ఆక్రమించిన తర్వాత, అమెరికా తర్వాత పాకిస్థాన్ అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా మొదటి నుంచి ప్రపంచ ఖనిజ, ఇంధన వనరులపై నియంత్రణను కోరుకుంటున్న విషయం తెలిసిందే. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) కింద పాక్?లో డ్రాగన్ 65 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టింది. గ్వాదర్?లోని చమురు శుద్ధి కర్మాగారాలు, గ్యాస్ పైప్ లైన్లలోనూ చైనా ఇన్వెస్ట్ చేసింది. దీంతో పాకిస్థాన్ చైనాకు వ్యూహాత్మక భాగస్వామిగా మారింది.

# లిక్కర్ లింక్స్

## విజయవాడ టూ దుబాయ్..,వయా ముంబై

విజయవాడ, ఆగస్టు 2,

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ను దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం దుబాయ్, ముంబైలకూ వెళ్లినట్లుగా తెలుస్తోంది. దుబాయ్ లో లిక్కర్ స్కామ్ నిందితులు షెల్టర్ తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ చేసినట్లుగా గుర్తించారు. వాటి ఆధారాలతో పాటు అక్కడ నిందితులు ఏం చేస్తున్నారో పూర్తి సమాచారం తెలుసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో షెల్ కంపెనీల ద్వారా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా గుర్తించారు. ఆ షెల్ కంపెనీల ఆచూకీ, డైరక్టర్ల వివరాలు.. వాటి గురించి పూర్తి సమాచారం సేకరించేందుకు ఓ టీం ముంబై వెళ్లింది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో మొత్తం నగదు చెలామణి గుట్టును సిట్ టీములు బయటకు లాగుతున్నాయి. మరో వైపు దర్యాప్తు కీలక దశకు చేరుకోవడంతో.. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు..సిట్ దర్యాప్తు బృందం పురోగతిని వివరించింది. తాజాగా బయటపడిన ఆధారాలు.. ఇంకా సోదాలు చేయాల్సిన ప్రాంతాలతో పాటు..మరో పది రోజుల్లో దాఖలు చేయాల్సిన అదనపు చార్జిషీటు గురించి కూడా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరో నలుగురు పాత్ర బయటపడిందని.. వారిపై పక్కా ఆధారాలు ఉన్నాయని వారిని ఈ స్కామ్‌లో బలంగా చూపిస్తూ అదనపు చార్జిషీటు దాఖలుచేయాల్సిన అంశంపై చర్చించారు. ఈ అంశంలో ఎలాంటి చిన్న ఆధారాన్ని వదిలి పెట్టకుండా దర్యాప్తు చేయాలని.. సూత్రధారుల్ని కూడా అరెస్టు చేయాలని భావిస్తున్నారు. మరో పది రోజుల్లో దాఖలు చేయబోతున్న అదనపు చార్జిషీట్ లో ఉండబోయే నలుగురు కీలక వ్యక్తులు ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేరు ఎక్కువగా ప్రచారంలోకి వస్తోంది. కారణం ఏదైనా లిక్కర్ స్కామ్ పై ఆయన ఎక్కువగా మాట్లాడటం లేదు. చాలా మంది వైసీపీ నేతలు జైలుకెళ్తున్నారు. వారిని జగన్ వెళ్లి పరామర్శిస్తున్నారు కానీ లిక్కర్ కేసులో అరెస్టు అయిన వారిని మాత్రం పరామర్శించేందుకు వెళ్లడం లేదు. తనకు అత్యంత సన్నిహితులు అయిన మిథున్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి లాంటి వాళ్లు అరెస్టు అయినా వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లకపోవడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ లిక్కర్ కేసులో తన పేరు కూడా వినిపిస్తాండటం వల్లనే జగన్ వెళ్లడం లేదని చెబుతున్నారు. జగన్ అరెస్టు ప్రచారం కారమంగా ఇప్పటికే తన లీగల్ టీమ్ ను అప్రమత్తం చేసినట్లుగా తెలుస్తోంది. చార్జిషీటులో ఇప్పటికే తనపేరు ప్రస్తావించారు. కానీ ఇంకా నిందితుడిగా చేర్చలేదు. ఇలా నిందితుడిగా చేర్చిన వెంటనే ముందస్తు బెయిల్ పిటిషన్లు.. క్వాష్ పిటిషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చెబుతున్నారు. జగన్ ను నిందితుడిగా చేర్చినా అరెస్టు చేసే అవకాశాలు ఉండవు. ఇతర నిందితులకు.. అన్ని రకాల న్యాయపరమైన అవకాశాలు కల్పించినట్లే జగన్ కూడా సుప్రీంకోర్టు వరకూ వెళ్లే అవకాశాలు కల్పించిన తర్వాతనే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తంగా వచ్చే పది రోజుల్లో.. లిక్కర్ స్కామ్‌లో సంచలన పరిణామాలు ఉండబోతున్నాయని ఏపీలో గట్టిగా ప్రచారం జరుగుతోంది.

కసిరెడ్డి కంటతడి

పీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి కోర్టులో సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఫాం హౌస్ లో దొరికిన నగదుకు తనకు సంబంధం లేదని, కావాలని తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వెంటనే న్యాయస్థానం ఆ దొరికిన కరెన్సీ నోట్ల నెంబర్లను నోట్ చేయాలని కూడా రాజ్ కేసిరెడ్డి చెప్పారు. విజయవాడ న్యాయమూర్తి ఎదుట రాజ్ కేసిరెడ్డి కంటతడి పెట్టుకన్నారు. తనది కాని డబ్బును తనదేనంటూ సిట్ అధికారులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు సంబంధం లేకపోయినా తనకు అంటగట్టే ప్రయత్నం చేస్తూ తనకు బెయిల్ రాకుండా చేసేందుకు సిట్ అధికారులు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఈ రకమైన ఆరోపణలకు దిగుతున్నారని కూడా రాజ్ కేసిరెడ్డి న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. దీంతో న్యాయమూర్తి వెంటనే ఆ నోట్లకు సంబంధించి వీడియోలు, ఫొటోలు తీయాలని సిట్ అధికారులను ఆదేశించారు.

# ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలు

ఏలూరు, ఆగస్టు 2,

పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పాత నేరస్థులను పట్టుకునేందుకు ఏలూరు జిల్లా పోలీసులు ఒక కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. నేరస్థులను గుర్తించేందుకు నగరంలో పలు ప్రాంతాల్లో ఫేస్‌రికగ్నిషన్ ఫీచర్ కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరా కంటపడిన పాత నేరస్థులు ఇట్టే పోలీసులకు దొరికి పోతున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన కెమెరాలకు పాత నేరస్థుల ఫోటోలతో పాటు డేటాను యాడ్ చేసి ఉండడంతో.. నిందితులు ఆ కెమెరా ముందుకు వచ్చినప్పుడు పేస్‌రికగ్నిస్ ద్వారా వాళ్లను గుర్తుపట్టి ఆ కెమెరాలు వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు సమాచారం అందిస్తుంది. దీంతో, పోలీసులు అప్రమత్తమై ఆ ప్రదేశానికి వెళ్లి పాత నేరస్థులను అదుపులోకి తీసుకుంటున్నారు. ఇలానే 24 కేసుల్లో నిందితుడిగా ఉన్న కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్ అనే పాత నేరస్థుడు పోలీసులకు పట్టుబడ్డాడు. కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్‌కుమార్‌పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఇంటి దొంగతనాలు, ఇతర దొంగతనాలు కలిసి మొత్తం 24 పైగా కేసులు ఉన్నాయి. అయితే జిల్లాలో తనపై కేసులు పెరిగిపోవడంతో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు లక్ష్మన్ ఏలూరు జిల్లాకు షిఫ్ట్ అయ్యాడు. గత కొన్ని రోజులుగా అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో లక్ష్మణ్ ఒక రోజు పని నిమిత్తం ఏలూరు రైల్వే స్టేషన్‌కు పరిసరాల్లోకి వెళ్లాడు. అక్కడ ఉన్న కెమెరాలు లక్ష్మణ్‌ను గుర్తించి వెంటనే ఏలూరు కమాండ్ కంట్రోల్‌రూంకు సమాచారం అందించాయి. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి ఒక కానిస్టేబుల్‌ను పంపించారు. అయితే లక్ష్మణ్ అక్కడ కనిపించలేదు.. దీంతో తమ దగ్గర ఉన్న ఫోన్ నెంబర్‌తో లక్ష్మణ్‌కు ఫోన్ చేసి అడగ్గా అతను మొదట పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా.. తర్వాత ఏలూరు ఉన్నట్టు తెలిపాడు. దీంతో ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మైనింగ్ కు బ్రేక్...

నెల్లూరు, ఆగస్టు 2,

నెల్లూరు తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రాజకీయమేనని అంటున్నారు. ఇకపై తాను మైనింగ్ నుంచి పూర్తిగా తప్పుకుంటున్నానని వేమిరెడ్డి ప్రకటించారు. క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణ ఆలోచన విరమించుకుంటున్నానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. తనకు మైనింగ్ చేసే ఉద్దేశ్యమే లేదన్నారు. అలాగే క్వార్జ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలన్న ఆలోచనను కూడా విరమించుకుంటున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో బలమైన నేతగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆవిర్భవించారు. 2019 ఎన్నికలకు ముందే జగన్ పార్టీలో ఆయన చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తర్వాత 2019 నుంచి 2024 వరకూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీలో కీలకంగానే వ్యవహరించారు. రైతన్నలకు ఒకే రోజు తీపికబురు సేవా కార్యక్రమాలతో... వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవా కార్యక్రమాలతో నెల్లూరు జిల్లా ప్రజలకు అందరికీ సుపరిచితులు. ఆయన నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తాను ఎంపీ కాకముందు నుంచే తాగునీటి పథకాలను ప్రారంభించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించేవారు. వీపీఆర్ ఫౌండేషన్ పేరుతో ఆయన సేవా కార్యక్రమాలను నిర్వహించుతూ వచ్చారు. కానీ 2019కి ముందు ఆయనకు రాజకీయాల్లోకి రావాలని గుబులు రేగి వైసీపీలో చేరి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే 2019 నుంచి 2024 వరకూ నెల్లూరు జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పొసిగేది కాదు. దీంతో గ్యాప్ పెరిగింది. దీంతో పాటు తాను కోరిన స్థానాలు ఇవ్వకపోవడంతో ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరి 2024 లో నెల్లూరు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. అయితే ఆయన మీద పదే పదే మైనింగ్ ఆరోపణలు వస్తున్నాయి. సొంత పార్టీ నేతలతో పాటు ప్రత్యర్థిపార్టీ నేతలు కూడా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుండటం ఆయనను కలసి వేసిందంటున్నారు ప్రతిపక్షాలకు, స్వపక్షంలోని తనకు వ్యతిరేకులైన వారికి అవకాశమివ్వకూడదని పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మైనింగ్ చేయకూడదని నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఇన్నాళ్లు సేవా కార్యక్రమాలతో మంచి పేరు సంపాదించుకున్న తమ కుటుంబం ఇలా అక్రమ వ్యాపారాలు పేరిట తాము బద్నాం కావడం ఇష్టం లేక ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

=================

# 67 వేల కోట్లకు చేరిన అన్ క్లెయిమ్డ్ మనీ

ముంబై, ఆగస్టు 2,

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 67 వేల కోట్లు.. చాలా సంవత్సరాలుగా అలా మూలిగి పోతున్నాయి. పట్టించుకునే వారు లేరు. వాటిని తీసుకునేవారూ లేరు. ఇంతకీ ఆ నగదు ఎవరిది అనేది బ్యాంకులు బయట పెట్టడం లేదు. వాటిని తీసుకోవడానికి సంబంధిత వ్యక్తులు ముందుకు రావడం లేదు. ఇలా ఒకటి కాదు రెండు కాదు చాలా సంవత్సరాలుగా ఆ నిధులు అలాగే ఉంటున్నాయి. ఈ బ్యాంకు ఆ బ్యాంకు అని తేడా లేదు.. అన్ని బ్యాంకులలో ఆ నగదు ఉంది. కేవలం ప్రభుత్వ రంగబ్యాంకులు మాత్రమే కాదు.. ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనూ దండిగా నగదు నిల్వలు ఉన్నాయి. వాస్తవానికి ఊరు పేరు లేకుండా స్విస్ బ్యాంకులలో నగదు నిల్వలు పోగుపడి ఉండడం మనకు తెలుసు. పైగా అవన్నీ నల్ల దొరలకు సంబంధించిన నగదు నిల్వలు. ఆ నగదు ఎవరికి చెందిందో.. ఎవరు వేశారో స్విస్ బ్యాంకులు చెప్పవు. చెప్పడానికి ఏమాత్రం ఇష్టపడవు. ఎందుకంటే ఆ నగదు వల్ల స్విస్ దేశానికి దండిగా లాభం ఉంటుంది. పైగా ఆ నగదుతో ఆ బ్యాంకులు లావాదేవీలు నిర్వహిస్తుంటాయి. ఇదంతా బయటకు తెలిసిన వ్యవహారమే. అయితే మనదేశంలో మాత్రం అలా కుదరదు. కాకపోతే భారీగా నగదు నిల్వలు నిర్వహిస్తున్న వ్యక్తులకు వివరాలను బయటకు చెప్పడానికి మన దేశ బ్యాంకులో ఒప్పుకోవు. కాకపోతే వేలకోట్ల నగదు నిల్వలు మనదేశంలో కొంతమంది వ్యక్తులకు మాత్రమే ఉంటాయి. ఆ నగదు మీద వారికి సంపూర్ణ అధికారాలు ఉంటాయి. ఆ నగదు ఎలా వచ్చింది? ఏ రూపంలో స్వీకరించారు? దానికి సంబంధించిన ఆధారాలను బ్యాంకుకు ఎప్పుడు ఒకప్పుడు సంబంధిత వ్యక్తులు సమర్పించే ఉంటారు. సమర్పిస్తూనే ఉంటారు.. ఒకవేళ ఆ వ్యక్తులు ఏవైనా అనధికారికంగా.. అసాధారణమైన కార్యకలాపాలకు పాల్పడితే ఆ ఖాతాలను నిలుపుదల చేసే అధికారం అధికారులకు ఉంటుంది. పైన చెప్పుకున్న 67,000 కోట్లకు సంబంధించి ఇంతవరకు వివరాలు తమకు రాలేదని బ్యాంకులు చెబుతున్నాయి. 67,000 కోట్ల నిధులలో ప్రభుత్వ రంగ బ్యాంకులలో 58,330 కోట్లు ఉన్నాయి. ప్రవేట్ రంగ బ్యాంకులలో 8673 కోట్లు ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 19329 కోట్లు ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 6910 కోట్లు ఉన్నాయి. కెనరా బ్యాంకులో 6278 కోట్లు ఉన్నాయి. ఐసిఐసిఐ బ్యాంకులో 2063 కోట్లు ఉన్నాయి. హెచ్డిఎఫ్సి బ్యాంకులో 1609 కోట్లు ఉన్నాయి. యాక్సిస్ బ్యాంకులో 1360 కోట్ల నిధులు ఉన్నాయి. ఈ నగదుకు సంబంధించి బ్యాంకుల వద్ద కొంతమేర ఆధారాలు ఉన్నప్పటికీ.. ఆధారాల ప్రకారం వెళ్తే సంబంధిత వ్యక్తులు అక్కడ లేనట్టు తెలుస్తోంది. అందువల్ల వీటిని ఆన్ క్లెయిమ్ డ్ నగదు అని కేంద్రం చెబుతోంది. మరి ఈ నగదును వచ్చే రోజుల్లో ఏం చేస్తారు.. ఎవరికి ఇస్తారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఈ కథనం చదివారు కాబట్టి.. ఆ నగదులో మీకు సంబంధించినవి ఏవైనా ఉంటే.. ఇప్పుడే ఆధారాలు చూపించి తెచ్చుకోండి

# లారీ, వ్యాన్ ఢీ? ఇద్దరు మృతి

ఏలూరు

ఇసుక లారీని వెనుకగా వస్తున్న కోళ్ల వ్యాన్ ఢీకొన్న ఘటనలో వ్యాన్ లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు వారితోపాటు మరొక వ్యక్తి గాయాల పాలయ్యాడు ఈ ఘటన ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్హెచ్ 16 జాతీయ రహదారిలో లైన్ గోపాలపురం వంతెనపై శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న భీమడోలు సిఐ విల్సన్ ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ వివరాలు సేకరించారు. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# అమెరికా ఎందుకిలా..

న్యూయార్క్, ఆగస్టు 2,

రక్షణ రంగంలో నెంబర్ వన్.. ఆయుధాల తయారీలో నెంబర్ వన్.. శాస్త్ర సాంకేతిక రంగాలలో నెంబర్ వన్.. తయారీ రంగంలో నెంబర్ వన్.. అప్పుల్లో కూడా నెంబర్ వన్.. ప్రపంచ మారకంలో నెంబర్ వన్.. వర్తకంలో, వాణిజ్యంలో నెంబర్ వన్.. అందువల్లే అమెరికా ప్రపంచాన్ని శాసిస్తుంది. ప్రపంచాన్ని కనుసైగతో వణికిస్తుంది. అందువల్లే అమెరికా అంటే ప్రపంచం మొత్తం భయపడుతుంది. అమెరికా ముందు తలవంచుతుంది..ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత అమెరికా ప్రపంచం మీద సాగించే పెత్తనం పెరిగిపోయింది. అన్ని దేశాల మీద సుంకాలు విధించడం.. తమ దేశంలో ఉంటున్న వారిని బయటికి పంపించడం.. వంటివి జరిగిపోతున్నాయి. యుద్ధ ఖైదీల మాదిరిగా వివిధ దేశాలకు చెందిన వారిని ట్రంప్ బయటికి పంపించాడు.. ఇప్పుడు సుంకాల కత్తిని ప్రపంచం మెడ మీద పెట్టి ఇబ్బంది పెడుతున్నాడు.. అయితే ఇలాంటి సుంకాలు విధించడం అమెరికాకు కొత్త కాదు. ప్రపంచ దేశాల మీద సుంకాలు విధించి అమెరికా భారీవ్యవస్థలను నిర్మించుకుంది. అమెరికా ఏర్పాటు చేసుకున్న వ్యవస్థల ఖర్చుకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. నార్త్ ఆర్ వో పీ బీ 2 స్పిరిట్ యుద్ధ విమానాన్ని 4.2 బిలియన్ డాలర్ల ఖర్చుతో అమెరికా ఏర్పాటు చేసుకుంది. నాసా ప్రిసర్ వెన్స్ రోవర్ ను 2.7 బిలి యన్ డాలర్ల ఖర్చుతో ఏర్పాటు చేసింది.

జుమ్ వాల్ట్ స్టీల్త్ డిస్ట్రోయర్ అనే జలాంతర్గామిని 8 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించింది. కొలంబియా క్లాస్ సబ్ మెరైన్ ను 9.15 బిలియన్ డాలర్లతో నిర్మించింది. గేరాల్డ్ ఆర్. ఫోర్డ్ క్లాస్ ఎయిర్ క్రాఫ్ట్ ను 13 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించింది. 150 బిలియన్ డాలర్ల ఖర్చుతో అంతరిక్షంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. ఇవన్నీ కూడా ప్రపంచ దేశాల ముక్కు పిండి వసూలు చేసిన డబ్బుతోనే అమెరికా నిర్మించింది. ఇప్పుడు కూడా ప్రపంచ దేశాల మీద కత్తి పెట్టిన అమెరికా.. ఇటువంటి వ్యవస్థలను నిర్మిస్తుందో చూడాల్సి ఉంది.

# మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో : వన మహోత్సవము

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

మందమర్రి

కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు మరియు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మందమర్రి మార్కెట్ శ్రీ వేంకటేశ్వర టెంపుల్ మెయిన్ రోడ్డు పక్కన ఈ రోజు వన మహోత్సవము కార్యక్రమం నిర్వహించబడింది. ఈ యొక్క కార్యక్రమంలో మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకున్దాం అనే నినాదంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఎన్ ఏస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా కార్మిక మరియు గనులశాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి మన పర్యావరణాన్ని మనం కాపాడుకునే బాధ్యత మన అందరిది ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటాము అని ఈ సందర్భంలో తెలియజేశారు.

## భారీగా పెరిగిన జీఎస్టీ సౌత్ లో ఏపీ ఫస్ట్

ముంబై, ఆగస్టు 2,

ఆంధ్రప్రదేశ్‌లో జులై నెలలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. ఈ ఏడాది జులైలో రాష్ట్రం జీఎస్టీ రాబడిలో రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనంతగా జీఎస్టీ వసూలు చేసింది. స్థూలంగా చూసినా, నికరంగా లెక్కించినా ఇదే అత్యధికం అని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నికర ఊూ వసూళ్లు జులై నెలలో రూ.2,930 కోట్లు దాటగా, రూ.3,803 కోట్ల స్థూల వసూళు నమోదయ్యాయి.ఇది గత ఏడాది కంటే 12.12 శాతం ఎక్కువ.. అలాగే 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇదే అత్యధిక వసూలు. ఏప్రిల్ నుంచి జులై వరకు జీఎస్టీ పెరుగుతూ వస్తోంది.. వసూళ్ల పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో మొదటి స్థానంలో, దేశంలో మూడవ స్థానంలో ఉంది. ఎస్‌జీఎస్టీ వసూళ్లు కూడా 14.47శాతం వృద్ధి చెందాయి. ఇది గతేడాది జులై కంటే 10.69 శాతం ఎక్కువ. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్టీ వసూళ్లు తగ్గిపోయాయి.. చంద్రబాబు సమీక్షలు కూ?డా నిర్వహించారు. గత రెండు నెలలుగా జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. చంద్రబాబు అనుకున్నది సాధించారు.ఈ ఏడాది జులైలో జీఎస్టీ వసూళ్లు బాగా పెరిగాయి.. 2024 జులైతో పోలిస్తే 12.12% ఎక్కువ వసూళు వచ్చాయి. జీఎస్టీ మొత్తం వసూళ్లలో 14% వృద్ధి కనిపించింది. వస్తువులు, సేవలు ఎక్కువగా కొనడం వల్ల, పన్నుల శాఖ బాగా చూసుకోవడం వల్ల ఇది సాధ్యమైందని అధికారులు చెబుతున్నారు. గత జులైతో పోలిస్తే ఈ జులైలో ఎస్‌జీఎస్‌టీ వసూళ్లు రూ.1,226 కోట్లు ఎక్కువ వచ్చాయి. ఇది 14.47% పెరుగుదల. వాణిజ్య పన్నుల శాఖ ఈ ఫలితాలను విశ్లేషిస్తోంది. రాష్ట్రానికి ఐజీఎస్‌టీ సర్దుబాటు తర్వాత రూ.1,704 కోట్లు వచ్చాయి. గతేడాది జులైతో పోలిస్తే ఇది 10.69% ఎక్కువ. అంటే, పన్నుల ద్వారా రాష్ట్రానికి ఆదాయం బాగా పెరిగిందని చెప్పవచ్చు.పన్ను ఎగవేతలను అరికట్టడం, ఐజీఎస్‌టీ సర్దుబాట్లు మెరుగుపరచడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం వల్ల ఇది సాధ్యమైందని వాణిజ్య పన్నుల శాఖ తెలిపింది. పన్నులు ఎగ్గొట్టకుండా నిఘా పెంచడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు అన్నారు. ఐజీఎస్‌టీ సర్దుబాట్లను సరిచేయడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం కూడా కలిసొచ్చాయని వివరించారు. వృత్తి పన్నులో 55% వసూళ్లు సాధించామని ఆయన తెలిపారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి ని కలిసిన బిజెపి మంథని నాయకులు

మంథని ఈనెల 5వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా పెద్దపల్లి జిల్లాకు వస్తున్న సందర్భంగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ని మంథని నియోజకవర్గం లోని బిజెపి సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంథని నియోజకవర్గంలోని పలు విషయాలపై చర్చించి రాష్ట్ర అధ్యక్షుని కార్యక్రమం గురించి సమాలోచనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ , రామగిరి మాజీ మండల అధ్యక్షులు ములుమూరి శ్రీనివాస్, మంథని మాజీ మండల అధ్యక్షులు బోయిని నారాయణ, మంథని ముత్తారం మాజీ మండల అధ్యక్షులు బిరుదు గట్టయ్య, మహాదేవపూర్ మాజీ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, మహాముత్తారం మాజీ మండల అధ్యక్షులు పిల్లమర్రి సంపత్ లు పాల్గొన్నారు.

==================================

# ఉత్తరాంధ్ర వెలుగులు

విశాఖపట్టణం, ఆగస్టు2, (

ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ విమానాశ్రయానికి ముహూర్తం ఖరారయింది. 2026లోనే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రిగా ఇదే ప్రాంతానికి చెందిన యువ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటంతో ఇక ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి అధికారులు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. మంత్రి ఇలాకాలో అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేసి వీలయితే ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.అయితే విశాఖపట్నం ఎయిర్ పోర్టు కు ప్రత్యామ్నాయంగా ఈ భోగాపురం విమానాశ్రయం రూపుదిద్దుకోవడం, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా మారడంతో విమానల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశముంది. ఇతరదేశాలకు వెళ్లాలంటే ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరుకు వచ్చివెళ్లాల్సిఉంది.కానీ ఇకపై ఈ విమానాశ్రయం నుంచి రద్దీని బట్టి నేరుగా ఇతరదేశాలకు విమానాలను ప్రయివేటు సంస్థలు నడిపే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు.దీనివల్లసమయం తగ్గడంతో పాటు ప్రయాణ ఖర్చు కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇక భోగాపురం విమానాశ్రయం పనులు వేగంగా పూర్తి కావస్తుండటంతో ఆచుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి... అక్కడ భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి. అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు వెలిశాయి. వెంచర్లు వేయడంతో చకచక అమ్ముడుపోయాయి. దీంతో పాటు తే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగుతోంది.నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా రానున్నాయి. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు అవుతున్నాయి. జీఎంఆర్ సంస్థ 500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించనుంది.వంద కోట్ల రూపాయలతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది. దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హోటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించడంతో ఇక ఇక్కడ అభివద్ధిని ఆపడంఎవరి తరమూ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ జాతీయ రహదారి ఉండటం, మరోవైపు అందమైన, అందర్ని ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉండటంతో అదనపు ఆకర్షణగా మారనుంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా పదిహేను లింక్ రోడ్ల కూడా నిర్మించనున్నారు. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు.దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందదనడంలో అతిశయోక్తి లేదు.

## రైతులకు సకల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం మంత్రి శ్రీధర్ బాబు

జయశంకర్ భూపాలపల్లి,

రైతులకు సౌకర్యాలు, గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లురాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం మల్హార్ మండలంలోని తాడిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంబోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మల్హార్ మండలంలో తాడిచర్ల ప్రధాన కేంద్రంగా ఉందని తెలిపారు. ఈ గ్రామంలో రైతుల సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందిని పేర్కొన్నారు. ఈ క్రమంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన సహకార సంఘ కార్యాలయం, గోదాం భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం, రూ.7.80 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి రైతు వేదిక వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, రూ.3.5 లక్షలతో పిఎసిఎస్ వద్ద నిర్మించనున్న ఆర్చిగేట్ నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయ ప్రహరి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తాడిచెర్ల గ్రామాన్ని ప్రధాన కేంద్రంగా ఉందని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సహకార సంఘం కార్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంత రైతులకు బ్యాంకు సేవలు, వ్యవసాయ రుణాలు మంజూరు సులభతరం అవుతుందన్నారు. బ్యాంకులో లాకర్లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాడిచర్లగ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం.కసరత్తులు కృషి చేస్తుందని, తాడిచెర్ల సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుందని వెల్లడించారు. తాడిచర్ల జూనియర్ కాలేజీలో చదువుకున్న విద్యార్థులు ప్రదానంగా బాలికలు పట్టణాలకు వెళ్లి ఉన్నత చదువుతున్నారని అభినందించారు. అధునాతన హంగులతో గ్రంథాలయం ఏర్పాటు ద్వారా విద్యార్థులకు, ప్రజలకు అవసరమైన పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ వనరులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లభించని వారి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదు పెద్ద ఎత్తున చేపట్టినట్లు తెలిపారు. తొమ్మిది రోజుల్లో రైతులకు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ద్వారా అందించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమాలల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, సింగిల్ విండో చైర్మన్ ఇర్ఫా మొండయ్య, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, మహాదేవపూర్ ఏడీఏ శ్రీవ్యాల్, తహసీల్దార్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# కమలం పట్టుకోనున్నవెల్లంపల్లి

విజయవాడ, ఆగస్టు2,

ఏపీలోరాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. రోజుకో మలుపు తిరుగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనం చేసేందుకు కూటమి ప్రయత్నిస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. ఒకవైపు మద్యం కుంభకోణానికి సంబంధించి అరెస్టులు జరుగుతున్నాయి. ఇంకోవైపు జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బల ప్రదర్శనకు దిగుతున్నారు. అయితే అరెస్టు భయంతోనే జగన్మోహన్ రెడ్డి అలా చేస్తున్నారని కూటమి చెపుతోంది. అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో అయితే ఉంది. పార్టీలో ఉన్న చాలామంది సీనియర్లు సైలెంట్ అయ్యారు. అవకాశం ఉన్నవారు కూటమి పార్టీల్లో చేరారు. ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీల్లో చేరారు. ఇప్పుడు మరో నేత పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భవిష్యత్తును అంచనా వేసుకుని సదరు నేత బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.చాలామంది బిజెపి నేతలు ఈసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అయితే కేంద్రమంత్రిగా వ్యవహరించిన సుజనా చౌదరి లాంటి నేతలు.. ఈసారి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. కేవలం రాష్ట్ర క్యాబినెట్లో చోటు దక్కుతుందని భావించి ఎమ్మెల్యే పదవివైపు వచ్చారు. అయితే సమీకరణల దృష్ట్యా ఆయనకు అవకాశం దక్కలేదు. ఇటువంటి తరుణంలో కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లిపోతే మేలన్న నిర్ణయానికి వచ్చారు. రాజ్యసభకు నామినేటెడ్ అయి కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు ఆయన ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. అదే జరిగితే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో బిజెపికి సరైన నాయకత్వం అవసరం. ప్రస్తుతం బిజెపి గెలిచిన 8 అసెంబ్లీ స్థానాలను ఆ పార్టీ నిలబెట్టుకోవాలని చూస్తోంది. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే పొత్తులో భాగంగా మరికొన్ని సీట్లు అడిగే అవకాశం ఉంది. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకునే పనిలో పడింది బిజెపి.అయితే గత కొంతకాలంగా విజయవాడనగరానికి చెందిన మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పార్టీ మారుతారని ప్రచారం నడుస్తోంది. ఆయన గతంలో బిజెపిలో పని చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కు అత్యంత సన్నిహితుడు కూడా. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వెల్లంపల్లి. ఆ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే 2014 ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో.. దేవాదాయ శాఖ మంత్రిగా వ్యవహరించారు. అయితే 2024 ఎన్నికల్లో శ్రీనివాసరావును తన సొంత నియోజకవర్గాన్ని కాదని.. పక్క నియోజకవర్గానికి పంపించారు. అయినా వెల్లంపల్లి ఓడిపోవాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సుజనా చౌదరి తప్పుకుంటారు అన్న ప్రచారం ఉంది. అదే సమయంలో పివిఎన్ మాధవ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. దీంతో భవిష్యత్తు రాజకీయాల దృష్ట్యా.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సమీకరణల రీత్యా.. వెల్లంపల్లి శ్రీనివాస్ బిజెపిలోకి వస్తారని ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# విష్ణుకుమార్ రాజు వ్యూహాత్మక మౌనం

విశాఖపట్టణం, ఆగస్టు2,

ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు.. విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా పొత్తుల్లో భాగంగా రెండో సారి గెలుపొందారు. మనిషి ఎప్పుడు నెమ్మదిగా సైలెంట్ గా ఉన్నట్లు కనిపిస్తారు.. నోరు తెరిస్తే చాలు తనలో ఉన్న ఫైర్ ఒక్కసారిగా బయటికి వచ్చి ఎదుటి వ్యక్తికి మాటలతోనే చమటలు పట్టిస్తారు.. అలాంటి ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యే ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. సీరియస్ గా మాట్లాడటం కంటే సన్యాసం బెటర్ అంటూ వైరాగ్యంగా మాట్లాడుతున్నారంట.. అధికారం చేతిలో ఉన్నా ఏమీ చేయలేకపోతున్నామని తెగ ఇదై పోతున్నారంట.. ఇంతకీ వెటకారానికి పరాకాష్ట అయిన ఆయన మనసులో ఏముంది? ఎందుకు అధికారం కంటే సన్యాసమే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు? రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న బీజేపీ ఎమ్మె?ల్యే విష్ణుకుమార్‌రాజు. విశాఖపట్నం రాజకీయం రూటే సపరేటు.. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ విభిన్నంగానే ఉంటాయి.. అక్కడ రాజకీయాలు ఎలా ఉంటే నాయకులు ఇంకా ఎలా ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. రాజకీయాలకే రాజకీయాన్ని నేర్పే విశాఖ నార్త్ ఎమ్మెల్యే బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఒంటరి అయిపోయినట్లు ఫీల్ అవుతున్నారంట ఇప్పుడు.. విశాఖ నార్త్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన గత కొంతకాలంగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. వేదిక ఏదైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తనలో ఉన్న ఫైర్ ని పక్కన పెట్టేసి సైలెంట్‌గా గడిపేస్తున్నారు. రాజకీయ నాయకుడిగా బ్రహ్మాండమైన ఎమ్మెల్యే పదవి చేతిలో ఉంది.. అధికారం ఉంది కాబట్టి నియోజకవర్గంతో పాటు ప్రభుత్వంలోనూ చక్రం తిప్పొచ్చు.. కానీ విష్ణుకుమార్ రాజు అసలు అధికారమే లేదు అన్నట్లు వైరాగ్యంతో మాట్లాడుతూ కాషాయ పార్టీలోనూ, కూటమి ప్రభుత్వంలో ఉండడం కంటే కాషాయం కట్టేసి సన్యాసిగా మారిపోవడం బెటర్ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంట. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు. ప్రస్తుత ఏపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామి.. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పోటీ చేసినట్లే 2024 ఎన్నికల్లో కూడా జనసేనతో కలిసి పోటీ చేయడంతో ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు బిజెపి ఎమ్మెల్యేలు.. 2014 ఎన్నికల్లో కూటమితో జట్టు కట్టిన సమయంలో విశాఖ నార్త్ నియోజకవర్గం నుంచి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా గెలిచారు.. తర్వాత కూటమి నుండి చంద్రబాబు బయటికి వచ్చేయడంతో పదవి ఉన్న ప్రయోజనం లేకుండా పోయింది విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకి .. 2019 ఎన్నికల్లో విష్ణుకుమార్ పొత్తులు లేకుండా బీజేపీ నుంచి పోటీ చేసినా విశాఖ నార్త్ నుంచి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చేతిలో పరాజయం పాలయ్యారు.. అధికారం ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి అనే ధోరణి. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమితో జతకట్టడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేగా విష్ణుకుమార్ రాజు అధికారాన్ని నిలబెట్టుకున్నారు.. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి అధికారం ఉండి ఏమి లాభం పవర్ చూపించలేనప్పుడు.. అధికారం ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అనే ధోరణి విష్ణు కుమార్ రాజులో స్పష్టంగా కనిపిస్తుందంట.. 2019 ఎన్నికల నాటి నుండి ఇప్పటి వరకు విశాఖ నార్త్ నియోజకవర్గం వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న కేకే రాజు మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు ప్రస్తుత ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. నిన్న మొన్నటి వరకు కేకే రాజు విశాఖ నార్త్ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా మాత్రమే కొనసాగారు.. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఆ పార్టీలో ప్రమోషన్ పొంది ఇంకో మెట్టు ఎక్కారు.. 2019 ఎన్నికల తర్వాత దూకుడు పెంచిన కేకే రాజుని మళ్లీ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా చేయడంతో కట్టడి చేయాల్సింది పోయి, అధికార కూటమిలోని ఇతర నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మండిపోతున్నట్లు కనిపిస్తుంది.. కేకే రాజును కట్టడి చేయలేని ఈ పదవి అధికారం ఎందుకు? దీనికంటే కాషాయం తీసుకుని రాజకీయ సన్యాసం తీసుకోవడమే బెటర్ అనే ధోరణిలో బహిరంగ వేదికలపైనే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు విశాఖ నార్త్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు తర్వాత భీమిలికి షిఫ్ట్ అయి విశాఖ నార్త్‌ను గాలికొదిలేశారు.. ఎమ్మెల్యేగా గెలవకపోలేయినా విశాఖ నార్త్ నియోజకవర్గం అనధికార ఎమ్మెల్యేగా కేకే రాజు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజా సమస్యలను చూస్తూ నియోజకవర్గంలో తన బలమైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.. అప్పట్లో విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబుని అడ్డుకున్న రాజు. కేకే రాజు ప్రస్తుతం అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజు వైసిపి అధికారంలో ఉన్న సమయంలోనే విశాఖ పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబును విశాఖ ఎయిర్పోర్టులో అడ్డుకున్నారు? ఆ ఆందోళనకు నాయకత్వం వహించింది విశాఖ నార్త్ వైసీపీ నాయకుడు కేకే రాజు.. అంతేకాదు 2022లో విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ ని సైతం వైసీపీ నాయకులు అడ్డుకున్నారు.. ఆ ఆందోళనకు ముందుండి నాయకత్వం వహించింది మళ్లీ కేకే రాజునే.. ఒక మాజీ ముఖ్యమంత్రిని మరో పార్టీ అధ్యక్షుడిని రెండుసార్లు విశాఖలో అడ్డుకుని అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఒక పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోషన్ తో దూసుకుపోతూ ముందుకు వెళ్తున్న కేకే రాజు మీద ఎందుకు కేసులు పెట్టి అరెస్టు చేయడం లేదని బహిరంగంగానే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.. రెండు పార్టీల అధినేతలను అడ్డుకున్న కేసులు ఉన్నా కూడా ఎందుకు ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ ఫీల్ అయిపోతున్నట్లు తెలుస్తుంది. కేకే రాజుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విష్ణుకుమార్. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ వేదికలపైన, పార్టీ వేదికల పైన విష్ణుకుమార్ రాజు ఓపెన్ అయిపోతూ కేకే రాజు మీద తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారు.. ప్రస్తుతం కూటమికి చెందిన ఇద్దరు అతిరథులకు గతంలో విశాఖ వచ్చినప్పుడు ఇబ్బంది పెట్టడానికి నాయకత్వం వహించిన కేకే రాజును అలా ఎందుకు వదిలేసారంటూ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ మధన పడిపోతున్నట్లు తెలుస్తుంది.. ముఖ్యంగా వైసిపి అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు ఇబ్బంది పడిన వారిలో ప్రస్తుత హోంమంత్రి అనిత కూడా ఉన్నారు? ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం మంత్రి ముగ్గురు కూడా అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనుకుంటూ ఉంటే.. ఇంకా రాజకీయాల్లో అధికారం ఎందుకు అంటూ సన్నిహితులు దగ్గర విష్ణుకుమార్ రాజు వాపోతున్నారంట. విశాఖ నార్త్‌లో తనకు ఇబ్బందులు తప్పవని రాజు ఆందోళన. విశాఖ నార్త్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్నప్పుడే అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను అడ్డుకున్న కేకే రాజు 2024 ఎన్నికల తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమించడంతో కేకే రాజు పరపతి, దూకుడు పెరిగితే భవిష్యత్తులో విశాఖ నార్త్ నియోజకవర్గ నుండి ఆయనకు ఎదురు లేకుండా పోతుందని, అప్పుడు తనకు ఇబ్బందులు తప్పవని విష్ణుకుమార్ భావిస్తున్నారంట.. అంతుకే కూటమి భాగస్వామ్యపార్టీలు కేకే రాజును టార్గెట్ చేసి ఇబ్బంది పెట్టాలని డిమాండ్ చేస్తున్నారంట.. ముఖ్యంగా విశాఖ నార్త్ నియోజకవర్గం నుండి తనకు ఎదురు లేకుండా చూసుకోవాలంటే రాజకీయంగా బలంగా ఉన్న వైసిపి నాయకుడు కేకే రాజుని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్తు ఉండదని ఆయన భావిస్తున్నారంట.. కేకే రాజు అరెస్ట్‌ని టార్గెట్‌గా పెట్టుకున్న విష్ణుకుమార్ రాజు. ఇప్పటికే లిక్కర్ కేసు తో పాటు ఇతర కేసుల్లో వైసిపి నాయకులను అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎందుకు కేకే రాజు విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుంది అని సన్నిహితుల దగ్గర విష్ణుకుమార్ రాజు అంటున్నట్లు సమాచారం.. కేకే రాజు మీద ఉన్న అసంతృప్తిని బాహాటంగానే బయటపెడుతున్న విష్ణుకుమార్ రాజు ఆయన్ని అరెస్టు చేసేంతవరకు ఊరుకునేలాగా లేరు అని లోకల్ నాయకులు మాట్లాడుకుంటున్నారు.. కేకే రాజు విషయంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కాని.. అధికారం ఉండి ఏం ప్రయోజనం అధికారం కంటే కాషాయం కట్టి సన్యాసుల్లో కలిసిపోవడం బెటర్ అన్నట్లు విశాఖ నార్త్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భావిస్తున్నారంట..

# టీచర్లకు ప్రమోషన్ వేళాయెరా

హైదరాబాద్, ఆగస్టు 2,

ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పదోన్నతులు కల్పించాలని నిర్ణయించింది.ఈ మేరకు గురువారం విద్యాశాఖ షెడ్యూల్ ను ఖరారు చేసింది. ఖాళీలను ప్రకటించి అర్హులైన టీచర్లకు పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయనుంది. ఈ మేరకు షెడ్యూల్ ను కూడా ఖరారు చేసింది.టీచర్ల పదోన్నతుల ప్రక్రియను 10 రోజుల్లో పూర్తి చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఆగస్ట్ 2వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనుంది. ఆగస్ట్ 11వ తేదీతో పూర్తి చేయనున్నారు. పదోన్నతుల నిర్ణయంతో 3,867 మంది టీచర్లకు ప్రయోజనం కలనుంది.రాష్ట్రంలోని స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, పీఈటీలు, లాంగ్వేజ్ పండితులకు ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా విద్యాశాఖ గురువారం షెడ్యూల్ ను ఖరారు చేసింది.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో? రాష్ట్రవ్యాప్తంగా 3,867 మంది టీచర్లకు ప్రభుత్వం ప్రమోషన్లు దక్కనున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 902 మంది స్కూల్ అసిస్టెంట్లు?హెచ్ఎంలుగా ప్రమోషన్ పొందనున్నారు.స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందేవారి సంఖ్య 2,324గా ఉంది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్ పొందే వారి సంఖ్య 641గా ఉంది.

ప్రమోషన్లలో భాగంగా కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్ట్ 2వ తేదీన ప్రారంభమవుతుంది. ఆగస్ట్ 11వ తేదీతో ఈ ప్రక్రియంతా ముగుస్తుంది.

గెజిటెడ్ హెడ్ మాస్టర్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ప్రస్తుత నిబంధనల మేరకు ప్రమోషన్లు చేపట్టనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ప్రమోషన్ పొందిన స్కూల్ అసిస్టెంట్లను అవసరమైన స్కూళ్లలోనే నియమించనున్నారు.

ప్రమోషన్ల కారణంగా వల్ల ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను తిరిగి ఎస్జీటీలతో భర్తీ చేస్తారు. పీఈటీలు, లాంగ్వేజ్ పండితులకు కూడా ఈ సారి ప్రమోషన్ అవకాశాలు ఉన్నాయి.

స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్? వెబ్ సైట్ లిలిలి.బఇఫ్త్రనీనీశ్రీవటబీ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని తో పాటు జిల్లాల డీఈఓల వెబ్ సైట్లలో ఈ ప్రక్రియకు సంబంధించిన వివరాలను పొందుపర్చనున్నారు.

# పోలీసు కస్టడికి సృష్టి కేసు నిందితులు

సికింద్రాబాద్.

గాంధీ ఆస్పత్రిలో సృష్టి కేసు నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గోపాలపురం పోలీసులు, కోర్టు అనుమతితో సృష్టి కేసు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. కేసులో ఏ3 గా ఉన్న విశాఖ సృష్టి కేంద్ర మేనేజర్ కళ్యాణి, ఏ6 గా ఉన్న అస్సాం నివాసి ధన శ్రీ సంతోషి లను కస్టడీలోకి తీసుకున్నారు.

# పాకిస్థాన్ ఏజెంట్ లుగా యూపిఏ నేతలు మారారు

మెదక్

మెదక్ లో వివాదానికి కారణమైన రామాలయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సందర్శించారు.

ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ హిందువులను టెర్రరిస్టులు గా అప్పట్లో యూపిఏ సర్కార్ చూపించింది. పాకిస్థాన్ ఏజెంట్ లుగా యూపిఏ నేతలు మారారు. హిందువుల్లో ఐక్యత తక్కువగా ఉంటుందనే అధికారంలో ఉండే పార్టీలు ఇలా చేస్తున్నాయి . జమ్మూకాశ్మీర్ లో ఆర్మీ సైనికులు ప్రాణాలు తెగించి పనిచేస్తారు. మెదక్ రామలయాన్ని ఎండోమెంట్ లోకి ఏలా తీసుకుంటారని అన్నారు.తెలంగాణ లో దూప దీపా నైవేద్యాలకు నోచుకోని గుళ్ళు ఎన్నో ఉన్నాయని అయన గుర్తు చేసారు

# మెదక్ లో ఉద్రిక్తత

మెదక్మెదక్ లో ఉద్రిక్తత నెలకొంది. రామాలయం వద్ద హిందూ సంఘాలు, అఖిలపక్ష నాయకులు భారీగా చేరుకున్నారు. దేవాదాయ శాఖ పరిధిలోకి ఆలయాన్ని తీసుకునేందుకు అధికారుల ప్రయత్నాన్ని అఖిలపక్ష నాయకులు, హిందుసంఘాలు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు, పోలీసులు అఖిలపక్ష నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసారు. దేవాదాయ శాఖ పరిధిలోకి ఆలయం తీసుకోవద్దంటూ అఖిలపక్షం నాయకులు ఆందోళనకు దిగారు.

# సాగర్ కు తగ్గిన వరద

నల్గొండనాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి తగ్గింది. 22 క్రస్ట్ గేట్లను.. 5'అడుగులు ఎత్తి.. 1,66,188 క్యూసెక్కుల దిగువకు నీటి విడుదల చేసారు. ఇన్ ఫ్లో ఉ ఔట్ ఫ్లో: 2,12,799 క్యూసెక్కులు. ప్రాజెక్టు నీటి మట్టం: 590 అడుగులు.. ప్రస్తుతం: 585 అడుగులు. డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం: 312 టీఎంసీ.. ప్రస్తుతం: 297.4350 టీఎంసి. కుడి కాలువ: 8023 క్యూసెక్కులు.ల

# దానం.... ఇక నిదానం

హైదరాబాద్, ఆగస్టు 2,

బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై అనర్హత కత్తి వేళ్లాడుతుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. స్పీకర్ కూడా దీనిపై స్పందిస్తూ పార్టీని ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇస్తామని తెలిపారు. దీనిపై వారితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే ఇప్పుడు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో తొమ్మిది మంది పరిస్థితి వేరు. ఒక్కరి పరిస్థితి వేరుగా ఉంది. అందులో ముఖ్యంగా ఒకరికి మాత్రం అనర్హత వేటు పడే అవకాశం ఎక్కువగా ఉందని న్యాయనిపుణులు కూడా చెబుతున్నారు. అందుకే అందిరి వేళ్లూ ఆయన వైపు చూపుతున్నాయి. శాసనసభ ఎన్నికల్లో... 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచిన వారిలో మొత్తం పది మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి సమక్షంలో పార్టీ కండువాను కూడా కప్పుకున్నారు. వీరంతా కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరకపోయినా వారికి మద్దతుదారుగా నిలిచారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహీపాల్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరారు... అయితే ఈ పది మందిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పరిస్థితి మాత్రం అనర్హత విషయంలో ఒకింత సీరియస్ గానే కనపడుతుంది. ఎందుకంటే మిగిలిన ఎమ్మెల్యే లందరూ కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీ కండువాను మాత్రమే కప్పుకున్నారు. అది పక్కన పెడితే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాత్రం బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచి 2024 లోజరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో దానం నాగేందర్ మాత్రం అడ్డంగా దొరికపోయినట్లయింది. ఎందుకంటే ఎంపీ ఎన్నికల్లో అధికారికంగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడుతుందని అంటున్నారు. దానం మాత్రం వేటు నుంచి తప్పించుకోలేరని న్యాయనిపుణులు చెబుతున్నారు. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

===================

# కేసీఆర్ వరుసభేటీలు

## పక్కా వ్యూహంతో దళపతి

హైదరాబాద్, ఆగస్టు 2, (

తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ స్టైల్ చాలా భిన్నమైంది. చాలా కాలంగా సైలెంట్గా ఉంటూ ఒక్కసారి జనంలోకి వచ్చి సంచలనంగా మారుతారు. ఇప్పుడు అదే జరుగుతోందా అనే చర్చ బీఆర్ఎస్లో నలుగుతోంది. వివిధ కారణాలతో చాలా కాలంగా సైలెంట్గా ఉంటున్నారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావం సందర్భంగా వరంగల్లో పెట్టిన సమావేశం తర్వాత మరోసారి జనంలోకి వచ్చింది లేదు. కానీ తరచూ పార్టీ నేతలతో మాత్రం సమావేశం అవుతున్నారు. కానీ గత వారం పది రోజుల నుంచి ఏకధాటిగా మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో ఏదో పెద్దగానే ప్లాన్ చేస్తున్నారని పార్టీనేతలు చెబుతున్నారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్లోనే కేటీఆర్ , హరీష్రావు, జగదీష్ రెడ్డితో కేసీఆర్ సుదర్ఘంగా సమావేశమయ్యారు. దాదాపు పది గంటల పాటు సమావేశం సాగింది. ఇవాళ కూడా కంటిన్యూగా సమావేశం జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసలు కేసీఆర్ సమావేశాలు వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏంటి? ఒకసారి చూద్దాం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్కు సుప్రీంకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. దీనిపై ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలి. వారిపై ఎలా అనర్హత వేటు వేయించాలనే విషయాలపై కూడా మంతనాలు సాగిస్తున్నారు. స్పీకర్ అనుకూలంగా నిర్ణయం తీసుకునేల ఎలా ఒత్తిడి తీసుకురావాలనే చర్చకూడా పార్టీలో జరుగుతోంది. వరంగల్ సమావేశం తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీలో కూడా చాలా అప్డేట్స్ మనం చూశాం. కానీ ఏ విషయంపై కూడా కేసీఆర్ అటు ఇంటర్నెల్చర్చల్లో కానీ, వేరే ఎక్కడ కూడా స్పందించలేదు. ముఖ్యంగా కవిత విషయంలో సైలెంట్గా ఉంటూ వస్తున్నారు. ఒకటిరెండుసార్లు కేటీఆర్ స్పందించారే తప్పా అధినేత నుంచి వేరే ఏ వ్యక్తి కూడా స్పందించలేదు. ఇప్పటికి కూడా ఆ వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. కవిత ఎక్కడా బీఆర్ఎస్ ప్రమేయం లేకుండానే తన కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే కాకుండా తెలంగాణ రాజకీయాల్లో కూడా చాలా అప్డేట్స్చూశాం. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై పెను దుమారమే రేగుతోంది. దీనిపై విచారణ చేసిన కమిటీ తన నివేదికను సిద్ధం చేసింది. ఇందులో ఏం ఉందనే ఆసక్తి యావత్ తెలుగు రాష్ట్రాల్లో ఉంది. ఇది కూడా పార్టీని టెన్షన్ పెడుతోంది. ఈ విచారణకు కేసీఆర్, హరీష్రావు, ఈటల రాజేందర్ హాజరై తమ వాదనలను వినిపించారు. ఇప్పుడు ఫైనల్ రిపోర్టులో ఏం ఉంది. అది రాజకీయంగా ఎంత సంచలనం కలిగించబోతోంది అనే విషయాలపై చర్చ జరుగుతోంది. ఈ రిపోర్టులో తమకు వ్యతిరేకంగా విషయాలు ఉంటే ప్రజల్లోకి ఎలా వెళ్లాలి, ప్రభుత్వ



ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే విషయాలపై దృష్టి పెట్టారుతెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా వచ్చిన రామచంద్రరావు జిల్లాలను చుట్టేస్తున్నారు. కాంగ్రెస్కు ప్రత్యామ్నాయం తామేనంటూ చెప్పుకుంటున్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని అంతర్గత కుమ్ములాటలతో ప్రజల తరఫున పోరాడే శక్తి ఆ పార్టీకి లేదని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు చూసి ఓటేసిన ప్రజలు మోసపోయారని ఇప్పుడు బీజేపీవైపు ప్రజల చూస్తున్నారని ఆయన ప్రచారం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని ఊరూరా తిరుగుతున్నారు. ఇది కూడా బీఆర్ఎస్ను పరుగులు పెట్టించేలా చేస్తుంది. తెలంగాణలో మరికొన్ని రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభంకానున్నాయి. పార్టీ బలోపేతానికి ఆయువుపట్టుగా భావించే ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ పాదయాత్రతో ప్రజలను కలుస్తుంటే, జిల్లా యాత్రలపేరుతో బీజేపీ జనంలో ఉంటోంది. ఇక్కడ బీఆర్ఎస్ మాత్రం కాస్త వెనకబడిందనే చెప్పాలి. ఇప్పుడు ఈవిషయంపై కూడా వ్యూహరచన చేస్తున్నారు కేసీఆర్. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయ్యే వరకు కేడర్ అంతా ప్రజల్లో ఉంటూనే ప్రచారం చేయాల్సిన అంశాలపై దృష్టి పెట్టబోతున్నారు.బీసీ రిజర్వేషన్ అంశంపై బీఆర్ఎస్ ఇప్పటి వరకు పెద్దగా పట్టించుకున్నది లేదు. కానీ అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్న వేళ ఇప్పటికైనా స్పందించాలనే ఉద్దేశంతో భారీ స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది. దీనిపై చర్చించేందుకు కరీంనగర్లో బీసీ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. దీన్ని విజయవంతం చేసి కాంగ్రెస్ బీజేపీకి షాక్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం ఏంటీ, దాన్ని ఎలా కౌంటర్ చేయాలనే అంశాలపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఇలా పార్టీలోని అంతర్గత సమస్యలు, రాజకీయ ప్రత్యర్థలను ఢీ కొట్టే వ్యూహాలను కేసీఆర్ సిద్ధం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..

అదిలాబాద్, ఆగస్టు 2,

తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్గా తీసుకున్నారు. బేస్మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

# కాన్సర్ ఆసుపత్రి కి భూమి పూజ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

అమరావతిమహిళా సాధికారత ఆధారంగా తీసిన భగవంత్ కేసరి సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని సినీనటులు నందమూరి బాలకృష్ణ చెప్పారు. అమరావతిలో ఈనెల 13న బసవతారకం కాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూజ చేయనున్నారు. ఆ ఏర్పాట్లను నందమూరి బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వర రావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్ లను సి ఆర్ డి అదనపు కమిషనర్ ప్రవీణ్ బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాలలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ చెప్పారు. మూడు దశలలో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలయ్య బాబు స్పష్టం చేశారు. హిందూపురంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టునున్నట్లు బాలకృష్ణ చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతరాష్ట్ర రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.

# పోస్టాఫీసు మందు మహిళలు

హైదరాబాద్, ఆగస్టు 2,

వికారాబాద్ జిల్లాలో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. పరిగిలోని స్థానిక మహిళలు ఒక్కసారిగా పోస్టాఫీసు వద్ద పెద్ద ఎత్తున బారులు తీరారు. తెలంగాణ ప్రభుత్వం అందించే భాగ్యలక్ష్మి స్కీం ద్వారా రూ. 2,500 నగదు జమ అవుతోందని స్థానికంగా వదంతులు రావడంతో.. వందలాది మహిళలు ఆ డబ్బులు తీసుకుందామని.. పోస్టాఫీసులో అకౌంట్లు తెరిచేందుకు ఉదయాన్నే అక్కడికి చేరుకున్నారు. చిన్న పిల్లల్ని సైతం పట్టుకుని లైన్లో నిల్చున్నారు.అయితే ఇదంతా వట్టి పుకార్లు మాత్రమేనని.. భాగ్యలక్ష్మి స్కీంకు సంబంధించిన ఎలాంటి సర్క్యులర్ కూడా తపాలాశాఖకు రాలేదని.. సరైన సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్సైట్లు, అధికారిక ప్రకటనలు ఫాలో అవ్వాలని తపాలా శాఖ సిబ్బంది కోరారు. అయితే తమ శాఖలో ఇలా అకౌంట్ల సంఖ్య పెరగడంతో సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు ఈ అసత్య ప్రచారాల గురించే ఎందుకు చెప్పుకుంటున్నామంటే తాజాగా, తెలంగాణలోని మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2500 నగదును ఖాతాల్లోకి జమ చేస్తామని శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్? పార్టీ హామీ ఇచ్చింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత త్వరలో ఈ పథకం



అమలుపై నిర్ణయం తీసుకొని అర్హులైన ప్రతి మహిళకు ఈ నగదును వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పింది. అయితే ఈ పథకం అమలుపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా రాష్ట్రంలో ఓ పుకారు మాత్రం వేగంగా విస్తరించింది. ప్రభుత్వం పోస్టాఫీసులో ఖాతా ఉన్న వారికే మహాలక్ష్మి డబ్బులు ఇస్తుందన్నదే ఈ పుకారు. ఇంకేముంది ఆ సమాచారం నోటా ఈనోటా చేరి జనాలు పోస్టాఫీసులకు క్యూ కట్టేలా చేసింది. ఇది వికారాబాద్? జిల్లా పరిగిలో జరిగిందమహాలక్ష్మి పథకం ఆశిస్తున్న మహిళలు వందలాదిగా పోస్టాఫీసు వెళ్లి కొత్త ఖాతాలను తెరవడానికి బారులు తీరారు. ఉదయం నుంచి పోస్టాఫీసు ప్రాంగణం అంతా జనసందోహంతో మారిపోయింది. ఆధార్ కార్డులు, జీరాక్సులతో పోస్టాఫీస్? తెరవకముందే అంతా క్యూ కట్టారుఒకరికొకరు చెప్పుకోవడం వల్లే తాము ఇక్కడకు వచ్చామని సమాధానం ఇచ్చారు. ఇదే విషయం అడిగితే పోస్టల్ సిబ్బంది దీనిపై తమకు ఎలాంటి సమాచారం లేదన్నారని మహిళలు చెబుతున్నారు. ఖాతా తెరవడానికి పొద్దున్నే అన్ని పనులు మానుకొని వచ్చామని, గంటల తరబడి క్యూలైన్లో నిలబడాల్సి వచ్చిందని వాపోయారు.మాకే సమాచారం లేదు : పోస్టాఫీసు మేనేజర్?ను ఈ విషయంపై వివరణ కోరగా, తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సర్క్యులర్? లేదా ఆదేశాలు రాలేదని స్పష్టం చేశారు. అయితే వచ్చిన వారందరికి పొదుపు ఖాతాలు ఓపెన్ చేయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, నగదు బదిలీలకు సంబంధించిన అధికారిక సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్?సైట్లు, అధికారిక ప్రకటనలు, విశ్వసనీయ వార్తా సంస్థలను మాత్రమే అనుసరించాలని అధికారులు సూచిస్తున్నారు.హనుమకొండలోనూ సేమ్?సీన్ : ఇలాగే కొన్ని రోజుల క్రితం హనుమకొండలోనూ మహిళలు నిజమేనని పోస్టాఫీసులకు భారీగా క్యూ కట్టారు. వారు వారం రోజులుగా పోస్టాఫీసు చుట్టూనే పడిగాపులు కాశారు. పుకార్లు నమ్మి ఇలా ఖాతా తెరవడానికి వచ్చామని చెప్పారు.

=================

# సీఎం రిలీఫ్ ఫండ్... ఎల్ఓసి గురించి తెలుసుకుందాం

పెంద్యాల రామ్ కుమార్, మంథని )

సీఎం రిలీఫ్ ఫండ్ వేరు, ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) వేరు. ఇప్పుడు వాటి గురించి అవగాహన కోసం తెలుసుకుందాం... సీఎం రిలీఫ్ ఫండ్ :-సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఏదైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి (హాస్పిటల్లో కనీసం ఒక్క రోజైనా అడ్మిట్ అయి ఉండాలి) చేయించుకున్నప్పుడు, హాస్పిటల్ వారిచ్చే డిశ్చార్జి సమ్మరి ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేసుకుంటే, చికిత్సకు ఆయిన మొత్తం లో 40 శాతం వరకు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఎన్ని లక్షల బిల్లు అయినప్పటికీ గరిష్టంగా రూ.60 వేలు మాత్రమే మంజూరు చేస్తున్నారు. ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) : ఎల్ఓసి అనేది ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకయ్యే ఖర్చు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చే హామీ పత్రం.ఎల్ఓసి అనేది ఎవరికైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి అవసరమున్నప్పుడు, బాధితుల దగ్గర ఒక్క రూపాయి కూడా లేనప్పుడు రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల సిఫారసు తో ఇచ్చేదే ఎల్ఓసి. ఎల్వోసీ ద్వారా నగదు లేకుండానే ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందుతుంది.ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్ ) దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే తెలంగాణ ప్రభుత్వం స్వీకరించనున్నది. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం సచివాలయంలో ప్రారంభించారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.గతంలో ఈ నిధులు పక్కదారి పట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇకముందు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.గత సంవత్సరం జూలై 1 నుంచి ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తుదారుడి బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది.ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తును ఆమోదించిన తర్వాత పక్కదారి పట్టే అవకాశం లేకుండా చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ముద్రిస్తారు.

# బీసీ రిజర్వేషన్లపై బిజెపి నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేస్తున్న బిజెపి నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ప్రజా పాలన ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ నుండి మొదలు కుల గణన చేసి న్యాయపరమైన చిక్కులు లేకుండా బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ శాసనసభ ద్వారా చట్టం చేసి గవర్నర్ కి పంపించి అక్కడినుండి రాష్ట్రపతికి పంపించడం వరకు వేము చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు.

రాష్ట్రపతి ఆమోదం పొందాల్సిన ఈ బిల్లు పై బిజెపి కడుపులో కత్తులు పెట్టుకొని అలుముకునే ప్రయత్నం చేస్తున్నారు. శాసన సభ లో బీసీలకు రిజర్వేషన్లపై మద్దతు ఇచ్చి ముస్లింల పేరు మీద అడ్డుకుంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తప్పులు ఉంటే సవరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదింపజేయాలి. బీసీ లకు న్యాయం చేయాలి. బలహీన వర్గాల వ్యతిరేకి రామచంద్రరావు చేసే ధర్నాలు మీరు పాల్గొని మీరు కూడా బలహీన వర్గాల వ్యతిరేకి గా మారుతున్నారు. బిజెపి నేతలు బీసీలు రిజర్వేషన్లు సాధించాలనుకుంటే ఈ ధర్నా ఢిల్లీలో చేయాలి ప్రధాని మోడీని ఒప్పించండి. ఈ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని భావిస్తుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో జేఏసీ ఏర్పాటు చేసుకొని రాష్ట్రాన్ని సాధింకున్నామో ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయడానికి బీసీ సంఘాలు మేధావులు కదలాలి. రేపు 4 తారీఖు అందరం ఢిల్లీ వెళ్దాం రండి మన రిజర్వేషన్లు సాధించుకుందాం. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ధర్నా చేయాల్సింది హైదరాబాద్ లో కాదు ఢిల్లీ లో చేయాలి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధర్నా చౌక్ లో కూర్చుంటున్నారు. మీరు ప్రధాన మంత్రి కి ఒక్క మాట చెప్తే తెలంగాణ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయి. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు పక్కా బీసీ ల వ్యతిరేకి. కామారెడ్డి డిక్లరేషన్ నుండి కుల గణన , బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతి పంపేవరకు వేము మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామన్నారు.ముస్లిం ల పేరు చెప్పి రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని అలుముకున్న విధంగా బీజేపీ నేతలు చూస్తున్నారు. తెలంగాణ యావత్ బీసీ నేతలు,కుల సంఘాలు ఐక్యం కావాలి మన హక్కుల కోసం కోట్లడాలి సాధించుకోవాలి.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత

వరంగల్, ఆగస్టు 2,

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించనున్నట్లు తెలుస్తోంది.నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

# బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 2,

బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారం రాత్రి వరకు అవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సులో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్?కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. దీనిలో మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4 క్రెడిట్లకు మినహాయింపును ఇచ్చారు. అంటే 164లో 160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవచ్చు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సు నుంచి బయటికి వెళ్లాలని అనుకుంటే అవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్? బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల (మూక్స్)ను స్టూడెంట్స్? ముందస్తుగానే పూర్తి చేసుకునే అవకాశం ఇచ్చారు. పర్యావరణశాస్త్రం, భారతీయ జ్ఞాన పద్ధతులు, భారత రాజ్యాంగం కోర్సులకు క్రెడిట్ ఇస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒక సెమిస్టర్ ఎగ్జామ్? రాయలేకపోయిన స్టూడెంట్స్? తిరిగి పరీక్ష రాసుకునేందుకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ప్రవేశపెట్టనున్నారు.ప్రతి కోర్సులో మైనర్ ప్రోగ్రామ్‌లు జత చేశారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం నుంచే పరిశ్రమల స్థాపన దిశగా స్టూడెంట్స్?ను ప్రోత్సహించేలా స్టార్టప్‌లతో పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. గణిత ప్రయోగశాలలు సైతం ఏర్పాటు చేయనున్నారు.విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం : తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల హైదరాబాద్?లోని జేఎన్?టీ యూనివర్సిటీ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. జర్మనీలో ఇంజినీరింగ్, ఎం.ఎస్. చేయడానికి, డ్యూయల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్? ఇంజినీరింగ్ కోర్సులను అందించేందుకు జర్మనీలోని రెండు విశ్వవిద్యాలయాలతో జూన్ 20 న జేఎన్?టీయూ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు.బాడెన్ ఊటెన్ బర్గ్‌లోని కేఎఫ్ఆర్ యూనివర్సిటీ, హాసెన్ రాష్ట్రంలోని కాసెల్ యూనివర్సిటీ ప్రతినిధులతో జేఎన్టీయూ ఉపకులపతి టి.కిషన్ కుమార్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇంజినీరింగ్, ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు జేఈఈ మెయిన్స్, ఎప్‌సెట్‌లలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు, సీబీఎస్‌సీ 12వ తరగతిలో అత్యుత్తమ జీపీఏ కలిగిన విద్యార్థులే అర్హులని రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు ఈ మేరకు వెల్లడించారు.

# ప్రజా క్షేత్రంలోకి మీనాక్షి

హైదరాబాద్, ఆగస్టు 2,

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలో కొన్ని ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో పాద యాత్ర, శ్రమదానం పేరుతో పర్యటిస్తున్న సందర్భంగా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో కొన్ని గ్రామాలలో ప్రజలతో ఈ పర్యటనలో భాగంగా మాట్లాడి, పార్టీ పరిస్థితీ, ప్రభుత్వ పనితీరు, కాంగ్రెస్ పార్టీ విధానాలకు సంబంధించి గ్రౌండ్ లెవెల్లో ఫీడ్ బయటకు తీసుకుంటున్నారు. ప్రజల మనోభావాలు, వారి సమస్యలు, అందుకు ప్రతిగా పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆమె నిశితంగా పరిశీలించే అవకాశాలున్నాయి. ఈ పర్యటన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జిగా బాధ్యతలు తీసుకున్న తరువాత పార్టీని క్రమశిక్షణలో నడుపుతున్న ఒక నాయకురాలిగా ఒక ప్రత్యేక ఇమేజ్ తెచ్చుకున్నారు. జూలై 31న పరిగిలో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఆగస్టు 2న నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, ఆగస్టు 3న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ లో ఆగస్టు 4న కరీంనగర్ జిల్లాలోని చొప్పదండిలో ఆగస్టు 5న వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటలో ఆమె పర్యటిస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఒక కమిటీ వేశారు. పార్టీని బలోపేతం చేసే దిశలో ఆమె చేస్తున్న పాదయాత్ర హాట్ టాపిక్ గా మారింది. ఈ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీలో ఒక ఉత్సాహాన్ని నింపుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు.విపక్ష నేతలు మాత్రమే పాదయాత్ర చేసి, ప్రజల్లో తాము ఉన్నామని భరోసా ఇవ్వడమే కాకుండా, ప్రత్యక్షంగా వారి సమస్యలు తెలుసుకోవడానికి చేశారు. ఎన్నికల ముందు పాదయాత్ర చేసిన వారికి ప్రజలు పట్టంకట్టిన చరిత్ర ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ లో చూశాం.కానీ ఈ పాదయాత్రకు ఒక ప్రాముఖ్యత ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కేవలం పదవే పరమావిధిగా ఎప్పుడూ అదే కోణంలో ఆలోచించే నాయకులు, వారికి చెందిన చానళ్లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతున్నారు.ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందన ఎలా ఉంది. ప్రజలు ప్రజా ప్రభుత్వ తీరుపై ఏ విధంగా స్పందిస్తున్నారు. ఇంకా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందనే విషయాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం ఒక శుభ పరిణామం. ఈ పాదయాత్ర మూలంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుంది. కేవలం ఎన్నికల సమయంలో చేసిన పాదయాత్ర అధికారాన్ని అందిస్తుందని అనుకోవచ్చు కానీ, ఇలాంటి సమయంలో పాదయాత్ర ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజాపాలన ఎలా ఉందని ప్రజల నుంచి తీసుకునే ఫీడ్ బ్యాక్ తో పార్టీ ఎలాంటి నిర్ణయాలు భవిష్యత్తులో తీసుకోవచ్చని తెలిసిపోతుంది.అలాగే పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తుందని అనడంలో సందేహం లేదు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్వహించిన "జనహిత పాదయాత్ర" కు విశేష స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలోటీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.అధికారంలో ఉండి పాదయాత్రలు చేయడమేంటని విమర్శిస్తున్న వారికి ఈ విధంగా జవాబిచ్చారు. ప్రజలతో మమేకమయ్యేందుకే ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఎంత వరకు చేరుతున్నాయి, రాబోయే రోజుల్లో ఇంకేం చేయాలి అని ప్రజలనే అడిగి తెలుసుకోవాలనేదే తమ సంకల్పమని తేల్చి చెప్పారు. అడుగడుగున ఆమె ను ప్రజలు ఆదరిస్తున్న తీరు ప్రజల్లో కాంగ్రెస్ పై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది.

# తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్ర ? శ్రమదానం

జోగిపేట

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు (ఎమ్మెల్సీ) మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ "జనహిత" పాదయాత్ర మొదటి విడత మూడో రోజు కార్యక్రమంలో భాగంగా జోగిపేట నెహ్రూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలలో పరిశుభ్రత పనుల్లో స్వయంగా పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజ నర్సింహ, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రమదానం ద్వారా ప్రజల్లో సేవాభావం పెంపొందించాలన్నదే లక్ష్యమని నేతలు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి గడ్కారి

తిరుమల

కేంద్రమంత్రి నితిన్ గడ్కారి శ్రీవారి దర్శనార్థం శుక్రవారం రాత్రి తిరుమల చేరుకున్నారు. శనివారం ఉదయం నైవేద్య విరామ సమయంలో దర్శించుకున్నారు. దర్శనం అనంతరం కేంద్ర మంత్రి కి ఆలయంలోని రంగనాయక మండపంలో అధికారులు తీర్థ ప్రసాదాలు అందచేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.వేద పండితులు వేద ఆశీర్వచనం అందచేశారు. ప్రజలంతా స్వామి వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండి దేశం పురోభివృద్ధి చెందాలని స్వామివారిని కోరుకున్నట్టు దర్శనానంతరం ఆలయం వెలుపల గడ్కరీ వెల్లడించారు.

# తిరుమలలో సినీ ప్రముఖులు

తిరుమల

తిరుమల శ్రీవారిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు ఈరోజు ఉదయం సమయంలో సంగీత దర్శకుడు తమన్, నటులు సుహాస్, ఆది, ప్రముఖ డ్రమ్స్ కళాకారుడు శివమణి తదితరులు దర్శించుకున్నారు.. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వారికి అధికారులు దర్శన తీ ర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు

# జాతీయ జూనియర్ మహిళల ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

కాకినాడ

కాకినాడ జిల్లాలో జిల్లా అధికార యంత్రాంగం,హాకీ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వ హించడం జరుగుతుందని..జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్ -2025 పోటీలు కాకినాడ జిల్లా క్రీడామైదానం వేదికగా అట్టహాసం గా ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్,ఎస్పీ బిందుమాధవ్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం,పెద్దాపురం, కాకినాడ రూరల్ శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప,పంతం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు..ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాకినాడ పట్టణం అనేక పేరు ప్రత్యేకలతో అత్యంత సుందరమైనద్నారు. 12 రోజులు పాటు జరిగే ఈ పోటీలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వివిధ శాఖల అధికారులతో ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడా జట్టుల సహాయకులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు..

# లపోలీసు ఫలితాల్లో శ్యామ్ ఇన్సిట్యూట్ విజయభేరి

కాకినాడ

ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో కాకినాడ శ్యామ్ ఇన్స్టిట్యూట్ మరోసారి విజయభేరి మోగించిందని ఇనిస్టిట్యూట్ అధినేత జి.శ్యామ్ పేర్కొన్నారు...కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 6014 పోస్టులు కాను నాలుగు వేల 5 మంది పైగా ఇనిస్టిట్యూట్ ద్వారా ఉద్యోగాలు సాధించారన్నారు. సివిల్ కానిస్టేబుల్ విభాగంలో 168 మార్కులతో విశాఖపట్నం చెందిన నానాజీ అదేవిధంగా సివిల్ కానిస్టేబుల్స్ మహిళా విభాగంలో 159 మార్కులతో విజయనగరం చెందిన రమ్య మాధురి స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ఏపీఎస్పీ విభాగంలో కూడా అచ్యుతరావు స్టేట్ ఫస్ట్ ర్యాంకు కైవసం చేసుకున్నామని తెలిపారు..ఈ సమావేశంలో శైలజ శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వీడియోలతో బెదిరింపులు పోలీసులు అదుపులో నిందితుడు

హైదరాబాద్

యువకుడిని బెదిరింపులకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసారు. సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ జులై 29 న ఎన్టీఆర్ మార్క్ సమిపంలో ఐటీ లో పనిచేసే బాధితుడు అతడి కొలీగ్ తో మాట్లాడుతుండగా బెదిరింపులు గురి చేసారు. అసభ్య పదజాలం దుషిస్తూ వీడియోస్ తీస్తూ బెదిరింపులకు గురి చేసారు. వాళ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసామం. సీసీటీవీ ఫోటో ఆధారంగా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. మహమ్మద్ రహీల్ అనే నిందితుడు గుర్తించాం. సోషల్ మీడియా లో హైలెట్ కావడం కోసం వీడియో తీసాడు. నిందితుని పై ఐటి యాక్ట్ సెక్షనస్ నమోదు చేసాం. ఇలాంటి నేరాలు ఎవ్వరు చేసిన ఉపేక్షించేది లేదని ఆమె అన్నారు.

# విద్యార్థులకు తప్పిన ప్రమాదం

వికారాబాద్

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోనీ పెద్దేముల్ మండల పరిధి ఆత్కూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. ఆత్కూరు పాఠశాల ముందు భాగం పైకప్పు ఊడి కింద పడింది. ఈ సమయంలో విద్యార్థులందరూ తరగతి గది లోపల ఉండటంతో ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాలకు మరమ్మతులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అమీన్ పూర్ కాలనీల రోడ్ల కోసం బీజేపీ ధర్నా

సంగారెడ్డి జిల్లా :

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు బాగు చేయాలని బిజెపి అమీన్ పూర్ మున్సిపల్ అధ్యక్షులు ఈర్ల రాజు ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. పటేల్ గూడ పరిధిలో పలు కాలనీలలో రోడ్లు గుంతలమయం కావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్లు బాగు చేయాలని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడా సర్కిల్లో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈర్ల రాజు, మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పటేల్ గూడా లోని పలు కాలనీలలో రోడ్ల సమస్యలు త్వరగతినా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు ఇంటి టాక్సీలు కట్టినప్పుడు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులది అన్నారు. వెంటనే రోడ్డు బాగు చేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ నాయకులు, పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఛలో గోవా..పోస్టర్ ఆవిష్కరణ...

కమాన్ పూర్ కమాన్ పూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంముందు శనివారం ఈ నెల 7న గోవా రాష్ట్రం లో అఖిల భారత జాతీయ ఓబీసి 10వ మహాసభ " ఛలో గోవా " పోస్టర్ ను మంథని నియోజకవర్గ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిసి నాయకులతో కలసి పోస్టర్ ఆవిష్కరణ చేసారు.అనంతరం బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, గత రెండున్నర దశాబ్దాలుగా బీసీలకు కోసం సర్వస్వం త్యాగం చేసి ఉద్యమం ఊపిరిగా బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళుతున్న మన బీసీల సార్ అది జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో మనం పోరాడి వెనక విజయాలు సాధించారాని, బిసి రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ డే సందర్భంగా ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో.. అఖిలభారత మేమెంతో.. మాకంతా.. హలో బిసి.. ఛలో గోవా కు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, తాటికొండ శంకర్, కొట్టె భూమయ్య, మచ్చగిరి రాము, గుర్రం లక్ష్మీమల్లు, బొమ్మగాని అనిల్, కమ్మగోని మల్లయ్య, పోల్దాసరి సాయికుమార్, మట్ట నర్సయ్య, కాస రవి, రాంచందర్, మానుక ఓదెలు, సుంచు శ్రీను, అనవేన అశోక్ లు పాల్గొన్నారు.

# శ్రీశైలం లో దోమల నివారణకు డ్రోన్ ద్వారా మందు పిచికారీ

శ్రీశైలం ఆత్మకూరు తాలూకా పరిధిలోని శ్రీశైలం లో శుక్రవారం రోజున కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదికారి ఆదేశాల మేరకు కాలానుగుంగా సమాజంలో సంబవించేటటువంటి దోమల ద్వారా వచ్చే భయకంరమైన మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికెంగున్య, మెదడు వాపు వంటి వ్యాధులనివారణ కొరకు సర్వసాధారనంగా ఏంటిలార్వల్ ఆపరేషన్, అంబెట్ స్ప్రేయింగ్, పవర్ స్ప్రేయింగ్ ద్వారా నిర్వహిస్తారు.

# రైతులకు అండగా మోదీ ప్రభుత్వం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ని రైతు వేదికలో పియం కిసాన్ సమ్మన్ నిధి 20వ విడత ద్వారా రూ 20500 కోట్లు నిధుల కేటాయింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి గంగా పురం కిషన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి హజరయ్యారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ రైతు అకౌంట్ లలో నిధులను సమకూరుస్తున సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మోదీ సందేశంలో పూర్తిగా వివరించడం జరిగింది. దేశంలో జరిగిన అనేక విషయాలను మోడీ వివరించారు. మన దేశం ఈ నాలుగవ అతి పెద్ద ఆర్థిక దేశం గా ఎదిగింది. భారత్ దేశం ఆర్థికంగా ఎదగండం ఏంటి మిగతా దేశాలు ఆలోచిస్తున్నాయని అన్నారు.

మనం అభివృద్ధి చెందుతుంటే అనేక అభివృద్ధి చెందిన దేశాలు జీర్ణించుకోలేక పోతున్నారు. కరోనా కు మందు తయారు చేసి ఉచితంగా వ్యాక్సిన్ ప్రపంచ దేశాలకు పంపడం జరిగింది. గతంలో ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రపంచ దేశాల వైపు మనం చూసే పరిస్తితి ఉండే కానీ ఇప్పుడు భారత్ ఆ స్థితిలో లేదు. పాలను ఉత్పత్తి లో మనం ముందు ఉన్నాము. భారత్ కు వ్యతిరేకంగా మన వల్లే మాట్లాడుతూ ఉన్నారు. మన బడుగు బలహీన వర్గాలు కోసం అందరం పనిచేయాల్సిన పరిస్థితి. ధాన్యం కొనులుగులోలుకు కేంద్ర ప్రభుత్వం నుండే నిధులను ఇవ్వడం జరుగుతుంది. కేద్రం 26 వేల కోట్లా రూపాయలు ఖర్చు చేస్తుంది. ఎరువుల ధర పెరగని దేశం మన భారత దేశం. 2600 రూపాయలు యురియాకి కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. కిసాన్ సమ్మన నిధి ప్రతి నాలుగు నెలల ఒకసారి పంట కోసం డబ్బులు వేయడం జరుతుంది. కిషన్ క్రెడిట్, పంటల సమగ్ర భీమా పథకం ,రైతు సంక్షేమ కోసం మోడీ కృషి చేస్తున్నారు. పొదుపు సంఘాలకు ఎలాంటి ఆలస్యంగా కల్గకుండా రుణాలను ఇవ్వాలని అదేశించడం జరిగిందని అన్నారు.

గ్రామ గ్రామానికి కేద్రం నిధులు నుండి రోడ్డులను వేయడం జరుగుతుంది. మన రాష్ట్ర మిగులు బడ్జెట్ గా ఉండినది...కానీ ఇప్పుడు అంధకారంలో కి మారిందిఅని అప్పులు ఇవ్వకపోతే విద్యుత్ బిల్లులు కట్టలేని స్థాయికి వచ్చింది. మన దేశ ఆర్థిక వ్యవస్థకు రైతును కాపాడే బాధ్యత మందే. వర్షపు నీరును కాపాడి భూగర్భ జలాలను కాపాడుకోవాలి. వ్యవసాయ లో మార్పులు ఎంతో అవసరం ఉంది,పంట మార్పిడి చేద్దాం. అలాంటప్పుడు ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు కల్పిస్తుందని అన్నారు

==============================

# అర్హతకు బట్టి రేషన్ కార్డు మంజూరు: మంత్రి పొన్నం

హైదరాబాద్

హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ముషీరాబాద్ నియోజకవర్గంలో కనీష్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,కార్పొరేటర్లు , అంజన్ కుమార్ యాదవ్,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మీ ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం. గత 10 సంవత్సరాలుగా కొత్తగా పెళ్లి అయిన ,కొత్తగా పేర్లు నమోదు చేసుకునే వారికి రేషన్ కార్డులు రాలేవు. హైదరాబాద్ లోని 15 నియోజకవర్గాల్లో 55 వేల రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం . ఇంకా లక్షా రేషన్ కార్డులు వెరిఫికేషన్ నడుస్తుంది.

రేషన్ కార్డులు ప్రక్రియ అవసరాన్ని బట్టి నిరంతరం కొనసాగుతుంది.. కొత్తగా పెళ్లి అయిన..కొత్తగా పుట్టిన వారికి రేషన్ కార్డులు అందిస్తున్నాం.. హైదరాబాద్ నగరంలో మొన్నటి వరకు ఆషాఢ మాసం బోనాలు పండగ జరిగింది..ఇప్పుడు శ్రావణ మాసంలో రేషన్ కార్డుల పండగ జరుగుతుందని అన్నారు.

హైదరాబాద్ లోని 15 నియోజకవర్గాల్లో 55 వేల కొత్త రేషన్ కార్డుల పండగ జరుగుతుంది.. ఇది పెద్ద సామాజిక మార్పు. రేషన్ కార్డు కు సంబంధించి గతంలో దొడ్డు బియ్యం ఇచ్చే పరిస్థితుల్లో ఇబ్బందులు ఉండేవి. ఇప్పుడు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తున్నాం. పెద్దలకు మాత్రమే పరిమితమైన సన్న బియ్యం ప్రతి పేదవాడు తినేలా సన్న బియ్యం ఇస్తున్నాం.. మీలో మార్పు కనిపించాలని అన్నారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా,రైతు రుణమాఫీ, సన్న వడ్ల కి 500 బోనస్, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం, హాస్టల్ లలో మెస్ చార్జీలు పెంచిన ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. ఇటీవల 200 కోట్ల మంది మహిళలకు ఆర్టిసి లో ఉచితంగా ప్రయాణం చేశారు.. 6800 కోట్లు విలువైన ఉచిత ప్రయాణం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలుకు ప్రత్యేక పథకాలు , సున్నా వడ్డీకి రుణాలు అందిస్తున్నాం. హైదరాబాద్ లో ఫ్లై ఓవర్ లు ,రోడ్లు, డ్రైనేజీ లు అన్ని నిర్మిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఎక్స్ రోడ్డులో లని చేసే వారికి కొల్లూరు ఇల్లు నిర్మించింది. పనిచేసే చోటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ప్రభుత్వం తరుపున అందాల్సిన ఏ కార్యక్రమైన కొనసాగిస్తున్నాం. .ఒకటో తారీకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. అర్హతను బట్టి రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నామని అన్నారు.

# మంథని కవయిత్రికి సినారె సాహిత్య పురస్కారం -నేడు హైదరాబాద్‌లో అవార్డు ప్రదానం

మంథని

ప్రముఖ కవయిత్రి అరుణ నారదభట్ల ప్రతిష్ఠాత్మక సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ మహాకవి సినారె కళాపీఠం ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. సినారె 94 వ జయంతి సందర్భంగా ఈనెల 3న ఆదివారం అరుణకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన అరుణ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆమె ఇప్పటికే రెండు వచన కవితా సంపుటాలను వెలువరించారు. 2016లో ఇన్నాళ్ల మౌనం తర్వాత, 2022లో లోపలి ముసురు పేరుతో కవితా సంపుటాలను ప్రచురించారు. మరో వచన కవితా సంపుటి ముద్రణకు సిద్ధంగా ఉంది. నా అమర్ నాథ్ యాత్ర పేరుతో ఒక ట్రావెలాగ్‌ను ఆమె వెలువరించారు. పద్య రచనలోనూ ఆమెది అందెవేసిన చేయి. 500కు పైగా అంశాలపై ఆమె ఛందోబద్ధ పద్యాలు రచించారు. అనంత ఛందస్సౌరభాలు శీర్షికన వెలువడిన పద్య సంకలనంలో వంద వృత్తాలతో వంద మంది కవుల పద్యాలు ఉండగా వాటిలో అరుణ పద్యాలకూ చోటు దక్కింది. వచన కవిత్వంలో ఆమెది ప్రత్యేకశైలి. ప్రకృతికి సంబంధించిన అంశాలు, తాత్విక, సామాజిక అంశాలు, మానవ సంబంధాలు, టెక్నాలజీ పరుగులో మారుతున్నజీవన విధానాలపై ఆమె లోతైన కవితలు రచిస్తుంటారు. అనేక పత్రికల్లో ఆమె రాసిన కవితలు అచ్చయ్యాయి. అరుణ భర్త ఎం.నారాయణ శర్మ ప్రముఖ సాహిత్య విమర్శకులు. అరుణ సినారె పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సమైక్య సాహితీ సహా పలు సాహితీ సంస్థలు హర్షం ప్రకటించాయి. పురస్కారాలు...అరుణ నారదభట్ల ఇప్పటికే ఎన్నో పురస్కారాలు పొందారు. 2023లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి విశిష్ట



మహిళా పురస్కారాన్ని అందుకున్నారు. 2024లో ఖమ్మం ఈస్తటిక్స్ వారి అవార్డును స్వీకరించారు. అదే సంవత్సరం అక్టోబరులో రొట్టె మాకు రేపు పురస్కారం పొందారు. తాజాగా మహాకవి సినారె కళా పీఠం వారి సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ తుర్కయాంజల్ లోని బీఆర్ కన్వెన్షన్ హాలులో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రఖ్యాత కవులు నందిని సిధారెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి , నేటి నిజం పత్రిక సంపాదకులు బైస దేవదాస్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొననున్నారు.

# కవిత నిరాహారదీక్ష పోస్టర్ ను ఆవిష్కరించిన విద్యార్థి నేతలు

హైదరాబాద్తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో నిర్వహించనున్న 72 గంటల నిరాహారదీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. నిరహార దీక్ష పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద తెలంగాణ జాగృతి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి అన్ని కుల సంఘాలను ఐక్యం చేసిందన్నారు. నాలుగు ఐదు ఆరు ఏడు తారీఖులలో ఇందిరాపార్క్ వేదికగా 72 గంటల నిరవధిక నిరాహార దీక్షకు నిర్వహించనున్నారని కాబట్టి తెలంగాణలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు ఉద్యమకారులు బీసీలకు జరుగుతున్నటువంటి ఈ ద్రోహాన్ని ప్రశ్నించే క్రమంలో కవితక్కతో గొంతు కలిపి సంఘీభావంగా విచ్చేసి దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేశారు..

# రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సంయుక్త సర్వే చేయాలి కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, రెవెన్యూ, అటవీభూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో రెండు శాఖల అధికారులు సంయుక్త సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారణకు ఐడిఓసి కార్యాలయంలో కాటారం, మల్హర్, మహా ముత్తారాం, మహాదేవపూర్, పలిమేల మండలాలలో నెలకొన్నరెవెన్యూ, అటవీ శాఖల భూ సమస్యలపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో అటవీ, రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం వల్ల భూముల వివాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు ఇరువురు శాఖల అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలానికి చెందిన వివాదాస్పద భూముల వివరాలను సమగ్రంగా విశ్లేషించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే స్థలాన్ని సందర్శించి భౌగోళిక పరంగా పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఎఫ్డిఓ సందీప్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7న జరిగే వికలాంగుల సన్నాహా సమావేశ సదస్సుకు హాజరు కావాలి...

జమ్మికుంట, జమ్మికుంట పట్టణంలో శనివారం రోజు వికలాంగుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ రోజున పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, మన హుజురాబాద్ కు రానున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని యావత్ పెన్షన్ దారులు అయినటువంటి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు కండరాల క్షీణత పెన్షన్ వారు అందరూ హుజురాబాద్ లో జరుగు సన్నాహా సమావేశా సదస్సుకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గతంలో 2000 ఉన్న పెన్షన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వృద్ధులకు మహిళలకు 4000 వికలాంగులకు 6000 చొప్పున పెన్షన్స్ పెంచుతామని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని నమ్మబలికారు కానీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్ ఊసేత్తడం లేదు అందులో భాగంగా ఈనెల 7వ తేదీ రోజున హుజురాబాద్ సాయి రూప గార్డెన్ లో జరుగు సన్నాహక సమావేశ సదస్సుకు వృద్ధులు వికలాంగులు బీడీ కార్మికులు వితంతువులు పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ అంబాల రాజు మాదిగ, మిలో ఇశ్చార్జి, మిట్పపల్లి రాజేష్.వి హెచ్ పి ఎస్ ఇంచార్జ్ ముత్యాల రంగయ్య, శనిగరపు రమేష్, మార్త కొమురయ్య, ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గుండ్ల నాని మాదిగ పాల్గోనారు.

# సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

తుగ్గలి: కర్నూలు జిల్లాలో ఈనెల 9,10,11వ తేదీలలో జరిగే 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని తుగ్గలి మండలంలో సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ ఆధ్వర్యంలో మండల సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను శుక్రవారం రోజున విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నబి రసూల్ హాజరై భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిత్యం పోరాటం చేస్తుందని,అనేక ఉద్యమాలు చేపట్టి భూములు లేని నిరుపేదలకు భూములు పంచిన చరిత్ర అని ఆయన కొనియాడారు.భవిష్యత్తులో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందని మండల కార్యదర్శి సుల్తాన్ పిలుపునిచ్చారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో అమ్మవారి జన్మదిన వేడుకలు..



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఆగస్టు02:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 7 గురువారం నుండి 9 శనివారం వరకు మూడు రోజులపాటు శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేష్ గుప్త, బ్రహ్మాండ్ల పల్లి మురళీధర్లు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకల కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7 గురువారం ఉదయం కలశ స్థాపన, గణపతి పూజ, పుణ్యాహవాచనం తో పూజలు ప్రారంభమై రుద్ర హెూమం, లలిత హెూమం 8 న శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఉదయం 8 గంటలకు, ఉదయం 10 గంటలకు రెండు బ్యాచ్లుగా వరలక్ష్మీ వ్రతములతో పాటు ఉదయం,రుద్ర హెూమం ఉద్యాపన వ్రతం,సాయంత్రం లలితా హెూమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 శనివారం రాఖీ పౌర్ణమి అమ్మవారి జన్మదిన సందర్భంగా తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకములతో పాటు ఉదయం 10 గంటలకు రాఖీ ఉత్సవం, ఉద్యాపన వ్రతం, వడి బియ్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం అమ్మవారికి నామకరణ మహెూత్సవం, పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించి పూర్ణాహుతితో జన్మదిన వేడుకలు పరిసమాప్తి చేయనున్నట్లు తెలిపారు శ్రావణమాసం సందర్భంగా శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాలు ఉదయం 9 గంటలకు మంగళ గౌరీ దేవి వ్రతాలు, అన్ని శుక్రవారంములు సాయంత్రం వైభవలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాష్ రావు, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, తాళ్లపల్లి రామయ్య, దేవరశెట్టి సోమయ్య, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్ లో ఘనంగా హౌస్ ప్రారంభ వేడుకలు

కరీంనగర్

స్థానిక అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లో హౌస్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పారమిత పాఠశాలల చైర్మన్ డా॥ ఈ .ప్రసాదరావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు గృహాల వారిగా పతాక ఆవిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం, అద్భుతమైన మార్చ్ పాస్ట్తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం హౌస్ ప్రారంభ వేడుకలు లలో భాగంగా విద్యార్థులను ధ్యానచంద్ , ఆర్యభట్ట, సి.వి.రామన్ , చాణక్య గృహాలుగా విభజించి , ఈ గృహ ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా చైర్మన్ డా॥ ఈ.ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమూహచేతన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందనీ, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది బాగా దోహద పడుతుందని పారమిత పాఠశాలల్లో గత 30 ఏళ్లుగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నాం అని పేర్కొన్నారు. హెడ్ బాయ్ ,హెడ్ గర్ల్ ప్రతీ గృహానికి క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్, అసెంబ్లీ , సిసిఏ,స్పోర్ట్స్ క్యాప్టెన్ లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారనీ, ఈ గృహాలలోని విద్యార్థులు బృందాలు గా ఏర్పడి సాంస్కృతిక అంశాలు,క్రీడా అంశాలలో పోటీ పడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన , వి.యు.యం.ప్రసాద్ , వినోద్ రావు ,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ హౌస్ కన్వీనర్ కె.శ్రీనివాస్ ,పి.ఈ. టీ లు జెట్టి శ్రీనివాస్ ,టి.శ్రీధర్ ,అశోక్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పత్తికొండ లో అన్న క్యాంటీన్ కు ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ భూమి పూజ

పత్తికొండ పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో 65లక్షల నిధులతో ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా 5 రూపాయలకే ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం అందించాలన తపనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ అన్నారు. పత్తికొండ పట్టణంలోని గ్రామ పంచాయితీ సమీపంలో అన్న క్యాంటీన్ కు ఎంఎల్ఏ కే ఈ శ్యాం కుమార్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తెరిచేందుకే అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకు టిఫిన్ ఐదు రూపాయలకు భోజనం అందిస్తున్నామన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఫ్రెండ్ షిప్ డే జోష్..







ఖమ్మం (భారత శక్తి ) ఆగష్టు 02:స్నేహబంధం విశిష్టతను తెలియజేస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు. పాఠశాల చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని మురిసిపోయారు. తమ మిత్రులకు మిఠాయిలు తినిపిస్తూ స్నేహ బంధాన్ని, ఆత్మీయతను చాటిచెప్పారు. పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకల్లో సంబురంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పురాణాల కాలం నుండి స్నేహబంధానికి విశిష్టత ఉందని తెలిపారు. ధనిక,పేద, కుల,మత,వర్గ బేధాలు లేకుండా స్నేహబంధం ఔన్నత్యాన్ని చాటి చెప్తున్నారు అని తెలిపారు. పూర్వకాలంలో శ్రీకృష్ణుడు- కుచేలుడు,దుర్యోధనుడు-కర్ణుడు తదితరుల స్నేహాలు ఇప్పటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సోషల్ మీడియా యుగంలోనూ స్నేహబంధాలు పదిలంగా, రెట్టింపుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నప్పుడు వ్యక్తులకు మొదట గుర్తుకొచ్చే బంధం స్నేహితులేనని, ఈ స్నేహాలు చిరకాలం,జీవితాంతం మనుగడ సాగిస్తూనే ఉంటున్నాయని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థుల్లో స్నేహ బంధాల విలువలను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని, దీని ద్వారా చిన్నతనం నుండే ఫ్రెండ్షిప్ విలువ తెలుసుకొని భవిష్యత్తులో మిత్ర బంధాన్ని కొనసాగిస్తూ ఆత్మీయంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాల ఏర్పాటు

## -కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

## -పలు డివిజన్ లలో పర్యటించిన కమిషనర్

కరీంనగర్

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని పలు డివిజన్ లలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యటించారు. శనివారం 10,11 డివిజన్ లకు చెందిన వార్డు కార్యాలయాలను సంధర్శించి తనిఖీ చేశారు. సంబంధిత డివిజన్లకు చెందిన వార్డు కార్యాలయంలో నిల్వ చేసినా ఫర్నిచర్ సామాన్లను తొలగించి వాడుకలోకి తీస్కరావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 11 డివిజన్ పరిదిలోని న్యూ శ్రీనగర్ కాలనీలో నగరపాలక సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన చిల్డ్రన్స్ పార్కును తనిఖీ చేసి పరిశీలించారు. మరో వైపు 12 వ డివిజన్ లో వార్డు కార్యాలయ భవనం తో పాటు 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలో ఏర్పాటు చేస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య శాల అధునీకరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మహిళా సంఘ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సంధర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సప్తగిరి కాలనీ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంకు సొంత భవనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధునీకరణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సప్తగిరి కాలనీ మహిళా భవనంలో మరో వార్డు సంబంధించిన ఆఫీసును ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీస్కోవాలని అన్నారు. 11,12 డివిజన్లలో కూడ వార్డు కార్యాలయాలను వాడుకలోకి తేవాలని కోరారు. న్యూ శ్రీనగర్ కాలనీలో గల చిల్డ్రన్స్ పార్కులో చెడిపోయిన వాటర్ ఫౌంటెన్, జిమ్ము పరికరాలను మరమ్మతు చేసి ప్రజలకు వాడుకలోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కులో ఎలాంటి చిన్న చిన్న మరమ్మతులు ఉన్న వాటిని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పోరేటర్ బుచ్చిరెడ్డి నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# నిరాశ్రయ వృద్ధునికి కొండంత భరోసా

రామగుండం :

గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన కోదండ రామాలయం, సింగరేణి ఏరియా హాస్పిటల్ ఎదురుగా నిరాశ్రయుడైన 80 ఏళ్ల కురువృద్ధుడు మల్లయ్య ఎలాంటి దిక్కు లేక మొక్కజొన్న పొత్తులు కాల్చి అమ్ముకొని జీవనం పోషించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా కురువృద్ధుడు మల్లయ్య ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తన జీవనోపాధికి కంకుల అమ్ముకుని జీవిస్తున్న దీన పరిస్థితిని అర్థం చేసుకొని పలువురు పుర ప్రముఖుల మధ్య శనివారం ఎండకు వానకు రక్షణగా తన మొక్క జొన్నపొత్తుల అమ్మకనీ విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తద్దనే సదుద్దేశంతో పెద్ద గొడుగును అందజేశారు. ఈ సందర్భంగా వారు 80 ఏళ్ల కురువృద్ధుడు పడుతున్న జీవన ఉపాధి విషయంలో ఇబ్బందులను తెలుసుకున్న భరోసా నసీమా ద్వారా కోదండ రామాలయంలో కొలువై ఉన్న ఆ దేవుడే సంకల్పించి కురువృద్ధుడు మల్లయ్యకు గొడుగు అందజేయించాడని, ఆ దేవుడు నిసహాయులకు చేసే సేవ రూపంలోనే ఉన్నాడని, నిస్సహాయులకు సేవలందిస్తున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వారు మరింత ముందుకు వెళ్లాలని, ఆ కోదండ రాముని దయతో భరోసా స్వచ్ఛంద సంస్థ వారికి ఆర్థిక వనరులు చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమాతో పాటు సంఘ సేవకులు కటుకు ప్రవీణ్, బొల్లం మధుబాబు, కళ్యాణ్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే 'ఆపరేషన్ సింధూర్' : తమ్మినేని వీరభద్రం

కొత్తగూడెం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్పై చేసిన దాడిని బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుందని, పెహల్గాం దాడిలో పాల్గొన్న వాళ్లలో ఎంత మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపారో కేంద్ర ప్రభుత్వం చెప్పలేకపోతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ పై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం వద్ద సరైన సమాధానం లేదన్నారు. ప్రధాని మోదీ తన అనుకూల మీడియాతో ప్రపంచానికి అబద్ధాలు వల్లెవేశారని కానీ అంతర్జాతీయ ఛానెళ్లు భారత ప్రభుత్వ మీడియాను అవహేళన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ హిందూ ? ముస్లింలను రెచ్చగొడుతూ వక్ర బుద్ధిని చూపిస్తున్నాయని దుయ్యబట్టారు. భారత్ ? పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రచారం చేసుకుంటుంటే అది నిజామా? అబద్ధమా? అని విపక్ష సభ్యులు అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఇది మోదీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగాట్రంప్ మోదీకి మిత్రుడైనప్పటికీ 25 శాతం టారిఫ్ వేయడంలో వెనుకంజ వేయడం లేదన్నారు. ప్రస్తుతం బ్రిటన్తో జీరో టారిఫ్ తో మోదీ ఒప్పందం చేసుకున్నారని, ఇది భవిష్యత్లో వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, వస్తువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్లో ఓటర్ల తొలగింపు పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని, ఈసీ, బీజేపీ వ్యవహరిస్తున్న తీరును సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని, ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రస్తుతం ఒంటరిగా వెళ్లే ఆలోచనలో ఉన్నామని, అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యత తీసుకోవాలిసీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత ప్లాన్తో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ తో భద్రాచలం కు తీవ్ర ముప్పు పొంచిఉందని, భద్రాద్రి దేవాలయం కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని నిజమైన అర్హులకే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# శ్రావణమాస ఎగ్జిబిషన్ సేల్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి .. ఎల్బీనగర్







(భారత్ శక్తి) ఆగస్టు 2 : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లో నిర్వహించిన %వా%3ఈవెంట్ లో పాల్గొన్న బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి,ఈ కార్యక్రమంలో S3 ఈవెంట్స్ సభ్యులు సబితా రెడ్డి, శ్రీలత, స్వప్న, మరియు మహిళా నాయకురాలు పద్మ రెడ్డి, కవిత రెడ్డి, గీత రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్,BJYM అధ్యక్షులు సురేష్ కుమార్,SC మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ మరియు తదితరులు ఉన్నారు.

# శ్రావణమాస ఎగ్జిబిషన్ సేల్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి ..

ఎల్బీనగర్ (భారత్ శక్తి) ఆగస్టు 2 :

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లో నిర్వహించిన %వా%3ఈవెంట్ లో పాల్గొన్న బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి,



ఈ కార్యక్రమంలో S3 ఈవెంట్స్ సభ్యులు సబితా రెడ్డి, శ్రీలత, స్వప్న, మరియు మహిళా నాయకురాలు పద్మ రెడ్డి, కవిత రెడ్డి, గీత రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్,BJYM అధ్యక్షులు సురేష్ కుమార్,SC మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ మరియు తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి సంజయన్న రాఖీ అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్

కరీంనగర్

మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ విడుదల చేసారు. అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు. మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబందాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబందాలను గుర్తుచేసుకునే విదంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు. కలకాలం నిలిచిబోయే అనుబందాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

====================================

# రెడ్డి రాజుల కాలం లో వెల్లి విరిసిన సాంస్కృతిక వైభవం..








సంగీత, సాహిత్య, నాట్య, శిల్ప కళలలో ప్రావీణ్యత కలవారిని రెడ్డి రాజులు గుర్తించి సత్కారాలు చేసేవారు. విద్వత్సభలు నిర్వహించి, కళాకారులను, పండితులను తమకు తోచిన రీతిలో సన్మానాలు చేసేవారు. వేద, వేదాంగ, పురాణ,ఇతిహాస, కావ్య, నాటక, అలంకార, నీతి, ధర్మ, సాంఘిక, యుద్ధ, శాస్త్ర, శస్త్ర, సంగీత, భారత నాట్యాలు నేర్చిన వారికి, పండితులు, కవులు, శాస్త్రజ్ఞులు, విప్రులు, ఆచార్యులు మొదలగు వారికి గౌరవాదరాలు బాగా లభించేవి. ఆయుర్వేద, వైద్య, ధర్మశాస్త్ర, తర్క, మీమాంస, న్యాయ శాస్త్రాలకు రెడ్డి రాజుల కాలంలో గొప్ప ఆదరణ లభించేది.రెడ్డి రాజుల యుగంలో సాహితీ సాంస్కృతిక సౌరభాల పరిమళాల గుభాలింపు ఎంతో వ్యాప్తి చెందాయి. రెడ్డి రాజులు కవి పండితులను చక్కగా పోషించారు. వారి కాలంలో చిత్రకళలు, శిల్పం, సంగీత, నాట్యాలు ఎంతగానో అభివృద్ధి చెందాయి. రెడ్డి రాజుల యుగంలో సాహిత్యం స్వర్ణ యుగల్లా భాసించింది. ఆ కాలంలో సాహిత్యం వారి అపూర్వ ఆదరణకు నోచుకున్నాయి అంటే వారికి సాహిత్యం పై ఉన్న మమకారం కాక మరో కారణంగా వారు స్వయంగా సాహితీవేత్తలుగా సాహితీస్రష్టలుగా ఉండటమే ఒక విశేషంగా మనం చెప్పుకోవచ్చు. తెలుగు భాష రెడ్డి రాజుల కాలంలో అత్యున్నత స్థాయిని అందుకుంది. అంతేకాక సంస్కృతాంధ్ర భాషలకు పెదకోమటి వేమారెడ్డి కాలం స్వర్ణ యుగంగా పరిఢవిల్లినది. వీరి కాలంలో అవధానాలు, గర్భగోప్య రమ్యత కల అక్షర వన్నె కలిగిన కవితలు, గ్రంథాలు ఎన్నో వచ్చాయి. అష్టభాషా కోవిదులు మాత్రమే రెడ్డి రాజుల ఆస్థానంలో విధ్వంసులయ్యారు. చతుర్వేదాలు, శిక్ష, కల్ప, జ్యోతిష్య, నిరుక్త, వ్యాకరణ, చందశ్శాస్త్రం, మీమాంస తత్వశాస్త్రాలలో ప్రావీణ్యత సంపాదించారు. అంతేకాక ఆనాటి కాలంలో పండితులు సంస్కృతం, తెలుగు, పారసీ, అరబ్బీ భాషల్లో నిష్ణాతులై ఉండేవారు. శ్రీనాథ కవి సార్వభౌముడు పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యాధికారిగా ఉండేవారు. విద్యాధికారిగా కవి పండితులను, కళావేత్తలను ఆయన నియమించేవారు. ఆనాటి కాలంలో పారశీక భాషా ప్రభావం తెలుగు భాష పై ఎక్కువగా ఉండేదని తెలుస్తుంది.

సంగీత సాహిత్య నాట్య కళలకు సమాదరణ

ఆ కాలంలోని పండితులు శక, సింధు, సౌవీర, బర్బర, కరహాట భాషలు కూడా వచ్చినవారు. రామాయణ, భారత, భాగవత ఇతిహాస గ్రంథాలను ఆమూలాగ్రంగా అప్పటి పండితులు అభ్యసించారు. రెడ్డి రాజుల నుండి శ్రీనాథ కవి సార్వభౌముడు, ఆయన శిష్య వర్గం బహుళ ఆదరణ, ప్రశంసలను, మెప్పులను పొందారు. కవుల ఉద్దండ పండితుల సాహితీ సేవలకు మెచ్చి రెడ్డి రాజులు వారికి అగ్రహారాలు కానుకలుగా ఇచ్చారు. సాహిత్యాన్నే కాక సంగీత నాట్యాలను కూడా వీరు సమంగా, సమర్థవంతంగా ఆదరించి పోషించారు. సంగీత నాట్యాచారులను వీరు పెంచి పోషించారు. "కర్పూర వసంతోత్సవాలు" నిర్వహించి ఆనాడు భారత దేశంలోనే ఖ్యాతి గడించారు. ఆనాటి కాలంలో పర్షియా దేశపు నృత్య రీతులను తెలుగు నేలలో బహుళ ఆదరణ పొందాయి. శ్రీనాథుడు ఎర్రా ప్రెగ్గడ కళా ప్రియులు. నిశ్శంక కొమ్మన అనుకవి శివ లీలా విలాసాన్ని రచించాడు. వామన భట్ట బాణుడు సంస్కృతంలో "వేమ భూవరుని చరిత్ర" రాశాడు. కుమారగిరి రెడ్డి "వసంత రాజీయం" అనే నాట్య శాస్త్ర గ్రంథాన్ని, పెదకోమటి వేమారెడ్డి నాట్యశాస్త్రం "సాహితీ చింతామణి"ని రచించాడు. కాటయ వేమారెడ్డి "కాళిదాసు నాటక వ్యాఖ్యలు" రచించాడు. పెదకోమటి వేమారెడ్డి తన నాట్య శాస్త్ర గ్రంథంలో 'మత్తల్లి' నర్తనను వర్ణించాడు. ఇక కుమారగిరి రెడ్డి ఆస్థానంలో 'లకుమ' ఆస్థాన నర్తకి గా ఉండింది. లకుమ నాట్య శాస్త్రంలోని కొత్త రీతులను ప్రవేశపెట్టింది. ఈమె భరతనాట్య శాస్త్ర విశారదగా పేరుపొందింది. రెడ్డి రాజుల కాలంలో భరతనాట్యానికి తోడుగా దేశీయ నృత్యాలు వ్యాప్తిలోకి వచ్చాయి. పేరిణి, జక్కిని, చిందులాటలు నాట్య రీతులు వీటిలో కొన్ని కాహళము, ఢక్కజయగంట భేరి వంటి వాయిద్యాలను నాట్యకారులు ఉపయోగించేవారు.సంగీత, నాట్య, సాహిత్యాలలో ప్రావీణ్యత కలవారిని రెడ్డి రాజులు గుర్తించి తగురీతిలో సత్కరించేవారు. విధ్వత్సభలు నిర్వహించి కళాకారులను పండితులను తమకు తోచిన రీతిలో సన్మానాలు చేసేవారు. వేద, వేదాంగ, పురాణేతిహాస, కావ్య, నాటక, అలంకార, నీతి, ధర్మ, సాంఘిక, యుద్ధ, శాస్త్ర, శస్త్ర, సంగీత, భరతనాట్యాలు నేర్చిన వారికి, పండితులు, కవులు, శాస్త్రజ్ఞులు, విప్రులు, ఆచార్యులు మొదలగు వారికి గౌరవాదరాలు బాగా లభించేవి.

ఆయుర్వేద, వైద్య, ధర్మ, తర్క, మీమాంస, న్యాయ శాస్త్రాలకు గొప్ప ఆదరణ

ఆయుర్వేద, వైద్య, ధర్మ శాస్త్ర, తర్క, మీమాంస, న్యాయ శాస్త్రాలకు రెడ్డి రాజుల కాలంలో గొప్పగా ఆదరణ లభించేది. బాల సరస్వతి, త్రిలోచనాచార్యులు అనవేమారెడ్డి, అనపోతారెడ్డి సభల్లో ఆస్థాన పండితులు. ప్రోలయ వేమారెడ్డి సంస్కృత భాషా కోవిదుడు. భరత శాస్త్రాన్ని కూలంకషంగా అభ్యాసం చేసి 'వసంత రాజీయం' అనే నాట్య శాస్త్రాన్ని వెలువరించిన గొప్ప రచయిత. రాజమహేంద్రవర రాజ్యాధిపతి కాటయవేమారెడ్డి 'భాషా వర్ణము' నందించిన గొప్ప పండితుడు. కాళిదాసు నాటకాలకు గొప్ప వ్యాఖ్యలు రాసి, వాటికి తన బావమరిది పేరు జోడించి 'కుమారగిరి రాజీయం'గా వెలయించాడు. 'సప్తశతీసారటీక' అమరుక కావ్యానికి శృంగార దీపిక అను టీకా, సంగీత చింతామణి, సాహిత్య చింతామణి, లాంటి గొప్ప గ్రంథాలను పెదకోమటి వేమారెడ్డి రచించాడు. కవిసార్వభౌమ, సాహిత్య చూడామణి, బిరుదాంకితులు వామనభట్టు బాణుడు పెదకోమటి వేమారెడ్డి కాలంలోనివారే. ఉషా పరిణయము, పార్వతీ పరిణయము నాటకాలు. హంస సందేశము, రఘునాథాభ్యు దయము కావ్యాలు. వేమ భూపాల చరిత వచన కావ్యం. శబ్ద చంద్రిక, శబ్ద రత్నాకర నిఘంటువులను వామన భట్టుబాణుడు రచించాడు. శంభుదాసు, ప్రబంధ పరమేశ్వరుడు అనే బిరుదులు పొందిన ఎర్రా ప్రెగ్గడ ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవిగా ఉండేవారని తెలుస్తుంది.

చిత్ర బంధ కవితల వ్యాప్తి, మహాభారత ఆంధ్రీకరణ పూర్తి

రామాయణ కావ్యం, హరివంశ మహాకావ్యం, నన్నయ, తిక్కన మహాకవులు వదిలివేసిన మహాభారతంలోని భారతారణ్య పర్వాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వారి రచన శైలికి అనుగుణంగా ఎర్రా ప్రెగ్గడ పూర్తి చేశాడు. నృసింహ పురాణం గ్రంథ రచనలో ప్రబంధ రచనలకు వర్ణనలకు అత్యంత ప్రాధాన్యతతో ఆ మిగిలిన పర్వాలను పూర్తిచేసి మహాభారతానికి ఒక రూపు తెచ్చాడు. కావ్యాలంకార చూడామణి, శివ లీలా విలాసం అనే గ్రంథాలను, విన్నకోట పెద్దన్న రచించాడు. శ్రీనాథుడు తన శైలిలో శృంగార నైషధం వంటి శృంగార ప్రబంధంతో పాటు అటు రక్తి ఇటు భక్తి అనే రీతిన హరవిలాసం, కాశీఖండం, భీమఖండం, శివరాత్రి మహాత్మ్యం వంటి గ్రంథాలను రచించాడు. తెలుగు భాషను సుసంపన్నం చేస్తూ తనతోపాటు రెడ్డి రాజుల జీవితాలను కూడా ధన్యత చెందునట్లుగా, శృంగారకవిగా, కవి సార్వభౌముడిగా కీర్తి గడించిన శ్రీనాథ కవి సార్వభౌముడు తన చివరి కాలంలో అష్ట కష్టాలకు గురయ్యాడు. శ్రీనాథుడు మరికొన్ని గ్రంథాలు కూడా రచించాడు శాలివాహన సప్తశతి, మరుత్తరాట్చరిత్ర, పలనాటి వీర చరిత్ర ద్విపద కావ్యం రచించాడు. జక్కన విక్రమార్క చరిత్ర, అనంతమాత్యుని భోజరాజీయం, దగ్గుపల్లి దుగ్గన కాంచీ మహాత్మ్యం ఇతర గ్రంథాలు రెడ్డి రాజుల కాలంలోనే వచ్చాయి వీరి కాలంలో చిత్రబంధ కవితలు బాగా వ్యాప్తిలో ఉన్నాయి. రెడ్డి రాజులు విద్యా వివేక వినయ సంపన్నులు. సంస్కృతాంధ్ర భాషలలో నిష్ణాతులు కవులను వీరు ఆదరించి పోషించారు. ఈ విధంగా రెడ్డి రాజుల కాలం సాహితీ సాంస్కృతిక రంగాలకు స్వర్ణ యుగ వైభవం అనటంలో ఇసుమంతయును సందేహం అవసరం లేదు.

"సాహిత్య కళా విభూషణ"
"కవితా కళా ప్రపూర్ణ"
స్వర్ణ నంది పురస్కార గ్రహీత
లిచౌదూరి నరసింహారావులి
సాహిత్య విశ్లేషకులు, విమర్శకులు
భాగ్యనగరం, 9705100788

## వైశ్య రాజకీయ రణభేరి మహాసభకు పార్టీలకతీతంగా తరలిరావాలి..



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఆగస్టు02:మేమెంతో మాకంత అనే నినాదంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు డాక్టర్.కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగు వైశ్య రాజకీయ రణభేరి సభకు పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని,శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా శ్రీ వాసవిసేవా సమితి అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మిక, సామాజిక,సేవా రంగం లో ముందు ఉండి నడిపించే వైశ్యులు రాజకీయం గా వెనక బాటుకు గురవుతారని తెలిపారు. మన హక్కులు సాధించుకోవడానికి, మన సత్తా,మన ఐక్యత చాటుటకు హైదరాబాద్ లో జరిగే రాజకీయ రణభేరి సభను విజయవంతం చేసి రాజకీయం గా మన సత్తా ఏమిటో ఇతర పార్టీలకు తెలిసే విధంగా మన ఐక్యత చాటుకుందాం అని తెలిపారు.ఆదివారం ఉదయం 11 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయం నుండి సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ సహకారం తో రెండు(2) బస్సులను ఏర్పాటు చేసినందున పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు తరలిరావాలని తెలిపారు.

## విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం వైద్యాశాల సౌకర్యం..





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), ఆగష్టు 02:శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన (ఇన్ఫర్మేరీ రూమ్) వైద్యాశాల గదిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ప్రాభించారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... పాఠశాలలో నాణ్యమైన విద్యకోసం అందిస్తున్న సదుపాయాలతో పాటు పాఠశాల సమయంలో చిన్న గాయాలు, ఆకస్మిక అనారోగ్య సమస్యలు, మెడికల్ అత్యవసర పరిస్థితులలో విద్యార్థులు ప్రాథమిక వైద్య సహాయం పొందే ముఖ్యమైన సౌకర్యాన్ని స్కూల్ అవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి,. ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, యూనిట్ డాక్టర్ వేణుమాధవ్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## తిరుపతిలో మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో ప్రెస్ స్టిక్కర్లు అందజేత...

తిరుపతి (భారత శక్తి )ఆగస్టు 2: జిల్లా వ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వి. హర్షవర్ధన్ రాజు %ఖూ

%ఆదేశాలపై, క్యూఆర్ కోడ్ కలిగిన ప్రత్యేక ప్రెస్ స్టిక్కర్లు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ స్టిక్కర్లను స్కాన్ చేస్తే, పాత్రికేయుల పేరు, వారు పనిచేస్తున్న మీడియా సంస్థ పేరు, డిజిగ్నేషన్, కలెక్టర్ ఇచ్చిన గుర్తింపు (అక్రిడేషన్) నంబర్ వంటి వివరాలు కనిపిస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఏర్పాటుతో నకిలీగా ప్రెస్ అంటూ తిరుగుతున్నవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ స్టిక్కర్లు పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా తయారు చేస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, నిజమైన విలేకరుల హక్కులను కాపాడేలా జిల్లా ఎస్పీ చేసిన ఈ చర్య అభినందనీయమన్నారు.




## జనహిత పాదయాత్రలో భాగంగా..





హైదరాబాద్ (భారత శక్తి )ఆగస్టు 2 :సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఈరోజు ఉదయం శ్రమదాన కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ..

ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, సంగారెడ్డి జిల్లా ఇంచార్జులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, పాలడుగు నాగార్జున , సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ ,రంగారెడ్డి జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ సుజిత్ గౌడ్ , ఆందోల్ నియోజకవర్గ అధ్యక్షులు వినయ్ గౌడ్, జిల్లా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడితో సతమతమవుతున్నారా?
# అయితే, ఈ 'క్రైయింగ్ రూం'కు రండి!





మన బాధలను ఎవరితోనైనా పంచుకుంటే ఉపశమనం కలుగుతుందని పెద్ద వాళ్లు చెప్తుంటారు. ఎవరైనా ఏడుస్తూ చెప్తుంటే కూడా వాళ్లను ఏడవనివ్వండి.. వాళ్ల బాధను ఏడుపు ద్వారా వెళ్లగక్కుతున్నారు.. అని చెప్తుండటం కూడా మనం వినే ఉంటాం. లోలోపల బాధపడటం, పక్కవాడికి వినిపించనంతగా ఏడ్వడం వల్ల నష్టమే తప్ప లాభం లేదంటున్నారు అధ్యయనకారులు. బిగ్గరగా ఏడవడం ద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చంటున్నారు శాస్త్రవేత్తలు. వీరి సూచనల మేరకు స్పెయిన్‌లో 'క్రైయింగ్ రూం' సంస్కృతి అందుబాటులోకి వచ్చింది. అక్టోబర్ 10 న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్పానిష్ ప్రధాన మంత్రి పెడ్రో శాంచెజ్ ఈ 'క్రైయింగ్ రూం'ను అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలను అధిగమించడానికి స్పెయిన్‌లో 'క్రైయింగ్ రూమ్స్' ప్రాజెక్ట్ ప్రారంభించారు. మానసికంగా కలవరపాటుకు గురైన వారు ఎవరైనా మాడ్రిడ్‌లోని ఈ గదిలోకి వచ్చి బహిరంగంగా ఏడవవచ్చు. అలాగే గట్టిగా అరవవచ్చు కూడా. దీంతో పాటు ఎలాంటి సంకోచం లేకుండా సహాయం కూడా అడగొచ్చు. ఈ గదిలో మానసిక వైద్యులు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపుతారు. స్పెయిన్‌లో 'క్రైయింగ్ రూం'లను ప్రారంభించడానికి ఆత్మహత్యలు ఎక్కువగా జరుగడమే ప్రధాన కారణం. 2019 లో స్పెయిన్‌లో 3,671 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ప్రతి 10 మంది టీనేజర్లలో ఒకరు మానసిక ఆరోగ్యంతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. ఇక్కడి జనాభాలో 5.8 శాతం మంది ఆందోళనతో బాధపడుతున్నట్లు తేలింది.

సెంట్రల్ మాడ్రిడ్‌లోని ఒక భవనంలో ఈ 'క్రైయింగ్ రూం' లోకి ఎవరైనా రావచ్చు. మానసిక ఆరోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులను దాని నుండి బయటకు తీసుకురావడమే ఈ రూం ప్రధాన ఉద్దేశం. పింక్ కలర్‌లో ఉండే ఈ గదిలోకి వచ్చే వారికి అవసరమైన సహాయం చేసేందుకు సర్వం సిద్ధంగా ఉంటుంది. గదిలో ఒక మూలలో మీరు స్వేచ్ఛగా మాట్లాడగలిగే వ్యక్తుల పేర్లుంటాయి. వారితో మాట్లాడి మీ బాధను వారితో పంచుకోవచ్చు. మానసిక ఆరోగ్యంపై సలహాలు కూడా పొందవచ్చు. దీని కోసం ఫోన్ నంబర్ కూడా అందుబాటులో ఉంటుంది. గోడపై అతికించిన పోస్టర్‌లపై 'మీ గురించి నేను కూడా ఆందోళన చెందుతున్నాను' అని రాసి ఉంటుంది.


# ఈ సూపర్ ఫుడ్‌తో నిశ్చింతగా సెంచరీ కొట్టేస్తారు!

: ఆరోగ్యం విషయంలో మనం తీసుకునే ఆహారమే కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు ఎంతోకాలంగా చెబుతున్నారు. ప్రపంచంలోనే దీర్ఘకాలం జీవించే బ్లూ జోన్స్‌లోని ప్రజల ఆహారపు అలవాట్లను పరిశోధించిన నిపుణులు ఎన్నో అంశాలను నిగ్గుతేల్చారు. మొక్కల నుంచి లభించే ఆహారం ఆరోగ్యానికి అత్యంత మేలు చేస్తుందని అమెరికన్ జర్నల్ ఆఫ్ లైఫ్‌స్టైల్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం స్పష్టం చేసింది. ఉదాహరణకు రోజూ ఒక కప్పు బ్లాక్ బీన్స్ తీసుకుంటే 15 గ్రాముల ప్రొటీన్, 15 గ్రాముల ఫైబర్ శరీరానికి లభిస్తుందని ఇందులో కొవ్వు, చక్కెర ఒక శాతం కంటే తక్కువ ఉంటాయని పరిశోధకులు పేర్కొన్నారు.



వందేండ్లు ఆరోగ్యంగా జీవించడానికి బీన్స్, చిక్కుళ్ల వంటి ఆహారం మేలు చేస్తుందని బ్లూజోన్స్‌లోని ప్రజలపై చేపట్టిన పరిశోధనలో వెల్లడైంది. ఈ పరిశోధన ఆధారంగా నిపుణులు రూపొందించిన బ్లూజోన్ డైట్‌లో బీన్స్‌ను ప్రముఖంగా ప్రస్తావించారు. బీన్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ రక్తపోటు ముప్పు, జీర్ణాశయ సమస్యలు, డిమెన్షియా, కుంగుబాటు, మధుమేహం వంటి వ్యాధుల ముప్పును నివారిస్తుందని జెరోంటాలాజికల్ సొసైటీ ఆఫ్ అమెరికా పేర్కొంది. బీన్స్‌లో పుష్కలంగా లభించే పాలీఫెనాల్ అనే యాంటీఆక్సిడెంట్ వయోసంబంధ లక్షణాలను జాప్యం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇక రెడ్, పింటో, కిడ్నీ, బ్లాక్ వంటి బీన్స్ వెరైటీల్లో వాపును నివారించే పాలీపెనాల్స్ ఉన్నాయని వెల్లడించారు.

# చెమటతో రక్తంలో చక్కెరను కనిపెట్టొచ్చు..
# డివైజ్ సిద్ధం చేసిన అమెరికన్ శాస్త్రవేత్తలు



ఇప్పటివరకు బ్లడ్ షుగర్ ఎంత ఉన్నదో తెలుసుకునేందుకు మన శరీరం నుంచి కొంత రక్తం తీయాల్సి వచ్చేది. రక్తం తీయాలంటే సూది గుచ్చడం చాలా మందికి ఇబ్బందికరంగా ఉంటుంది. వృద్ధులకైతే మరీ తలనొప్పిగా ఉంటుంది. ఇప్పుడు అమెరికా పరిశోధకులు తయారుచేసిన డివైజ్‌తో ఎలాంటి రక్తం తీయాల్సిన అవసరమే ఉండదు. కేవలం మన శరీరంపై వచ్చే చెమట ఆధారంగా రక్తంలో చక్కెర స్థాయిలను కనిపెట్టొచ్చు. ఈ పరికరాన్ని చేతిపై ధరించడం ద్వారా రక్తంలో చక్కెరను చెక్ చేసుకోవచ్చునంటున్నారు పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్శిటీ పరిశోధకులు. దీనికి సంబంధించిన సమాచారాన్ని 'బయోసెన్సర్స్, బయోఎలక్ట్రానిక్స్' జర్నల్‌లో ప్రచురించారు.

ఈ డివైజ్‌లో నికెల్ మెటల్‌ను ఉపయోగించారు. ఇది రక్తంలో చక్కెరకు సున్నితంగా ఉంటుంది. ఈ డివైజ్ తయారీలో బంగారం కూడా వినియోగించారు. దీని కారణంగా ఎవరికైనా అలెర్జీ వచ్చే ప్రమాదం చాలా తక్కువ అని చెప్తున్నారు పరిశోధకులు. ఈ డివైజ్ రక్తంతో పోలిస్తే చెమటలోని గ్లూకోజ్ 100 రెట్లు ఎక్కువగా గుర్తించడంలో పనిచేస్తుందని పరిశోధకులు చెప్తున్నారు. ఇప్పటివరకు ఉన్న పరికరాలు నిర్దిష్ట ఎంజైమ్‌లతో ఆల్కలీన్ ద్రవాలను ఉపయోగించడం వలన చర్మం దెబ్బతినే ప్రమాదం ఉంటుందని పరిశోధనలో పేర్కొన్నారు. ఈ డివైజ్‌లో ఎలాంటి ఎంజైమ్‌లు ఉపయోగించలేనందున చర్మానికి ఎలాంటి ఇబ్బంది ఉండదంటున్నారు. ఇప్పుడు డయాబెటిస్ ఉన్న రోగులకు ఈ సాంకేతికతను ఉపయోగించి పరీక్షించేందుకు వైద్యులు, ఆరోగ్య సంరక్షకులతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు పరిశోధకుడు చెంగ్ తెలిపాడు.

# ఆస్తమా ఎందుకు వస్తుంది?
## దీనికి ఇన్‌హేలర్ థెరపీ ఎంతవరకు పనిచేస్తుంది?



చలిని తలుచుకొంటే పులిని చూసినంత భయం. చినుకులు మొదలు కాగానే వణుకూ ఆరంభం అవుతుంది. తెరలు తెరలుగా దగ్గు, అడుగు తీసి అడుగేసినా ఆయాసమే. ఆస్తమా రోగుల కష్టాలను చూస్తే, ఏ నేస్తానికైనా బాధగానే అనిపిస్తుంది. ఈ రుగ్మతను తొలిదశలోనే గుర్తిస్తే నాణ్యమైన చికిత్స అందించవచ్చు. అయినా దారికి రాకపోతే, ఇన్‌హెలేషన్ థెరపీ ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు.

ఆస్తమా శ్వాస సంబంధ వ్యాధి. ఊపిరితిత్తుల్లోని వాయునాళాల్లో వాపు వల్ల ఈ రుగ్మత వస్తుంది. ఫలితంగా రోగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతాడు. ఆయాసం వస్తుంది. తీవ్రమైన దగ్గు, దమ్ము వేధిస్తాయి. ఆస్తమా రోగులపై వాతావరణ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా వానకాలం, శీతకాలం సమస్య పెరుగుతుంది. ఈ రెండు రుతువుల్లో సూర్యరశ్మి తక్కువగా ఉండటం వల్ల విటమిన్-డి తగ్గిపోతుంది. దీంతో రోగ నిరోధక శక్తి మరింత పడిపోయి ఆస్తమా తీవ్రరూపం దాల్చుతుంది. గాలిలో తేమ శాతం పెరిగినా, వాతావరణం చల్లగా మారినా నరకమే. ఈ పరిస్థితుల్లో రోగికి ఉపశమనం కలిగించేందుకు పలు మందులు అందుబాటులో ఉన్నా.. 'ఇన్‌హెలేషన్ థెరపీ' అనేది అన్నిటిలోకి సులభమైన, సురక్షితమైన చికిత్సా విధానమని చెబుతారు నిపుణులు.

అలర్జీలకు మూలం?

మనిషి శ్వాస వ్యవస్థకు, ప్రకృతికి మధ్య జరిగే నిరంతర పోరాట ఫలితమే అలర్జీ. ఆ ప్రభావాలే ఆస్తమా లేదా ఉబ్బసం. పర్యావరణంలోని ధూళి కణాలు, పుప్పొడి, ఫంగస్, బ్యాక్టీరియా, వైరస్ తదితరాలకూ, మానవ శరీరంలోని రక్షణ వ్యవస్థకూ నిరంతరం పోరాటం జరుగుతూ ఉంటుంది. ఆ ఫలితమే 'అలర్జిక్ ఇన్‌ఫ్లమేషన్'. ఇవి రెండు రకాలు. మొదటిది ఎక్యూట్ ఇన్‌ఫ్లమేషన్. హఠాత్తుగా వచ్చి, అంతే త్వరగా తగ్గిపోతుంది. రెండోది శ్వాస వ్యవస్థలో ఎలర్జీల వల్ల వస్తుంది. దీన్నే 'క్రానిక్ అలర్జిక్ ఇన్‌ఫ్లమేషన్' అంటారు. ఇది మాత్రం జీవితాంతం వెంటాడుతుంది. కొందరిలో వయసు పెరిగే కొద్దీ క్రమంగా తగ్గిపోతుంది. ఆ తరువాత మళ్లీ శ్వాస వ్యవస్థలోని ఏ భాగంలోనైనా ఏర్పడవచ్చు. ఎక్యూట్ అలర్జిక్ ఇన్‌ఫ్లమేషన్ ముక్కులో మొదలై, ఊడల మర్రిలా శరీరంలోని ఇతర భాగాలతో పాటు ఊపిరితిత్తుల వరకూ వ్యాపించి, శ్వాస వ్యవస్థ మొత్తాన్నీ దెబ్బతీస్తుంది. ఆస్తమాను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నియంత్రించే అవకాశాలు ఉన్నాయి.

ఎలా వస్తుంది?

ఊపిరితిత్తుల్లో వాపు వల్ల వాయు మార్గాలు కుంచించుకుపోతాయి. దీని వల్ల శ్వాసకు అడ్డంకులు ఏర్పడుతాయి. ఫలితంగా రోగి సరిగ్గా గాలి తీసుకోలేడు. ఆయాసం, దగ్గు ఇబ్బంది పెడతాయి. ఇలా దీర్ఘకాలం పాటు వాయునాళాలు వాపునకు గురయ్యే పరిస్థితినే 'ఆస్తమా' అంటారు.

కారణాలు అనేకం

వంశపారంపర్యం, వాతావరణ కాలుష్యం, దీర్ఘకాలిక జలుబు, సైనస్ ఇన్‌ఫెక్షన్స్, దుమ్ము, ధూళి, బూజు, పెంపుడు జంతువుల వెంట్రుకలు, ఆహార పదార్థాలలోని రసాయనాల వంటి అలర్జన్లు.

వాయు కాలుష్యం, సిగరెట్ పొగ, సెంటు వాసనలు, సిమెంట్, బొగ్గు, కలప నుంచి వెలువడే దుమ్ము, ధూళి.

యాస్పిరిన్ వంటి నొప్పి తగ్గించే ఔషధాలు, బీపీ నియంత్రణకు వాడే కొన్ని మందులు.

అకస్మాత్తుగా వాతావరణంలో వచ్చే మార్పులు, అధిక తేమ, చలి గాలులు.

మానసిక ఒత్తిళ్లు, భావోద్వేగాలు, కోపం, ఆవేశం మొదలైనవి.

అజీర్తి, గ్యాస్ ట్రబుల్.

వ్యాధి లక్షణాలు

ఛాతీ బిగుసుకుపోయినట్లు ఉండటం, శ్వాసలో ఇబ్బంది, ఆయాసం, విపరీతమైన దగ్గు, ఉదయం, రాత్రి వేళల్లో దగ్గు తీవ్రత పెరగడం.

ఎన్ని మందులు తీసుకున్నా దగ్గు నయం కాకపోవడం, గురక, ఊబకాయం, అతి నిద్ర.

చికిత్సా పద్ధతులు

ఆస్తమా నుంచి ఉపశమనానికి మూడు చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అందులో ప్రధానమైంది ఇన్‌హెలేషన్ థెరపీ, రెండోది మాత్రల ద్వారా చేసే చికిత్స. మూడోది ఇంజక్షన్ రూపంలో ఇచ్చే వైద్యం. ఇన్‌హెలేషన్ థెరపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఆమోదం పొందిన అత్యుత్తమ విధానం. ఔషధం నేరుగా వాయు మార్గం గుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్లి తక్షణం పనిచేస్తుంది. అదే మాత్రలు, సిరప్‌లు, ఇంజక్షన్లు అయితే, మొదట రక్తంలోకి వెళ్లి చిట్టచివరకు ఊపిరితిత్తులను చేరుకొని పని ప్రారంభిస్తాయి. అందుకు కొంత సమయం పడుతుంది కూడా. అప్పటి వరకు రోగి నరకయాతన పడాల్సిందే. అంతే కాకుండా, ఈ ఔషధాలు రక్తంలో కలవడం వల్ల శరీరంలోని ఇతర భాగాలకు చేరిపోయి, దుష్ప్రభావం చూపుతాయి. ఇన్‌హేలర్లు రెండు రకాలు. ఒకటి %--% రిలీవర్స్, తాత్కాలిక ఉపశమనం కలిగించేవి. రెండు- ప్రివెంటర్స్, దీర్ఘకాలం వ్యాధిని అదుపులో ఉంచేవి. చాలామంది, అవగాహన లోపం వల్ల తాత్కాలికంగా ఊరట కలిగించే ఇన్‌హేలర్ థెరపీ వైపే మొగ్గుచూపుతారు. ఈ థెరపీలో చెడు ప్రభావాలు కూడా ఉండవు. ఇతర ఔషధాలతో పోల్చితే ఇన్‌హేలర్స్ ద్వారా ఇచ్చే ఔషధాలు చాలా తక్కువ డోసేజీని కలిగి ఉంటాయి. కాబట్టి, నిరభ్యంతరంగా ఈ విధానాన్ని ఎంచుకోవచ్చు. రోగులు కూడా సంతృప్తికరంగా ఉన్నారు.

# రోజూ ఇలా చేస్తే గుండె జబ్బులు,
# మధుమేహం వంటి వ్యాధులు దరిచేరవు!

: ఎలాంటి జబ్బుల బారినపడకుండా దీర్ఘకాలం సంతోషంగా జీవించాలని అందరూ కోరుకుంటారు. ఎలాంటి ఖర్చు లేకుండా గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్ల బారినపడకుండా పదికాలాల పాటు హాయిగా బతికేందుకు నిపుణులు సింపుల్ చిట్కాను సూచిస్తున్నారు. భారత ఆయుర్వేదంలో పాటించే ఆయిల్ పుల్లింగ్ ద్వారా వ్యాధుల ముప్పును తగ్గించడంతో పాటు ఎక్కువకాలం జీవించేందుకు అవకాశం ఉందని లండన్‌కు చెందిన నేషనల్ లైబ్రరీ ఆఫ్ హెల్త్‌లో ప్రచురించిన తాజా అధ్యయనం వెల్లడించింది.

ఆయిల్ పుల్లింగ్‌తో నోటి ఆరోగ్యం మెరుగవడమే కాకుండా దాదాపు 30 వ్యాధులను అది దరిచేరనివ్వదని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. కణాల గోడలపై ఉండే మైక్రోఆర్గానిజమ్స్‌ను చంపే యాంటీఆక్సిడెంట్స్‌ను ఆయిల్ పుల్లింగ్ వృద్ధి చేస్తుందని తెలిపింది. నోటి పరిశుభ్రతను కాపాడటం సహా ఆయిల్ పుల్లింగ్‌తో శరీరంలో జీవక్రియలు వేగవంతమవుతాయని పరిశోధకులు స్పష్టం చేశారు.



**ఆయిల్ పుల్లింగ్‌తో నోటి ఆరోగ్యం మెరుగవడమే కాకుండా దాదాపు 30 వ్యాధులను అది దరిచేరనివ్వదని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. కణాల గోడలపై ఉండే మైక్రోఆర్గానిజమ్స్‌ను చంపే యాంటీఆక్సిడెంట్స్‌ను ఆయిల్ పుల్లింగ్ వృద్ధి చేస్తుందని తెలిపింది. నోటి పరిశుభ్రతను కాపాడటం సహా ఆయిల్ పుల్లింగ్‌తో శరీరంలో జీవక్రియలు వేగవంతమవుతాయని పరిశోధకులు స్పష్టం చేశారు.**

అలిసిన కణాలు, అవయవాలను ఉత్తేజపరుస్తుందని, మానవుల్లో దీర్ఘాయువు పెంపొందిస్తుందని తెలిపారు. ఆయిల్ పుల్లింగ్‌తో నాలుగు వారాల్లోనే పళ్లలో పేరుకుపోయిన పాచి, ఇతర సూక్ష్మక్రిములు నాశనమవుతాని పేర్కొన్నారు. ఆయిల్ పుల్లింగ్‌తో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చెబుతున్నారు. రోజూ ఉదయాన్నేపరగడుపున బ్రష్ చేసుకునే ముందు ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె లేదా సన్‌ఫ్లవర్ ఇతర నూనెలతో పదిహేను నిమిషాల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయాలని పరిశోధకులు సూచిస్తున్నారు. రోజూ మూడుసార్లు ఇలా చేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని పేర్కొన్నారు.

# 2042 కు 2,500 కొత్త విమానాలు




రాబోయే 20 ఏళ్లలో విమాన ప్రయాణికుల సంఖ్యా పరంగా 8% వృద్ధితో అత్యంత వేగంగా అభివృద్ధి సాధిస్తున్న విపణిగా దక్షిణాసియా అవతరిస్తుందని బోయింగ్ అంచనా వేసింది. దీనికి భారతే నాయకత్వం వహిస్తుందని పేర్కొంది. దేశీయ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా వృద్ధి చెందుతుండటానికి తోడు, మధ్య తరగతి ఆదాయ వర్గం వేగంగా విస్తరిస్తున్నందున.. విమాన ప్రయాణికుల వృద్ధి పెరుగుతోందని బోయింగ్ కమర్షియల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ డారెన్ హల్స్ట్ తెలిపారు. హైదరాబాద్‌లో జరుగుతున్న 'వింగ్స్ ఇండియా 2024'లో ఆయన మాట్లాడారు. 2042 నాటికి దక్షిణాసియాకు 2,705 కొత్త విమానాలు అవసరమవుతాయనిబీ ఇందులో 92% అంటే 2,500 కొత్త విమానాలు భారత్‌కే కావాల్సి ఉందని పేర్కొన్నారు. వీటిల్లో 86% వరకు వెడల్పు తక్కువగా ఉండే సింగిల్ అసైల్ విమానాలుంటాయని తెలిపారు. దాదాపు 28% పాత విమానాలు.. అధునాతన సాంకేతిక విహంగాలతో భర్తీ అవుతాయని తెలిపారు. భారత దేశ జనాభా విమానయాన వృద్ధికి అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. 7% వృద్ధి: కొవిడ్‌కు ముందటి 2019తో పోలిస్తే 2023లో దేశీయ నెలవారీ ప్రయాణికుల సంఖ్య 7% పెరిగిందని డారెన్ తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణికుల్లో 30% వృద్ధితో మళ్లీ అగ్రస్థానానికి చేరిందన్నారు. 2019తో పోలిస్తే 2024 ఏప్రిల్ నాటికి సుదూర ప్రయాణాలు చేస్తున్న వారి సంఖ్యలో 50 శాతం పెరుగుదల నమోదయ్యే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. భారతీయ విమానయాన సంస్థలు గిరాకీ పెంచుకునేందుకు తక్కువ ఛార్జీలతోనే సేవలు అందిస్తున్నాయన్నారు. కొవిడ్‌కు పూర్వ స్థాయిని మించి, విమానాల్లో దాదాపు 90% సీట్లు భర్తీ అవుతున్నాయని తెలిపారు.

ప్రపంచ విపణికి: రానున్న 20 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా 42,592 కొత్త విమానాలు అవసరం అవుతాయన్నారు. ఇదే సమయంలో దక్షిణాసియాకు 37,000 మంది పైలెట్లు, 38,000 మంది సాంకేతిక నిపుణులు అవసరమవుతారని అంచనా వేశారు. ప్రస్తుతం భారత్‌లో 15 సరకు రవాణా విమానాలున్నాయని, 20 ఏళ్లలో వీటి సంఖ్య 80కి చేరుకునే అవకాశం ఉందన్నారు. కొవిడ్ కారణంగా గత రెండు మూడేళ్లుగా 2,000 పైగా విమానాల డెలివరీలు ఆలస్యమైనట్లు డారెన్ వివరించారు. బోయింగ్ 737 మ్యాక్స్ 9 విమానంలో ఇటీవల ఎదురైన సమస్యల గురించి ప్రస్తావించగా, ప్రయాణికుల భద్రతకు అన్ని చర్యలూ తీసుకున్నామని.. అన్ని ఉత్పత్తులను క్షుణ్నంగా పరిశీలిస్తున్నట్లు వివరించారు. టీఏసీఎల్‌తో ఒప్పందం: తమ వాణిజ్య విమానాలకు అవసరమైన అధునాతన విడిభాగాలను సరఫరా చేసేందుకు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏసీఎల్)తో బోయింగ్ ఒప్పందం కుదుర్చుకుంది. బోయింగ్ 737 మ్యాక్స్, 777ఎక్స్, 787 డ్రీమ్‌లైనర్ విమానాలకు వీటిని సరఫరా చేయనుంది. బెంగళూరు, నాగ్‌పూర్ టీఏసీఎల్ కేంద్రాల్లో వీటిని ఉత్పత్తి చేస్తుంది. ఏరోస్పేస్ తయారీ రంగంలో భారత్ వృద్ధికి ఈ ఒప్పందం తోడ్పడుతుందని టీఏసీఎల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ (ఏరో స్ట్రక్చర్, ఏరో ఇంజిన్స్) మసూద్ హుస్సైనీ తెలిపారు. నాణ్యతతో కూడిన సంక్లిష్ట విడిభాగాలను పొందేందుకు భారతీయ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంటున్నట్లు బోయింగ్ ఇండియా ప్రెసిడెంట్ సలిల్ గుప్తే వెల్లడించారు. 280 హైబ్రిడ్ – విద్యుత్తు విమానాలకు ఆర్డర్ ఇచ్చిన జెట్‌సెట్‌గోవిలువ రూ.10,800 కోట్లు

హైదరాబాద్: ప్రైవేటు ఛార్టర్డ్ విమానాలు నిర్వహించే సంస్థ జెట్‌సెట్‌గో, కొత్తగా 280 హైబ్రిడ్ – విద్యుత్తు విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చింది. ఈ విమానాల కోసం ఎలక్ట్రా ఏరో, హొరిజన్ ఎయిర్‌క్రాఫ్ట్, ఓవర్‌ఎయిర్ అనే 3 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఆర్డర్ విలువ 1.3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.10,800 కోట్లు). విమానాశ్రయాలకు ప్రయాణికులు చేరేందుకు, ప్రాంతీయ విమాన సర్వీసులకు, నగరంలో ప్రయాణాలకు, ఎయిర్ ట్యాక్సీ సేవలకు ఈ విమానాలను వినియోగిస్తారు. అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ (ఏఏఎం) సేవలకు దేశవ్యాప్తంగా గిరాకీ ఎంతగానో పెరుగుతున్నట్లు, దీన్ని దృష్టిలో పెట్టుకుని కొత్త రకం విమానాలు సమకూర్చుకోవాలని నిర్ణయించినట్లు జెట్‌సెట్‌గో సీఈఓ కనికా టేక్రివాల్ వివరించారు. బ్లోన్ లిఫ్ట్, ఫ్యాన్–ఇన్–వింగ్ లిఫ్ట్ సిస్టమ్స్, హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రిక్ ప్రొపల్షన్, సూపర్–క్వైట్ ఆప్టిమల్ స్పీడ్ టిల్ట్ రోటర్స్.. తదితర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఈ విమానాల్లో ఉన్నట్లు వెల్లడించారు.

# రిలయన్స్ లాభం రూ.17,265 కోట్లు



రిలయన్స్.. త్రైమాసికంలో బలమైన నిర్వహణ, ఆర్థిక పనితీరును కనబరచింది. చమురు–గ్యాస్ విభాగం త్రైమాసికం వారీ అత్యధిక ఎబిటా నమోదు చేసింది. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిలో కేజీ డీ6 వాటా 30 శాతానికి చేరడం ఆనందాన్ని కలిగిస్తోంది. ఏడాదివారీగా చూస్తే 9.3% వృద్ధిత్రైమాసికం వారీగా కాస్త క్షీణతచమురు రిఫైనరీ తాత్కాలిక మూతతో ప్రభావందన్నుగా నిలిచిన రిటైల్, టెలికాం విభాగాలురిలయన్స్.. డిసెంబరు త్రైమాసికంలో బలమైన నిర్వహణ, ఆర్థిక పనితీరును కనబరచింది. చమురు–గ్యాస్ విభాగం త్రైమాసికం వారీ అత్యధిక ఎబిటా నమోదు చేసింది. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిలో కేజీ డీ6 వాటా 30 శాతానికి చేరడం ఆనందాన్ని కలిగిస్తోంది. రిలయన్స్ రిటైల్ ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లోనూ వేగంగా విస్తరిస్తూ, రాణిస్తోంది. జియో దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్ ఏర్పాటును పూర్తి చేసింది. ప్రతి నగరం, పట్టణం, గ్రామంలో హైస్పీడ్ డిజిటల్ సేవలు లభిస్తున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఎండీ ముకేశ్ అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో రూ.17,265 కోట్ల(ఒక్కో షేరుకు రూ.25.52) ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం రూ.15,792 కోట్ల (ఒక్కో షేరుకు రూ.23.19)తో పోలిస్తే ఇది 9.3% అధికం. కానీ జులై–సెప్టెంబరు త్రైమాసిక లాభం రూ.17,394 కోట్లతో పోలిస్తే మాత్రం కాస్త తగ్గినట్లయ్యింది. కారణం ఏమిటంటే: జామ్‌నగర్‌లోని కీలక చమురు రిఫైనరీల్లో కొన్నిటిని నిర్వహణ కోసం మూసివేయడంతో చమురు వ్యాపారంపై ప్రభావం పడింది. అయినప్పటికీ.. రిటైల్, టెలికాం విభాగాలు రాణించడం సంస్థకు కలిసొచ్చింది. చమురు రిఫైనింగ్, పెట్రోరసాయనాల వ్యాపారం(ఓ2సీ) ఆదాయం 2.4% తగ్గింది. ఎబిటా మాత్రం 1% పెరిగి రూ.16,281 కోట్లుగా నమోదైంది. రిటైల్ ఆదాయంలో 23% వృద్ధిరిలయన్స్ రిటైల్ వెంచర్(ఆర్ఆర్‌వీఎల్) నికర లాభం 31.87 శాతం వృద్ధితో రూ.3,165 కోట్లకు చేరుకోగా.. కార్యకలాపాల ఆదాయాలు 23.75% వృద్ధితో రూ.74,373 కోట్లకు పెరిగాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో 252 కొత్త స్టోర్లను జత చేసుకుని మొత్తం స్టోర్ల సంఖ్యను 18,744కు చేర్చుకుంది. ఆదాయాలు రూ.2.2 లక్షల కోట్లు: ఎబిటా 16.7% వృద్ధితో రూ.44,678 కోట్లకు చేరుకోగా.. కార్యకలాపాల ఆదాయాలు పెద్దగా మార్పు లేకుండా రూ.2.2 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. అప్పులు: కంపెనీ మొత్తం అప్పులు రూ.3.11 లక్షల కోట్లకు పెరిగాయి. సెప్టెంబరు చివరకు ఇవి రూ.2.95 లక్షల కోట్లుగా ఉన్నాయి. నికరంగా చూస్తే ఏకీకృత రుణాలు రూ.1,19,372 కోట్లుగా ఉన్నాయి. జియో ప్లాట్‌పాం లాభం రూ.5,445 కోట్లు: దేశంలోనే అతిపెద్ద టెలికాం ఆపరేటరు అయిన రిలయన్స్ జియోతో పాటు డిజిటల్ వ్యాపారాలను నిర్వహిస్తున్న జియో ప్లాట్‌ఫామ్స్ ఏకీకృత నికర లాభం 11.6% పెరిగి రూ.5,445 కోట్లుగా నమోదైంది. స్థూల ఆదాయం 11.4% వృద్ధితో రూ.32,510 కోట్లకు చేరింది. జియో సగటు వినియోగదారు ఆదాయం(ఆర్పు) 2% పెరిగి రూ.181.7కు చేరింది. సెప్టెంబరు చివరికి ఉన్న 45.97 కోట్ల కనెక్షన్లతో పోలిస్తే డిసెంబరు ఆఖరుకు మొత్తం వినియోగదార్ల సంఖ్య 47.09 కోట్లకు పెరిగింది. జియోఎయిర్‌ఫైబర్ 4,000కు పైగా నగరాలు, పట్టణాల్లో అందుబాటులోకి వచ్చింది. 2024 ప్రథమార్ధంలో దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని అంచనా. బీఎస్‌ఈలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ధర 0.01% పెరిగి రూ.2,735.05 వద్ద ముగిసింది. మార్కెట్ ముగిసిన తర్వాత ఫలితాలు వెలువడ్డాయి.

# గూగుల్‌లో సెర్చ్‌కు కొత్త మార్గం.. ఏఐ టూల్స్‌తో ఆవిష్కరణ

ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను ప్రవేశపడుతోంది. తాజాగా ఏఐ సాంకేతికత జోడించిన రెండు నూతన టూల్స్‌ను తీసుకొచ్చింది. ఇది సెర్చ్ ప్రక్రియను మరింత సులభతరం చేయనుంది.

వాషింగ్టన్: ప్రముఖ సెర్చింజన్ గూగుల్ ్ణ రెండు కొత్త కృత్రిమ మేధ టూల్స్‌ను ప్రకటించింది. ఇవి ఆన్‌లైన్‌లో శోధనను మరింత సులభం చేస్తాయని పేర్కొంది. ఆండ్రాయిడ్ ఫోన్లలో స్క్రీన్‌పై కనిపించే వస్తువులను సర్కిల్ లేదా హైలైట్ చేసి దానికి సంబంధించి లోతైన సమాచారాన్ని తెలుసుకునేందుకు కొత్త ఏఐ టూల్స్ దోహదం చేస్తాయి. చాట్‌జీపీటీ సహా ఇతర చాట్‌బాట్‌లకు ఉపకరించే జెనరేటివ్ ఏఐ సాంకేతికతను మరింత మెరుగుపర్చే టూల్స్‌ను పరీక్షిస్తున్నట్లు గూగుల్ గత ఏడాది తెలిపింది. తాజాగా తీసుకొచ్చిన కొత్త ఫీచర్లను బుధవారం విడుదలైన శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్ ఫోన్లలో అందుబాటులోకి తీసుకొచ్చింది. పిక్సెల్ 8, పిక్సెల్ 8 ప్రో సహా ఇతర ప్రీమియం ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు గూగుల్ తెలిపింది. తాజాగా తీసుకొచ్చిన రెండు కొత్త ఫీచర్లలో 'సర్కిల్ టు సెర్చ్' ఒకటి. స్క్రీన్‌పై కనిపించే ఫొటో, వీడియో, టెక్స్ట్‌పై సర్కిల్, ట్యాప్, హైలైట్, స్క్రిబిల్ చేసినప్పుడు దానికి సంబంధించిన పూర్తి వివరాలు వస్తాయి. లేదా హైలైట్ చేసిన దానికి సంబంధించి ఏవైనా ప్రశ్నలు సంధించినా.. సమాచారం మీ ముందుంటుంది. మరో ఫీచర్ ద్వారా ఫోన్ కెమెరాలో ఏదైనా వస్తువు లేదా ప్రదేశాన్ని కవర్ చేస్తూ దానికి సంబంధించి ఎలాంటి ప్రశ్ననైనా అడగొచ్చు.

# 12 గంటల బ్యాటరీ లైఫ్‌తో సోనీ ఇన్‌జోన్ ఇయర్‌బడ్స్



దిల్లీ: ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీ సంస్థ సోనీ మరో కొత్త వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌ను భారత్‌లో విడుదల చేసింది. 'యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ ఫీచర్ ఉన్న ఈ బడ్స్‌ను ఇన్‌జోన్ ఎరిట తీసుకొచ్చింది. సుదీర్ఘ బ్యాటరీలైఫ్, ఏఐ ఫీచర్లతో వస్తున్న వీటి పూర్తి వివరాలేంటో చూద్దాం..

సోనీ ఇన్‌జోన్ బడ్స్ ఫీచర్లు..సోనీ ఇన్‌జోన్ 'ట్రూలీ వైర్‌లెస్ స్టీరియో ఇయర్‌బడ్స్‌లో 8.4ఎంఎం డ్రైవర్స్‌ను పొందుపర్చారు. కేవలం 30 మిల్లీసెకన్ల 'లేటెన్సీ' మాత్రమే ఉంటుందని కంపెనీ తెలిపింది. యాంబియెంట్ సౌండ్ మోడ్, సోనీకి ప్రత్యేకమైన డ్రైవర్ 'ఎక్స్'ను ఇచ్చారు. మైక్రోఫోన్‌లో కృత్రిమ మేధ ఆధారిత నాయిస్ రిడక్షన్ ఫీచర్‌ను పొందుపర్చారు. వర్చువల్ వీడియోల కోసం 360 డిగ్రీల స్పేషియల్ సౌండ్ ఫార్మాట్‌ను ఈ బడ్స్ సపోర్ట్ చేస్తాయి. 10 మీటర్ల పరిధిలో ఉన్న డివైజ్‌లకు అనుసంధానయ్యేలా బ్లూటూత్ 5.3ని ఇచ్చారు. ఫోన్‌కాల్స్ రిజెక్ట్/అటెండ్ కోసం టచ్ ఆధారిత కంట్రోల్స్ ఉన్నాయి. 'సోనీ హెడ్‌ఫోన్స్ కనెక్ట్' యాప్ ద్వారా ఆండ్రాయిడ్, ఐఓఎస్ డివైజ్‌లకు అనుసంధానించొచ్చు. రెండు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుందని సోనీ తెలిపింది. నాయిస్ క్యాన్సిలేషన్‌ను ఆఫ్ చేస్తే 12 గంటల టాక్‌టైమ్‌కు కావాల్సిన బ్యాటరీ లైఫ్ ఉంటుందని వెల్లడించింది. ఐదు నిమిషాలు ఛార్జ్ చేస్తే గంట ప్లేబ్యాక్ టైమ్ ఉంటుందని తెలిపింది. సోనీ ఇన్‌జోన్ బడ్స్ ధర..భారత్‌లో సోనీ ఇన్‌జోన్ బడ్స్ ధర రూ.17,990. నలుపు, తెలుపు రంగుల్లో అందుబాటులో ఉన్నాయి. గత ఏడాది నవంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ బడ్స్ తాజాగా భారత్‌లోకి వచ్చాయి. సోనీ రిటైల్ స్టోర్లతో పాటు అన్ని ప్రధాన ఎలక్ట్రానిక్ స్టోర్లు, ఈ–కామర్స్ వెబ్‌సైట్లలో జనవరి 22 నుంచి ఇవి అమ్మకానికి వస్తున్నట్లు కంపెనీ తెలిపింది.

# ఈఎల్ఎస్ఎస్ పెట్టుబడులతో పన్ను ఆదా




ఆదాయపు పన్ను మినహాయింపు పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఉన్న మార్గాల్లో ఈక్విటీ ఆధారిత పెట్టుబడి పథకాలు (ఈఎల్ఎస్ఎస్) ఒకటి. మూడేళ్ల లాకిన్ వ్యవధితో ఉండే వీటిని కొత్తగా మదుపు ప్రారంభించే వారూ ఎంచుకోవచ్చు. వీటి గురించి మరిన్ని వివరాలు మీ కోసం..పెట్టుబడి.. పన్ను ఆదా ఈ రెండు ప్రత్యేక మిశ్రమ ప్రయోజనాలను నెరవేర్చేవి ఈఎల్ఎస్ఎస్‌లు. ఈ ఫండ్లు ప్రధానంగా ఈక్విటీ ఆధారమైనవి. ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సాధనాల్లో తమ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో 65 శాతం వరకూ పెట్టుబడి పెడతాయి. ఈక్విటీలపై అధిక దృష్టి ఉండటం వల్ల దీర్ఘకాలిక వృద్ధికి అధికంగా అవకాశాలుంటాయి. కాలక్రమేణా మంచి రాబడిని ఈ ఫండ్లు ఆర్జిస్తుంటాయి. ఈఎల్ఎస్ఎస్‌లను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నిబంధనల ప్రకారం డైవర్సిఫైడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లుగా పేర్కొంటారు. ఈక్విటీ పెట్టుబడుల ద్వారా మదుపరులకు మూలధన వృద్ధిని అందించడమే వీటి ప్రాథమిక లక్ష్యం. ఇతర ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల మాదిరిగా కాకుండా, ఈఎల్ఎస్ఎస్‌లు ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాన్ని అందిస్తాయి. ఈ ప్రత్యేకత వల్లే పన్ను భారం తగ్గించుకుంటూ, మదుపు చేయాలనుకునే వారికి ఇవి అనుకూలంగా ఉంటాయి. దీర్ఘకాలంలో సంపద సృష్టికీ ఇవి వీలు కల్పిస్తాయి. గత ఏడాది డిసెంబరు నాటికి చూస్తే.. ఈఎల్ఎస్ఎస్‌ల పథకాల నుంచి వచ్చిన ఏడాది రాబడి దాదాపు 18.8 శాతం వరకూ ఉంది. మూడేళ్ల సగటు రాబడిని పరిశీలిస్తే దాదాపు 20 శాతం కనిపించింది. క్రమానుగత పెట్టుబడి విధానంలో ఈ పథకాల్లో మదుపు చేసిన వారికి మూడేళ్లలో 17.5 శాతం, అయిదేళ్ల వ్యవధిలో 19.2 శాతం వరకూ రాబడిని అందించాయి. ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాల్లో మదుపు చేసిన మొత్తం సెక్షన్ 80సీ పరిమితి రూ.1,50,000 లోబడి ఉంటుంది. 30 శాతం పన్ను శ్లాబులో ఉన్న వారికి దాదాపు రూ.46,800 వరకూ భారం తగ్గుతుంది.

ఈఎల్ఎస్ఎస్‌లను తప్పనిసరిగా మూడేళ్ల వరకూ కొనసాగించాలి. అంటే మూడేళ్ల వ్యవధి పూర్తయ్యేదాకా పెట్టుబడులను ఉపసంహరించుకోలేరు. మదుపరులను దీర్ఘకాలిక పెట్టుబడుల వైపు ప్రోత్సహించడమే దీని ప్రధాన లక్ష్యం. ఈక్విటీ ఆధారిత పెట్టుబడులు కాబట్టి, ఈఎల్ఎస్ఎస్‌లు మార్కెట్ హెచ్చుతగ్గులకు ప్రభావితం అవుతుంటాయి. దీర్ఘకాలంలో నష్టభయం పరిమితం అవుతాయి. లాభాలను ఆర్జించేందుకు అవకాశాలు ఉంటాయి. ఇతర పన్ను ఆదా పథకాలతో పోలిస్తే ఈఎల్ఎస్ఎస్‌లు అధిక రాబడులను అందించినట్లు గమనించవచ్చు. ప్రయోజనాలేమిటి?

వైవిధ్యం: ఈక్విటీ పెట్టుబడుల్లో వైవిధ్యానికి అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఈఎల్ఎస్ఎస్‌లు భిన్న షేర్లలో మదుపు చేస్తాయి. ఫండ్ మేనేజర్లు లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్‌లలో పెట్టుబడి పెట్టేందుకు వెసులుబాటు ఉంటుంది. దీనివల్ల నష్టభయం తగ్గుతుంది. రాబడి పెరిగేందుకూ వీలవుతుంది. ఈక్విటీ మార్కెట్లలో అనుభవం ఉన్న వారే ఈ ఫండ్లను నిర్వహిస్తుంటారు. కాబట్టి, ఎంతో పరిశోధనతో పెట్టుబడులను ఎంచుకుంటారు. దీర్ఘకాలంలో: పదవీ విరమణ ప్రణాళిక, పిల్లల ఉన్నత చదువులు, ఇతర అవసరాలకు సంపదను సృష్టించేందుకు ఈ పథకాలు అనువుగా ఉంటాయని చెప్పొచ్చు. ఈక్విటీ మార్కెట్‌ల దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యం, పన్ను ప్రయోజనాలు రెండూ మదుపరులకు కలిసొచ్చే అంశాలు. క్రమానుగతంగా: ఒకేసారి పెద్ద మొత్తంతోనే కాకుండా, చిన్న మొత్తాలతో క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్)ద్వారా వీటిలో మదుపు చేసేందుకు వీలుంది. కాబట్టి, పాత పన్ను విధానంలో కొనసాగుతున్న వారు ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే పన్ను భారం తగ్గించుకునేందుకు ప్రణాళిక వేసుకోవచ్చు.

# అప్పు తీసుకుంటున్నారా?

ఆర్థిక అత్యవసరాల్లో అప్పు తీసుకోవడం సర్వసాధారణం. ఇల్లు, కారు, వ్యక్తిగత అవసరాల కోసం చాలామంది రుణాలు తీసుకుంటారు. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు తేలిగ్గానే అప్పు లభిస్తున్నప్పటికీ కాస్త జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. కొన్ని విషయాలను ముందుగా తెలుసుకున్నాకే రుణం తీసుకునేందుకు ముందడుగు వేయాలి. రుణం తీసుకోవాలని అనుకున్నప్పుడు మీ తిరిగి చెల్లించే సామర్థ్యం గురించి పూర్తి అంచనా వేసుకోవాలి. మీ ప్రస్తుత ఆదాయం, స్థిరంగా ఉండే ఖర్చులు, బాధ్యతల ఆధారంగా రుణ వాయిదాల్ని చెల్లించే శక్తిని అంచనా వేయొచ్చు. సాధారణంగా నికర ఆదాయంలో ఖర్చులు దాదాపు 40–50 శాతం వరకూ ఉంటాయి. ఇలా ఉన్నప్పుడు రుణదాతలు మీ దరఖాస్తును వేగంగా ఆమోదించే అవకాశాలున్నాయి. కాబట్టి, రుణం తీసుకునే ముందు మీ ఖర్చులు 40 శాతానికి మించకుండా ఉండేలా చూసుకోవాలి. 750కి మించితేనే. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రుణ దరఖాస్తును పరిశీలించేటప్పుడు రుణగ్రహీత క్రెడిట్ స్కోరు, నివేదికను పరిగణనలోకి తీసుకుంటాయి. మీ క్రెడిట్ రిపోర్టులో క్రెడిట్ స్కోరు, రుణం తిరిగి చెల్లింపు చరిత్ర, ఇప్పటికే కొనసాగుతున్న రుణ ఖాతాలు, పొదుపు ఖాతాల గురించి సమాచారం ఉంటుంది. రుణం తీసుకోబోయే ముందు సొంతంగానే క్రెడిట్ స్కోరును చూసుకోవాలి. ఇప్పుడు చాలా సంస్థలు నెలవారీ క్రెడిట్ రిపోర్టును ఉచితంగానే అందిస్తున్నాయి. ఎలాంటి క్రెడిట్ చరిత్ర లేని వారు.. క్రెడిట్ కార్డును తీసుకోవడం ద్వారా దాన్ని నిర్మించుకోవచ్చు. రెండు మూడేళ్లపాటు బిల్లు చెల్లింపులు సరిగ్గా చేస్తే మంచి స్కోరును సాధించవచ్చు. ఇవి పరిశీలించండి...ఏ అవసరం కోసం రుణం తీసుకుంటున్నారు అన్నది ముఖ్యం. ఇల్లు కొనుగోలు, వాహనం, వ్యక్తిగత రుణం ఇందులో ఏది తీసుకుంటున్నారు, దానికి ఏ బ్యాంకు లేదా ఆర్థిక సంస్థను సంప్రదించడం మంచిది అనే విషయంలో కొంత అవగాహన ఉండాలి. అప్పుడే సరైన చోట నుంచి రుణం తీసుకునేందుకు వీలవుతుంది. చాలామంది గృహరుణం తీసుకునేటప్పుడు బ్యాంకులను మాత్రమే పరిశీలిస్తుంటారు. కొన్నిసార్లు గృహరుణ సంస్థలూ, బ్యాంకింగేతర రుణ సంస్థలు మంచి ప్రయోజనాలతో రుణం ఇచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఒకసారి అన్ని అవకాశాలను పూర్తిగా తెలుసుకోవడం మంచిది. చాలామంది రుణగ్రహీతలు తమకు అవసరమైన దానికంటే ఎక్కువ రుణం తీసుకునేందుకు ప్రయత్నిస్తారు. ఇది సరైన పద్ధతి కాదు. అవసరం మేరకే రుణాన్ని తీసుకోవడం మంచిది. రుణం తీసుకున్నపుడు వడ్డీ భారం ఉంటుంది. ఏ లక్ష్యం లేకుండా అప్పు తీసుకుంటే వడ్డీ భారం తప్ప ప్రయోజనం ఉండదు. ముందుగానే...బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ తమ విచక్షణ మేరకు ఒక వ్యక్తికి ఎంత రుణం ఇవ్వాలనేది నిర్ణయిస్తాయి. సాధారణంగా వయసు, నెలకు నికర ఆదాయం, ప్రస్తుతం ఉంటున్న నివాసం వివరాలు ఉంటాయి. మీరు సంప్రదించే బ్యాంకు ఎలాంటి షరతులతో రుణం ఇస్తుందన్నది ముందు తెలుసుకోవాలి. లేకపోతే దరఖాస్తు చేసిన, తర్వాత అర్హత సరిపోలేదు అని తిరస్కరించే ఆస్కారం ఉంటుంది. ఇప్పుడు చాలా బ్యాంకులు ఆన్‌లైన్‌లోనే రుణాన్ని ముందుగానే మంజూరు చేస్తున్నాయి. మీ బ్యాంకు నుంచి ఇలాంటి సౌకర్యం ఉందా అనేది తెలుసుకోండి.





# ఇదేంటి ‘కుమార’.. ఇంగ్లాండ్‌కు 12వ ప్లేయర్‌గా మారిపోయావా?

ఇంగ్లాండ్ - భారత్ జట్ల మధ్య ఐదో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. బౌలర్ల దెబ్బకు బ్యాటర్లు ఇబ్బందిపడితే.. వరుణుడు అప్పుడప్పుడు పలకరించి వెళు న్నాడు. సిరీస్‌ను సమం చేయాలనే ఉద్దేశంతో ఉన్న టీమ్ఇండియాను అడ్డుకోవడానికి ఇంగ్లాండ్ ప్లేయర్లు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. గత రెండు టెస్టుల్లో ఇరుజట్ల మధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయో అందరికీ తెలిసిందే. ఇప్పుడు కూడా అదే హాట్ వాతావరణం కొనసాగుతోంది. ఇప్పుడు మాత్రం భారత్‌కు ఇంగ్లాండ్ ప్లేయర్ల నుంచి పెద్దగా ‘మాటల’ యుద్ధం లేకపోయినా.. వారి తరఫునే మైదానంలోకి దిగినట్లుగా ఓ పర్సన్ వ్యవహరిస్తున్నాడు. అతడెవరో కాదు ఫీల్డ్ అంపైర్ కుమార్ ధర్మసేన. ఎందుకో టీమ్ఇండియా అంటే ఈ అంపైర్‌కు కాస్త చిన్నచూపేనని క్రికెట్ విశ్లేషకులు చెబుతారు. ఇప్పుడు కూడా ఇంగ్లాండ్‌కే వత్తాసు పలుకుతున్నట్లు అతడు ప్రవర్తించిన తీరు విమర్శలకు దారితీస్తోంది. కేఎల్ రాహుల్‌తో సంభాషణ ఇప్పుడు వైరల్‌గా మారింది.

ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ సమయంలో జో రూట్ బ్యాటింగ్ చేస్తుండగా ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌కు వచ్చాడు. అద్భుతంగా సంధించిన బంతిని రూట్ ఆడలేకపోయాడు. ఈసందర్భంగా రూట్ - ప్రసిద్ధ్‌ల మధ్య చిన్నపాటి మాటల యుద్ధం చోటుచేసుకుంది. వెంటనే రూట్ ఓ బౌండరీ కొట్టడంతో పరిస్థితి ఇంకాస్త ఉద్వేగంగా మారింది. ఫీల్డ్ అంపైర్లు అసాన్ రజా, కుమార్ ధర్మసేన కలగజేసుకొని పరిస్థితిని సద్దుమణిగేలా చేశారు. ప్రసిద్ధ్‌ను జోరూట్ ఎగతాళి చేసినట్లు వ్యాఖ్యలు చేయడంతో కేఎల్ అండగా నిలిచేందుకు ముందుకువచ్చాడు. గొడవ గురించి తెలుసుకోవడానికి ధర్మసేనను సంప్రదించాడు. అయితే, ఈ శ్రీలంక అంపైర్‌కు కేఎల్ అడగడం నచ్చలేదేమో. అలా అడగకూడదన్నట్లుగా సమాధానం ఇచ్చాడు. వీరిద్దరి మధ్య సంభాషణ ఇలా..

రాహుల్: మమ్మల్ని ఏం చేయమంటారు? నిశ్శబ్దంగా ఉండమంటారా?

ధర్మసేన: ఎవరైనా బౌలర్ ఇలా వస్తే మీకు ఇష్టమేనా? మీరు అలా ప్రవర్తించడం సరికాదు.

రాహుల్: అయితే మమ్మల్ని ఏం చేయమంటారు? బ్యాటింగ్, బౌలింగ్ చేసి వెళ్లిపోమంటారా?

ధర్మసేన: ఈ విషయాలు మనం ఆట ముగిశాక మాట్లాడుకుందాం. ఇప్పుడు మాత్రం అలా వద్దు.

అంతకుముందు డీఆర్ఎస్ విషయంలోనూ..

ఐదో టెస్టులో భారత తొలి ఇన్నింగ్స్ సమయంలో కుమార్ ధర్మసేన వ్యవహరించిన తీరుపై ఇప్పటికే విమర్శలు వచ్చాయి. ‘డీఆర్ఎస్’ తీసుకోనివ్వకుండా ఇంగ్లాండ్ బౌలర్లకు అనుకూలంగా ప్రవర్తించాడని భారత అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయిసుదర్శన్ ఎదుర్కొన్నాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని ఆడే క్రమంలో సాయి సుదర్శన్ కింద పడ్డాడు. అయితే, బంతి బ్యాట్‌కు తాకింది. ఈ విషయాన్ని గమనించని ఇంగ్లాండ్ ఆటగాళు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. కానీ, అంపైర్ కుమార్ ధర్మసేన 15 సెకన్ల డీఆర్ఎస్ టైమర్ ముగియక ముందే బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ అయిందని తన చేతివేళ్లతో సంజ్ఞ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఇంగ్లిష్ జట్టు డీఆర్ఎస్ కోరితే ఒక రివ్యూను కోల్పోయేది. ఇప్పుడీ ఘటనతో ఇంగ్లాండ్‌కు ధర్మసేన అనధికారిక 12వ ప్లేయర్‌గా మారాడంటూ విమర్శలు చేస్తున్నారు.

# ‘బుమ్రా’ లేకపోతే ‘మియా’ను తట్టుకోలేరు.. ప్రత్యర్థికి వణుకే

జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి బౌలింగ్ చేస్తుంటే అతిసాధారణ బౌలర్‌గా కనిపిస్తాడు. వికెట్లు తీయడమూ కష్టమే. ప్రత్యర్థి బ్యాటర్లకు లక్ష్యంగా మారతాడు. ధారాళంగా పరుగులు సమర్పిస్తాడు. ఇదంతా నాణేనికి ఒక వైపు..

బుమ్రా లేడు.. బౌలింగ్ భారమంతా తనపైనే పడింది అయినా వెన్ను చూపని సూపర్ బౌలర్ అయిపోతాడు. పేస్ ఎటాక్‌ను ముందుండి నడిపిస్తాడు. వికెట్లు తీసి ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయిస్తాడు. ఇది నాణేనికి రెండో వైపు..



ఇంతకీ ఆ నాణెం ఎవరు అనేగా మీ సందేహం.. మన హైదరాబాదీ బౌలర్, టీమ్ఇండియా పేసర్ మహ్మద్ సిరాజ్. బుమ్రా తుది జట్టులో ఉంటే ప్రధాన బ్యాటర్ల దృష్టి ఎక్కువగా అతడి పైనే ఉండేది. బుమ్రాను కాచుకొని.. మిగతా బౌలర్లపై ఎటాకింగ్ గేమ్ ఆడదామని భావిస్తారు. అదే ఒక్కోసారి సిరాజ్ పాలిట నష్టంగా మారేది. ఎప్పుడైతే బుమ్రా విశ్రాంతి తీసుకొని పక్కన కూర్చుంటాడో.. సిరాజ్‌మియాలోని ‘సిసలైన పేసర్’ మేల్కొంటాడు. ఆ విషయం ఒకసారి అతడి గణాంకాలను చూస్తే అర్థమైపోతుంది.

బుమ్రా ఉంటే ఇలా.. లేకపోతే అలా

సిరాజ్ కెరీర్‌లో ప్రస్తుతం 41వ టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడు. ఇందులో 25 మ్యాచులు బుమ్రాతో కలిసి బౌలింగ్‌ను పంచుకున్నాడు. అప్పుడు అతడు తీసిన వికెట్లు 74. అదీనూ 35 సగటు, 57.3 స్ట్రైక్‌రేట్‌తో ప్రదర్శన చేశాడు. కానీ, బుమ్రా లేనప్పుడు 16టి టెస్టులు ఆడిన సిరాజ్ 44 వికెట్లు పడగొట్టాడు. యావరేజీ కూడా 25.59కి తగ్గింది. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనూ ఇప్పటివరకు అత్యధిక వికెట్లు (18) తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఐదు టెస్టుల్లోనూ బరిలోకి దిగిన అతడు ఏకంగా 155 ఓవర్లపాటు బౌలింగ్ చేయడం గమనార్హం. ఇందులో ఎడ్జ్‌బాస్టన్‌లో ఆకాశ్‌దీప్‌తో కలిసి జట్టును గెలిపించాడు. ఇప్పుడు ఓవల్‌లోనూ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసి ‘పెద్దన్న’ పాత్ర పోషించాడు.

సవాళ్లంటే ఇష్టం..

సిరాజ్‌కు సవాళ్లంటే చాలా ఇష్టం. అలాగే తనకు వికెట్ రాలేదని నిరుత్సాహమూ దరి చేరనీయడు. ఇదే విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ‘వికెట్ దక్కలేదని బాధపడటం కంటే బాగా బౌలింగ్ చేస్తున్నామనే సంతృప్తి ఎక్కువ ఉండాలి. నిరంతరం అదే ప్లేస్‌లో బంతి వేస్తూ ఉంటే వికెట్లు అవే వస్తాయి. ఆ ప్రయత్నాన్ని విడిచిపెట్టను. మిగతాదంతా దేవుడు చూసుకుంటాడు’ అని అన్నాడు. జట్టు బౌలింగ్ బాధ్యతలను తీసుకోవడం అంటే కూడా అతడికి చాలా ఇష్టం. ఓవైపు ప్రత్యర్థి బ్యాటర్లు తనను టార్గెట్ చేసినా సరే.. వెనకడుగు వేయడు. ఒకదశలో ఫామ్ కోల్పోయి జట్టు నుంచి తప్పించినా సరే కుంగిపోలేదు. మళ్లీ తన సత్తా ఏంటో నిరూపించుకుని జట్టులోకి వచ్చాడు. అతడిని కేవలం కొన్ని దేశాలకే పరిమితం చేస్తేనే బాగా ఆడతాడంటూ కామెంట్లూ వచ్చాయి. ఎందుకంటే శ్రీలంకపై ఎక్కువగా వికెట్లు తీసేవాడు. మిగిలిన టీమ్‌లపై పెద్దగా ప్రభావం చూపించేవాడు కాదు. అందుకే, అలాంటి వ్యాఖ్యలు వినిపించాయి. అయినా వాటిని పట్టించుకోకుండా ఇప్పుడీ సిరీస్‌లో ‘టాప్’ బౌలర్‌గా నిలిచాడు.

జస్‌ప్రీత్ బుమ్రాతో సిరాజ్ అనుబంధం ప్రత్యేకమైంది. ఇంగ్లాండ్‌తో చివరి మ్యాచ్‌కు బుమ్రా దూరమయ్యాడు. స్వదేశానికి తిరిగివెళ్తాడన్న వార్తలు వచ్చాయి. దీంతో రెండోరోజు ఆట సమయంలో ‘నేను ఐదు వికెట్లు తీస్తే ఎవరిని హగ్ చేసుకోవాలి జస్సీ భాయ్’ అంటూ సిరాజ్ భావోద్వేగానికి గురయ్యాడు. ఆ మాటలకు బుమ్రా స్పందిస్తూ ‘ఇక్కడే ఉంటా. నువ్వు ఐదు వికెట్లు తీయ్’ అని అన్నాడు. అయితే, సిరాజ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లను పడగొట్టాడు.

ఫిట్‌నెస్ అదుర్స్..

బుమ్రా బౌలింగ్ శైలితో అతడికి గాయాల బెడద ఎక్కువ. కానీ, సిరాజ్ పరిస్థితి పూర్తిగా భిన్నమైంది. చిన్నప్పటినుంచి టెన్నిస్ బంతితో బౌలింగ్ చేసిన అనుభవం, ఫిట్‌నెస్‌పై చూపించే శ్రద్ధతో మైదానంలో ఎప్పుడూ ఉత్సాహంగానే ఉంటాడు. ఈ సిరీస్‌లో అందరికంటే ఎక్కువగా ఓవర్లు వేసిన బౌలర్ సిరాజే. ఇప్పుడు ఐదోటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆకాశ్‌దీప్‌తో కలిసి సిరాజ్ మారథాన్ స్పెల్‌లో సంధించాడు. అయినా, బౌలింగ్ చేయడానికి సిద్ధమని కెప్టెన్ గిల్‌తో సిరాజ్ అన్న మాటలు స్టంప్ మైక్స్‌లో వినిపించాయి. ఇంగ్లాండ్ మొత్తం 51.2 ఓవర్లు ఆడితే అందులో సిరాజ్ 16.2 ఓవర్లు, ఆకాశ్ 17 ఓవర్లు, ప్రసిద్ధ్ 16 ఓవర్లు విసిరారు. జో రూట్‌ను ఔట్ చేసిన విధానం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అతడి డిఫెన్స్‌ను ఛేదించి ఎల్బీ చేయడం మామూలు విషయం కాదు. ఇక ఫీల్డింగ్‌లోనూ సిరాజ్ చిరుతలా ఉంటాడని మనందరికీ తెలిసిందే.

# భారత ఫుట్‌బాల్ కోచ్‌గా జమీల్



దిల్లీ: భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టుకు చీఫ్ కోచ్‌గా ఖలీద్ జమీల్ ఎంపికయ్యాడు. చీఫ్ కోచ్ రేసులో స్టీఫెన్ కాన్‌స్టంటైన్, స్టెఫాన్ టర్కోవిచ్‌లను వెనక్కి నెట్టిన 48 ఏళ్ల జమీల్‌ను అత్యున్నత పదవి వరించింది. దిగ్గజ ఆటగాడు విజయన్ సారథ్యంలోని ఏఐఎఫ్ఎఫ్ సాంకేతిక కమిటీ ముగ్గురి పేర్లతో జాబితాను తయారు చేయగా.. మాజీ అంతర్జాతీయ ఆటగాడు జమీల్‌కు ఎగ్జిక్యూటివ్ కమిటీ పచ్చజెండా ఊపింది. కాన్‌స్టంటైన్ భారత జట్టు మాజీ చీఫ్ కోచ్ కాగా.. స్లొవేకియా జాతీయ జట్టుకు టర్కోవిచ్ సేవలు అందించాడు. జాతీయ జట్టుకు భారతీయుడు చీఫ్ కోచ్‌గా నియమితుడవటం 13 ఏళ్లలో ఇదే తొలిసారి. పురుషుల జట్టుకు ప్రధాన కోచ్‌గా పనిచేసిన చివరి భారతీయుడు సావియో మెదీరా. 2011 నుంచి 2012 వరకు అతను చీఫ్ కోచ్‌గా వ్యవహరించాడు. 2017 ఐ-లీగ్‌లో ఐజ్వాల్ ఫుట్‌బాల్ క్లబ్‌ను జమీల్ విజేతగా నిలిపాడు. ప్రస్తుతం ఇండియన్ సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ ఎఫ్‌సీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.



# రూట్ అలా ప్రవర్తిస్తాడని అనుకోలేదు: ప్రసిద్ధ్ కృష్ణ

లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లాండ్ - భారత్ జట్ల మధ్య ఐదో టెస్టు జరుగుతోంది. నిన్న రెండోరోజు ఆట సమయంలో జోరూట్ - ప్రసిద్ధ్ కృష్ణల మధ్య చిన్నపాటి మాటల యుద్ధం జరిగింది. సాధారణంగా జో రూట్ ఇలాంటివాటిపై ఆసక్తి చూపించడు. ప్రసిద్ధ్ కూడా తన దారిన తాను బౌలింగ్ చేసుకుంటూ వెళ్లే బౌలర్. ఈ క్రమంలో తమ మధ్య చోటుచేసుకున్న సంవాదంపై ప్రసిద్ధ్ స్పందించాడు.

“ఇదంతా ఆటలో భాగవే అనుకుంటున్నా. మైదానం ఆవల మేమిద్దరం మంచి స్నేహితులం. మ్యాచ్ సమయంలో ఉండే భావోద్వేగంలో భాగంగానే ఇలా జరిగింది. మేమిద్దరం దానిని ఆస్వాదించాం. ఈ టెస్టులో నా రిథమ్ బాగుంది. బౌలింగ్ చేయడాన్ని చాలా ఎంజాయ్ చేశా. వికెట్లు వస్తుంటే ఆ ఉత్సాహమే వేరుగా ఉంటుంది. ఇక రూట్‌తో జరిగిన దానిపై పెద్ద చర్చ అవసరం లేదు. కానీ, రూట్ అలా స్పందిస్తాడని నేను అస్సలు అనుకోలేదు. ఇప్పటికే నేను చెప్పినట్లుగా అతడు లెజెండ్ క్రికెటర్. అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ఎప్పుడూ ప్రయత్నిస్తాడు. అలాంటి ప్లేయర్‌తో కలిసి ఆడటం అద్భుతమైన అనుభవం” అని ప్రసిద్ధ్ వెల్లడించాడు.




# వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు 150 సీట్లు దాటకుండా చూస్తాం: సీఎం

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (%=వఝఖత్ష్ర =వఎఎఎ%) అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు.

"ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉంది. 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించట్లేదు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమ-రులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు

రాహుల్ కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు

2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మ-రోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భాగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అడ్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాడతారు. భాజపాకు 150 సీట్లు దాటకుండా చూస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. (%ఒవశ్రీఖఅ-స్త్రుఖుఖు చీవఒం)

## అరుణ్ జైట్లీపై రాహుల్ వ్యాఖ్యలు..
## కస్సుమన్న రోహన్ జైట్లీ

మొదటి పేజీ తరువాయి

పరిస్థితులు వస్తే అందరికీ ఆమోదయోగ్యమైన ఏకాభిప్రాయ సాధన కోసం స్వేచ్ఛగా, బహిరంగ చర్చకు ఆయన ఆహ్వానించేవారు' అని అన్నారు. చనిపోయిన వారి గురించి మాట్లాడేటప్పుడు రాహుల్ గాంధీ ఆలోచించి మాట్లాడాలని రోహన్ జైట్లీ హితవు పలికారు. 'మనోహర్ పారికర్ విషయంలోనూ ఆయన (రాహుల్) ఇలానే మాట్లాడారు. పారికర్ చివరి రోజులను రాజకీయం చేస్తూ ఆయన మాట్లాడటం ఉత్తమాభిరుచి అనిపించుకోదు. దివంగత నేతల ఆత్మశాంతిని కాపాడాల్సి బాధ్యత మనకుంది' అని అన్నారు.

బీజేపీ మండిపాటు

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ మండిపడ్డారు. అరుణ్ జైట్లీ రాహుల్‌ను అప్రోచ్ కావడమనేది సత్యదూరమని, తప్పుదారి పట్టించడమే అవుతుందని అన్నారు. కాంగ్రెస్ నేత వాస్తవాలకు కట్టుబడి ఉండాలని, టైమ్‌లైన్‌ను తిరగ రాయకూడదని సూచించారు. 2020లో జైట్లీ తనను కలిసారని రాహుల్ చెబుతున్నారని, టైమ్‌లైన్‌ను ఒకసారి పరిశీలిస్తే అరుణ్ జైట్లీ 2019 ఆగస్టు 24న మరణించారని, వ్యవసాయ ముసాయిదా బిల్లులను 2020 జూన్ 3న కేంద్ర క్యాబినెట్ తీసుకొచ్చిందని, 2020 సెప్టెంబర్‌లో చట్టాలు రూపొందించడం జరిగిందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో అమిత్ మాలవీయ పేర్కొన్నారు.

## ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని కెసిఆర్ పిలుపు.!

హైదరాబాద్ ఆగష్టు 02 ( భారత శక్తి )

తెలంగాణలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, కేసీఆర్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ భేటీలో జూబ్లీహిల్స్ సహా 11 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగడం ఖాయమని, అందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినట్లు సమాచారం.బనకచర్ల ప్రాజెక్టుపై ఉద్యమ పిలుపు!ఉప ఎన్నికల సన్నద్ధతతో పాటు, కేసీఆర్ బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, దాని వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించినట్లు సమాచారం. ఈ అంశంపై భవిష్యత్తు కార్యాచరణను కూడా చర్చించినట్లు తెలుస్తోంది.రాజకీయ వ్యూహాలు భవిష్యత్ కార్యాచరణరాబోయే ఉప ఎన్నికలు, బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేసీఆర్ పార్టీ మ-ఖ్య నేతలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు తెలుస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని, తద్వారా ఆయా నియోజకవర్గాల్లో తిరిగి ఎన్నికలు జరుగుతాయని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. ఈ ఉప ఎన్నికలను బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మార్చుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం. ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపునకు దారితీసే అవకాశం ఉంది.

## ఈ నెల 4న తెలంగాణ కేబినెట్ భేటీ

:హైదరాబాద్ ఆగష్టు 02 ( భారత శక్తి )

ఆగస్టు 4న తెలంగాణ కేబినెట్ భేటీ తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్ ప్రత్యేక భేటీ నిర్వహించనుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీలో సభ్యులుగా నీటిపారుదలశాఖ సెక్రటరీ, న్యాయశాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ ఉన్నారు. ఈ కమిటీ ఆగస్టు 4న రాష్ట్ర మంత్రివర్గానికి తన నివేదికను సమర్పించనుంది. ఆ తరువాత క్యాబినెట్ సమావేశంలో నివేదికలోని సూచనలు సిఫార్సులపై చర్చించనున్నారు.

## ఈ చాలన్ కేసులు పెండింగ్ ఉన్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్.. ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

సిద్దిపేట ఆగష్టు 02 ( భారత శక్తి )

రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ విజయ్ భాస్కర్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి తనిఖీ నిర్వహించగా గత కొన్ని రోజుల నుండి ఈ చాలన్ కేసులు ఓవర్ స్పీడ్, విత్‌ఔట్ సీట్ బెల్ట్, విత్‌ఔట్ సీట్ హెల్మెట్, త్రిబుల్ రైడింగ్. పెండింగ్ ఉన్న వాహనాలు గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 450 వాహనాలపై, పెండింగ్ ఉన్న ఈ చాలన్ కేసులు గుర్తించి,వాహనాల యజమానులుతో పేటీఎం, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా జరిమానా కట్టించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్ మాట్లాడుతూ. తరచుగా ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.



# కల్తీతో కృంగిపోతున్న సమ సమాజం..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగష్టు 02 ( భారత శక్తి ) : నేడు మార్కెట్లో వివిధ రకాల ఆహారాలు అందుబాటులో ఉన్నాయి.. అలాగే ప్రతిరోజూ, తగ్గుతుంది.. మనం తినే ఆహారాన్ని కలుషితం చేస్తుంది.. ఇది వినియోగానికి పనికిరాదు. పాల ఉత్పత్తులు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, ధాన్యాలు, మాంసం, కూరగాయలు, పండ్లు,





మనమందరం కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, చిక్కుళ్ళు మొదలైన వివిధ ఆహార వనరులపై ఖచ్చితంగా ఆధారపడతాము.

అయితే మనం తాజా కూరగాయలు, ఇతర కిరాణా సామాగ్రిని కొనుగోలు చేసేటప్పుడు తృణధాన్యాలు, ధాన్యాలలో చిన్న చిన్న గులకరాళ్ళు.. అదేవిధంగా క్యాబేజీ, బ్రోకలీ, పండ్లు వంటి ముదురు రంగులో ఉన్న కూరగాయలు, ముదురు ఎరుపు మాంసం ఇలాంటివి మరెన్నో మనం చూసి ఉంటాం..సహజ ఆహార ఉత్పత్తుల కల్తీ లేదా కలుషితం నేటి సమాజంలో ప్రధాన సమ-స్యలలో ప్రధానమైనది.. వివిధ రకాల చట్టాలు, శిక్షలు అమలవుతున్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలలో కల్తీ పదార్థాలను సరఫరా చేసే పద్ధతి చాలా సాధారణంగా మారిపోయింది.. సహజమైన ఉత్పత్తులను కల్తీ చేయడానికి వివిధ పద్ధతులు ఎంచుకుంటారు..

అసలు కల్తీ అంటే ఏమిటి..?

ధాన్యాలు, కూరగాయలు, ఇతర ఆహార ఉత్పత్తులకు జోడించే కల్తీలు వివిధ రకాలుగా ఉంటాయి.. కొన్ని పదార్థాలను కలపడం ద్వారా ఆహారాన్ని కల్తీ చేయడం లేదా ఆహార పదార్థాలను కలుషితం చేయడం అని చెప్పుకోవచ్చు.. వీటిని సమిష్టిగా కల్తీలు అంటారు. కల్తీ పదార్థాలు అంటే ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాల కోసం ఆహార పదార్థాలకు జోడించే పదార్థం లేదా నాణ్యత లేని ఉత్పత్తులు. ఈ కల్తీ పదార్థాలను జోడించడం వల్ల ఆహారంలోని పోషకాల విలువ నూనెలు, పానీయాలు మొదలైన వాటితో సహా మనం రోజూ తినే అన్ని ఆహార ఉత్పత్తులలో ఈ కల్తీ పదార్థాలు ఖచ్చితంగా కలిసి ఉంటాయి అన్నది భయంకర వాస్తవం..

ఉదాహరణకు పాల పరిమాణాన్ని పెంచడానికి నీటిని జోడిస్తారు.. దాని బరువును పెంచడానికి ఘన పదార్థాన్ని రెట్టింపు చేయడానికి తరచుగా వ్యాపారస్తులు స్టార్చ్ పౌడర్‌ను కలుపుతారు. ఈ ప్రక్రియ మనిషి ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది.. ఇవి ఎందుకు జరుగవుతాయంటే మరొక ఉత్పత్తికి పోటీగా అదే ఉత్పత్తి పేరుమీద వేరే ఆహార పదార్థాన్ని జోడిస్తారు.. అలాగే ఆహార ఉత్పత్తుల తయారీ దారులు సరైన ఆహార వినియోగం గురించి జ్ఞానం లేకపోవడం. అదే విధంగా ఆహార ఉత్పత్తి, అమ్మకాల పరిమాణాన్ని పెంచడానికి కూడా కల్తీ పద్ధతులు అనుసరిస్తారు.. అంతే కాకుండా వేగంగా పెరుగుతున్న జనాభాకు ఆహార డిమాండ్ పెరగడం ఒక కారణం.. తక్కువ పెట్టుబడులతో ఆహార పదార్థాల నుండి ఎక్కువ లాభం పొందడం కోసం..

అలాగే పండ్లు త్వరగా పక్వానికి రావడానికి కొన్ని రసాయనాలను కలపడం చేస్తుంటారు.. కుళ్ళిపోయిన పండ్లు, కూరగాయలను మంచి నాణ్యమైన వాటితో కలిపి అమ్ముతుంటారు.. ఇక వినియోగదారులను ఆకర్షించడానికి కొన్ని సహజ, రసాయన రంగులను జోడించడం కూడా చేస్తుంటారు.. మరీ దారుణమైన విషయం ఏమిటంటే ధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఇతర పంట ఉత్పత్తులకు బంకమట్టి, గులకరాళ్లు, రాళ్లు, ఇసుక, పాలరాయి ముక్కలను కలుపుతూ వుంటారు.. ఉత్పత్తి యొక్క బరువు లేదా స్వభావాన్ని పెంచడానికి చౌకైన, నాసిరకం పదార్థాలను మంచి పదార్థాలతో పూర్తిగా లేదా పాక్షికంగా కలపడం చేస్తుంటారు..

అయితే ఈ కల్తీ అనే ప్రక్రియ ఒక అద్భుతమైన, నాణ్యమైన ఉత్పత్తులకు ముడి పదార్థాలు, ఇతర చౌకగా లభించే పదార్థాలను కలిపి వాటి పరిమాణాన్ని పెంచే విధంగా చేయడం నేరం.. ఇది చట్ట విరుద్ధమైన పద్ధతి. ఈ కల్తీ ఆహారాన్ని తీసుకోవడం చాలా విషపూరితమైనది.. అంతే కాకుండా కొన్ని పోషకాహార లోపం వ్యాధులు, మూత్రపిండాల రుగ్మతలు, గుండె సంబంధిత వ్యాధులు, కాలేయంతో సహా ఒక వ్యక్తి యొక్క మొత్తం అవయవ వ్యవస్థలు ఫెయిల్యూర్ అవడం లాంటి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

అయితే జాతీయ ఆరోగ్య సేవ అండ్ ఆహార పరిశోధన సంస్థ ప్రకారం, అనేక ఆహార ఉత్పత్తులను కల్తీ చేసి, పరిమాణాన్ని పెంచి, ఎక్కువ లాభం పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు, ఇతర వెనుకబడిన దేశాలలో ఆహార ఉత్పత్తులకు కల్తీ పదార్థాలను జోడించే పద్ధతి చాలా సాధారణంగా మారిపోయింది.. చాలా కాలంగా కొనసాగుతోంది.. ఆహార ఉత్పత్తుల కల్తీల గురించి సాధారణ అవగాహన తీసుకురావడం, ప్రతి ఒక్కరినీ ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకునేలా ప్రేరేపించడం ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.. కానీ ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు..

కల్తీని నివారించడానికి కొన్ని మార్గాలు సూచిస్తోంది ' ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ ' :

ముదురు రంగు, జంక్, ఇతర ప్రాసెస్ చేసిన ఆహారాలను తీసుకోకపోవడం ఎంతో మంచిది.. అదేవిధంగా అన్ని ధాన్యాలు, పప్పులు, ఇతర ఆహార ఉత్పత్తులను శుభ్రం చేసి నిల్వ చేయడం అలవాటు చేసుకోండి.. పండ్లు, కూరగాయలను ఉపయోగించే ముందు నడుస్తున్న లేదా పారుతున్న నీటిలో బాగా కడగాలి. ఇక పాలు, నూనె, ఇతర పౌచ్‌లు వంటి ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేసే ముందు, సీల్ చెల్లుబాటు అవుతుందో లేదో తనిఖీ చేయండి.

మరీ ముఖ్యంగా ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ. ధృవీకరించబడిన లేబుల్ ఉన్న ఉత్పత్తులను ఎల్లప్పుడూ తనిఖీ చేసి కొనుగోలు చేయండి.. వాటితో పాటు లైసెన్స్ నంబర్, పదార్థాల జాబితా, తయారు చేసిన తేదీ, దాని గడువు తేదీని కూడా ఖచ్చితంగా చూడటం అలవాటు చేసుకోండి..

ఈ కల్తీ నివారణ ప్రక్రియలో ప్రభుత్వాలు అలసత్వం లేకుండా దృష్టి పెట్టాలి.. సంబంధిత అధికారులు కూడా ఎలాంటి అవినీతికి పాల్పడకుండా బాధ్యతలు నిర్వహించాలి.. కల్తీ చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి.. ఎందుకంటే ఈ సమాజంలో అందరం భాగస్వాములమే.. ఎప్పుడు ఉంటామో..? ఎప్పుడు పోతామో..? తెలియని జీవితాలు మనవి.. ఇలా కల్తీలు చేస్తూ.. అధిక లాభాలు గడిస్తూ.. ఎదుటివారి ప్రాణాలకు ప్రమాదం కలిగించడం వలన ఎలాంటి లాభం ఉండదు.. అక్రమ సంపాదన తీసుకుని ఈలోకం నుంచి పోలేము కదా..? అలాగే ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలి.. ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్టు తెలిస్తే వెంటనే స్పందించాలి.. ప్రలోభాలకు లొంగకూడదు.. అప్పుడే కల్తీ లేని, ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యం అవుతుంది.. కల్తీపై అలుపెరుగని పోరాటం సాగిస్తోంది ' ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ ' మాతో చేతులు కలపండి.. ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములు కండి..

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy